ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
శనివారం, 5 ఆగస్టు 2017 | 16

షరామామూలే!



సకాలంలో ఓపెన్ కాని కమిషనర్ లాగిన్

నాలుగు గంటలు ఆలస్యంగా బదిలీల కౌన్సెలింగ్

నాన్ లాంగ్వేజస్ స్కూల్ అసిస్టెంట్ల పాట్లు

స్కూల్ అసిస్టెంట్లకు
నేడు రెండుచోట్ల కౌన్సెలింగ్

6

అర్హులంతా రెండు గంటలకల్లా హాజరుకావాలి

నేటినుంచి ఎస్ఎస్‌సీ పరీక్షలు

- నాలుగు ఇంజనీరింగు కళాశాలల్లో ఏర్పాట్లు చేసిన అధికారులు
- సమీక్షించిన సబ్‌కలెక్టర్ నిషాంత్

వివరాలు 14లో..

8న గ్రామీణప్రాంతాల్లో ఉపాధి హామీ సమావేశాలు

ప్రజా ప్రతినిధుల సమక్షంలో
కూలీలకు అవగాహన 14

వరాల మాతల్లి





విశేషాలంకరణలో శ్రీవారి దేవేరి

- వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- స్వర్ణరథంపై బంగారు చీరలో ఊరేగిన అలిమేలు మంగమ్మ

అమ్మవారి ఆలయాలు శుక్రవారం కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా విశేష అలంకరణలతో కళకళలాడాయి.ప్రత్యేక పూజలకు పెద్దసంఖ్యలో హాజరైన భక్తురాళ్లతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. 16

ఆగ్రహజ్వాల

జగన్ అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డ టీడీపీ శ్రేణులు 2

కుప్పం,శాంతిపురం,కేవీబీపురాల్లో విపక్ష నేత దిష్టిబొమ్మల దహనం

ఫ్యాక్షన్ భాష మార్చుకోకుంటే
బయట తిరగనివ్వబోమని హెచ్చరిక





కుప్పంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేయబోయిన వైసీపీ శ్రేణులతో టీడీపీ నేతల ఘర్షణ, అదుపు చేస్తున్న పోలీసులు - కేవీబీపురంలో జగన్ దిష్టిబొమ్మ దహనం



వెండి వాకిలి వద్ద
జరుగుతున్న ఇనుప మెట్ల వంతెన పనులు

శ్రీవారి ఆలయంలో ఇనుప వంతెన

- ఎక్కువ మందికి దర్శనం కోసం శరవేగంగా నిర్మిస్తున్న టీటీడీ
- ఆగమ విరుద్ధమంటూ విమర్శలు
- ఆగమ సలహా కమిటీ సలహా తీసుకున్నామన్న ఈవో సింఘాల్

వివరాలు మెయిన్‌లో

అధికార వ్యామోహంతోనే జగన్ అనుచిత వ్యాఖ్యలు

జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, టీడీపీ అధ్యక్షుడు నాని



మీడియాతో మాట్లాడుతున్న నాని, గీర్వాణి

చిత్తూరు అర్బన్: అధికార వ్యామోహంతోనే సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి ఆరోపించారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నాని మీడియాతో మాట్లాడుతూ పాకిస్థాన్ తీవ్రవాదుల కన్నా దారుణంగా మాట్లాడిన జగన్‌కు బుద్ధి, జ్ఞానం, సంస్కారం లేదని, శాంతిభద్రతలకు ఆటంకం కల్గకుండా జగన్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శకుని ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నవదుష్టశక్తులు రోజా, అంబటి రాంబాబు, చెవిరెడ్డి భాస్కర రెడ్డి, కొడాలి నాని, ధర్మాన ప్రసాదరావు, విజయసాయి రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డిలతో పాటు జగన్ కూడా జైలుకెళ్ళడం తథ్యమని జోస్యం చెప్పారు. జగన్ నోరు అదుపులో పెట్టుకోకుంటే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి మాట్లాడుతూ సీఎంను కాల్చి చంపాలంటున్న జగన్ లాంటి ప్రతిపక్షనేత రాష్ట్రానికి దొరకడం దౌర్భాగ్యం అని, ఓటమి భయంతోనే కుల రాజకీయాలు చేసి ఆయన కాపులను రెచ్చగొడుతున్నారన్నారు. జిల్లా సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్, మాజీ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్ మాట్లాడుతూ సీఎంను చంపాలని కుట్ర పన్నుతున్న జగన్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, టీడీపీ నేతలు అశోక్ ఆనంద యాదవ్, సీఎంటీ త్యాగరాజన్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే జగన్ విమర్శలు

ఎమ్మెల్యే సత్యప్రభ

చిత్తూరు అర్బన్: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే జగన్ సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, చిత్తూరు ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు.నంద్యాల బహిరంగ సభలో జగన్ చేసిన వ్యాఖ్యలు ఆయన మానసిక స్థితిని తెలుపుతున్నాయన్నారు.ఫ్యాక్షన్ రాజకీయాల నుంచి వచ్చిన జగన్ పిచ్చికుక్కలా వ్యవహరిస్తూ సీఎంపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. పదవుల కోసం ఎంతోమందిని హత్యచేసిన ఘనత కూడా జగన్ కుటుంబానిదేనన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, 2019 ఎన్నికలలో కూడా టీడీపీయే అధికారంలోకి వస్తుందని తెలిపారు.

జగన్ వి ఉత్తర కుమార ప్రగల్భాలు

ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

శాంతిపురం: జగన్ మాటలు ఉత్తర కుమార ప్రగల్భాలు లాంటివని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీడీసీఏంఎస్ చైర్మన్ శ్యామరాజు ఎద్దేవా చేశారు. శుక్రవారం శాంతిపురంలో విలేకరులతో మాట్లాడుతూ నంద్యాలలో వైసీపీ ఓటమి ఖాయమన్న విషయాన్ని అంతర్గత సర్వేలతో తెలుసుకున్న జగన్ నైతికంగా రాజకీయాలు చేస్తే వ్యవహారం రక్తికట్టదని దిగజారి మాట్లాడుతున్నారన్నారు. అందమైన అమరావతిని నిర్మిస్తున్నందుకా? పట్టిసీమ కట్టి రైతాంగానికి సాగు నీరు ఇచ్చినందుకా? పోలవరం కోసం కష్టపడి పనిచేస్తున్నందుకా? వేల కోట్ల ఫించన్లను ప్రతి నెల పేదవారికి అందిస్తున్నందుకా? ఎందుకు చంద్రబాబును నడి రోడ్డుపై కాల్చాలంటున్నారని ఆయన ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. తండ్రి శవం ఇల్లు కదలక ముందే ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాలు సేకరించిన ఘనత జగన్ దని విమర్శించారు. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పాలన సాగిస్తూ ప్రజా క్షేమమే అంతిమ లక్ష్యంగా రాజకీయాలు నడుపుతున్న చంద్రబాబును విమర్శించే అర్హత జగన్ కు లేదన్నారు.హుందాగా మెలగాల్సిన చట్ట సభల్లో కారుకూతలు కూసి ఏడాది పాటు సస్పెన్షన్ కు గురైనా రోజాకు బుద్ధి రాలేదన్నారు. వైసీపీ నాయకులు తప్పుడు మాటలతో ఎంత రెచ్చగొట్టినా నంద్యాల ప్రజలు ఇప్పటికే తెలుగుదేశాన్ని గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇలాగే మాట్లాడుతుంటే ప్రజలే బుద్ధి చెప్పి రాష్ట్రాన్ని వదిలేంత వరకు వైసీపీ నాయకులను తరిమికొడతారని హెచ్చరించారు.

జగన్...ఫ్యాక్షన్ భాష మానుకో

ఎమ్మెల్యే సుగుణ హితవు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుగుణ, తుడా చైర్మన్ నరసింహయాదవ్ తదితరులు

తిరుపతి నగరం: ప్రతిపక్ష నేత జగన్ ఫ్యాక్షన్ భాష మానుకోవాలని తిరుపతి ఎమ్మెల్యే సుగుణ హితవు పలికారు.శుక్రవారం తుడా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా పర్వాలేదంటూ నంద్యాల ప్రచార సభలో జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఆక్షేపించారు. సీఎం పాలన ప్రజారంజకంగా కొనసాగుతోందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుందని...ఈ కారణంగానే నిస్సహాయ స్థితికి లోనై జగన్ తూలనాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ లాంటి నేతలకు అధికారం దక్కితే రాష్ట్రం నాశనమైపోతుందన్నారు.విజయం కోసం జగన్ ప్రచారం చేసుకుంటే అభ్యంతరం లేదని, సీఎంను నిందించడం దారుణమన్నారు. జగన్ ఎన్నిరకాలుగా ప్రయత్నించినా నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం, టీడీపీ గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు.ముఖ్యమంత్రి స్థాయి పదవుల్లో వున్న వారిపై అసభ్య పదజాలాన్ని ప్రయోగించకుండా చట్టాన్ని తేవాలన్నారు. తుడా చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఇలాగే ఫ్యాక్షన్ భాష మాట్లాడుతూ పోతే జగన్ ను ప్రజలు ఎక్కడా తిరగనివ్వరన్నారు. ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వైఎస్ కూడా ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహించారని గుర్తు చేశారు. జగన్ కూడా అదే తరహాలో మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.టీడీపీ నాయకులు ఆర్‌సీ మునికృష్ణ, మన్నెం శ్రీనివాసులునాయుడు, తుమ్మల గుణశేఖర్ నాయుడు, విజయలక్ష్మి, సిపాయి సుబ్రమణ్యం, ఊకా విజయకుమార్, మహేశ్ యాదవ్, ఇనుగొండ సుబ్రమణ్యం, బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం రోజున ముక్కంటికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: చంద్రగ్రహణం పురస్కరించుకుని ఈ నెల 7న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భ్రమరాంబ తెలిపారు. చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం రాత్రి 10.30 గంటలకు ఆలయం తెరవనున్నట్లు తెలిపారు. 10.52 గంటలకు స్పర్శకాలం, 11.50 గంటలకు మధ్యకాలం, 12.48 గంటలకు మోక్షకాలం పూజలు నిర్వహిస్తామన్నారు. స్వామిఅమ్మవార్లకు రాత్రి 11గంటలకు గ్రహణ కాలాభిషేకం జరుగుతుందని భ్రమరాంబ తెలిపారు.

కుప్పంలో టీడీపీ, వైసీపీ నడుమ ఘర్షణ

జగన్ దిష్టిబొమ్మ దహనం ● సీఎం దిష్టిబొమ్మ దహన ప్రయత్నంలో తోపులాట

కాంగ్రెస్ మౌన ప్రదర్శన ● శాంతిపురంలోనూ జగన్ దిష్టిబొమ్మ దహనం





కుప్పంలో జగన్ దిష్టిబొమ్మ దహనం - కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

కుప్పం: అధినేతల దిష్టిబొమ్మల దహనం సందర్భంగా కుప్పంలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య తలెత్తిన వివాదం ఇరు వర్గాలమధ్య ఘర్షణకు దారితీసింది. 'ముఖ్యమంత్రి చంద్రబాబును కాల్చినా తప్పు లేదం'టూ నంద్యాల బహిరంగ సభలో వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం సృష్టించాయి. ఈ వ్యాఖ్యలపై సీఎం సొంత నియోజకవర్గమైన కుప్పంలో టీడీపీ శ్రేణులు ఆగ్రహోదగ్రులయ్యాయి. జగన్ వాఖ్యలకు నిరసనగా శుక్రవారం సాయంత్రం కుప్పం పట్టణంలో ప్రదర్శన నిర్వహించిన టీడీపీ శ్రేణులు, ఆర్టీసీ బస్టాండు కూడలిలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలిచ్చారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రాజ్‌కుమార్, కుప్పం వ్యవసాయ మార్కెట్టు కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్రశేఖర్, నియోజకవర్గ పార్టీ ప్రచార కార్యదర్శి పి.గోపీనాథ్ తదితరులు మాట్లాడుతూ ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునే కాల్చినా తప్పులేదన్న రక్త పిపాసి జగన్ , ఇక సామాన్య ప్రజలపట్ల ఎలా వ్యవహరిస్తారని ప్రశ్నించారు. పొరపాటున ఆయన చేతుల్లోకి రాష్ట్రం వెళ్తే హత్యలు పరిఢవిల్లుతాయనడానికి ఇది నిదర్శనమన్నారు. జగన్ సాధించబోయే ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎలాంటిదో ఈ వ్యాఖ్యలు చెబుతున్నాయని, ఆయన వంటివారిని నా యకులని పిలవడమే సిగ్గు చేటని ధ్వజమెత్తారు. ప్రజలను హత్యలకు ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన జగన్ ను హత్యానేరంపై అరెస్టు చేయాలంటూ కుప్పం ఎస్ఐ లోకేశ్ కు వినతిపత్రం సమర్పించారు. వీరు స్టేషన్ లో ఉండగానే వైసీపీ మండల కన్వీనర్ వెంకటేశ్ బాబు ఆధ్వర్యంలో కొందరు ఆ పార్టీ కార్యకర్తలు ఆర్టీసీ కూడలివద్దనున్న వైఎస్ విగ్రహం వద్దకు వచ్చి సీఎం దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించారు. ఇది పసిగట్టిన పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఇంతలో అక్కడికి చేరుకున్న టీడీపీ నాయకులు కూడా ఇదే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నాల్లో టీడీపీ, వైసీపీ నాయకులమధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఇద్దరినీ విడదీయడానికి పోలీసులు ప్రయత్నించే సమయంలో రాజ్‌కుమార్, వెంకటేశ్ బాబులమధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వెంకటేశ్ బాబు తోపాటు ఒకరిద్దరు వైసీపీ కార్యకర్తలకు ముష్టిఘాతాలు తగిలాయి. చివరకు పోలీసులు ఇరు వర్గాలను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు. ఇదిలా జరుగుతుండగానే మరోవైపు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ సురేశ్ బాబు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట ఆ పార్టీ శ్రేణులు టీడీపీ దౌర్జన్యాలు నశించాలంటూ మౌన ప్రదర్శనకు దిగాయి. వెంకటేశ్ బాబు వ్యతిరేక వర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కొందరు కూడా వారికి తోడయ్యారు. సీఐ రాజశేఖర్ సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. ప్రదర్శన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. ఉద్రిక్తతలు సద్దుమణిగిన తర్వాత మూడు పార్టీలకు చెందిన నాయకులను పోలీసులు విడిచిపెట్టారు. శాంతిపురంలోని ఎన్టీఆర్ విగ్రహ కూడలిలో జగన్ దిష్టిబొమ్మను మండల టీడీపీ శ్రేణులు దహనం చేశాయి.రాళ్ళబూదుగూరు పోలీసులు అడ్డుకోబోగా జగన్ అహంకారాన్ని ప్రజలకు చూపించడానికే దిష్టిబొమ్మను దహనం చేస్తున్నామంటూ టీడీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. చివరికి పోలీసులు కొద్ది సమయం కేటాయించడంతో రహదారిపై జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఫ్యాక్షనిస్టు మాటలవి: జగన్ పై టీడీపీ ఫైర్



జగన్ దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న టీడీపీ నాయకులు

కేవీబీపురం: ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన విపరీత వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం టీడీపీ నేతలు దహనం చేశారు. అంతకు మునుపు జగన్ దిష్టిబొమ్మను వీధుల్లో ఊరేగించి జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేవీబీపురం టీడీపీ మండల అధ్యక్షుడు మునస్వామియాదవ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నంద్యాల ఉప ఎన్నికల సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపినా పాపం లేదని చెప్పడం అతని ఫ్యాక్షనిజం ధోరణికి నిదర్శనమన్నారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ప్రతిపక్ష నేత తన హోదాను మరచి మాట్లాడటం ఎంత వరకు సమంజసమన్నారు. ఇలాంటి వ్యక్తికి ప్రజలే గుణపాఠం చెప్పాలన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిరణ్‌యాదవ్, మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, వెంకటకృష్ణయ్య, సురేష్‌రెడ్డి, యువత నాయకులు వాసునాయుడు, ఓళ్లూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫైనాXస్ ట్రాక్టర్లు కర్ణాటకలో విక్రయం

రైతులను మోసగించిన ఇద్దరు నిందితుల అరెస్ట్ - 8 ట్రాక్టర్లు స్వాధీనం

పాకాల: తక్కువ వడ్డీకి ఫైనాన్స్‌లో ట్రాక్టర్లు మంజూరు చేయిస్తామంటూ మాయమాటలు చెప్పారు. నెలవారీ కంతులు తామే కడతామంటూ రైతుల భూమి పత్రాలను తీసుకున్నారు. ఆపై మంజూరైన ట్రాక్టర్లను కర్ణాటకలో విక్రయించిన ఘరానా మోసగాళ్లను శుక్రవారం పాకాల పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ సుబ్బారావు, సీఐ రామలింగమయ్య వివరాల మేరకు.. పాకాల మండలం ఆదెనపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన బొల్లినేని మునికృష్ణమ నాయుడు(43), చిత్తూరు కట్టమంచి చెంగ ల్రాయకాలనీకి చెందిన జె.చిట్టిబాబు(48) ఇటీవల పలు మండలాల రైతులను కలిసారు. ట్రాక్టర్లను కొనుగోలు చేసి ఇస్తామనీ, నెలవారీ కంతులను తామే కడతామంటూ మభ్యపెట్టారు. అనంతరం పలువురి రైతుల భూముల పత్రాలను తీసుకుని ఫైనాXస సంస్థల ద్వారా 8 ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ఈ మేరకు పాకాల, పూతలపట్టు, యాదమరి, చిత్తూరు, సోమల, తిరుపతి మండలాలకు చెందిన కె.రామచంద్రయ్య నాయుడు(ఆదెనపల్లె), పి.శేషగిరి నాయుడు(యల్లంపల్లె), పి.గంగయ్య(పులివర్తివారిపల్లె), జి.చంద్రబాబు(శంఖంపల్లె), ఎ.ఈశ్వరి(కాశిరాళ్ల), ఎన్.భరత్(కరిణపల్లె), ఎ.సుబ్రహ్మణ్యం(ఎల్బీనగర్), ఎం.రాంబాబు(శూరయ్యగారిపల్లె) రైతుల పేరిట తీసుకున్న రూ.50 లక్షల విలువైన ట్రాక్టర్లను కర్ణాటకలో విక్రయించారు.



నిందితులు మునికృష్ణమ నాయుడు, చిట్టిబాబులతో పోలీసు అధికారులు

ఆంధ్రప్రదేశX ప్రభుత్వం రైతులకు తక్కువ వడ్డీకి ఇచ్చిందనీ, అవసరాల నిమిత్తం అమ్మివేస్తున్నామని అక్కడి రైతులను నమ్మించి సొమ్ము చేసుకున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా రైతులు పోలీసులు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ రామలింగమయ్య, ఎస్ఐ వంశీధర్ కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.

బాలికపై అత్యాచారయత్నం

మదనపల్లె అర్బనX: బాలికపై మున్సిపల్ వాటర్‌మెనX అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం మదనపల్లెలో జరిగింది. పుంగనూరురోడ్డులోని నిమ్మనపల్లెరోడ్డుక్రాస్‌కు చెందిన సదాశివనాయుడు (53)కొంతకాలంగా నెమలినగర్ వడ్డిపల్లె ఏరియాలో కాంట్రాక్ట్ పద్ధతిలో మున్సిపల్ వాటర్‌మెనX గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఓ బాలిక(13)నీళ్లకోసం రాగా సదాశివనాయుడు అత్యాచారానికి ప్రయత్నించాడు. బాలిక బిగ్గరగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని నిందితుని పక్కనే వున్న విద్యుతX స్తంభానికి కట్టేసి చితకబాదారు.ఎస్ఐ సుకుమార్ నిందితుడిని అదుపులోకి తీసుకుని స్టేషనX కు తరలించారు.



సదాశివ నాయుడు

రైలు కిందపడి అర్చకుడి ఆత్మహత్య



వెంకటసత్య ఫణికుమార్ మృతదేహం

పాకాల: స్థానిక రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఉదయం గుంటూరు చెందిన ఓ అర్చకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి ఆధార్ కార్డు ఆధారంతో జీఆర్పీ పోలీసులు వివరాలను తెలుసుకున్నారు. మృతుడు గుంటూరు జిల్లా రొంపిచెర్ల మండలం గుడ్లవల్లేరుకు చెందిన వెంకటసత్యఫణికుమార్(45)గా గుర్తించారు. ఆయన రెండేళ్లుగా నేంద్రగుంట వెంకటేశ్వరస్వామి ఆలయ అర్చకుడిగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి పూజలు ముగించుకున్న ఫణికుమార్ నేరుగా పాకాల స్టేషనX చేరుకున్నారు. తెల్లవారుజామున రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

భైరెడ్డిపల్లె :అప్పుల బాధ భరించలేక బైరెడిపల్లె మండలం శెట్టిపల్లె గ్రామానికి చెందిన సంజీవశెట్టి (55) పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా వున్నాయి. సంజీవశెట్టికి రెండెకరాల పొలం ఉంది. ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారు. బోరు అడుగంటిపోవడంతో అప్పులు చేసి మరో మూడు బోర్లు వేశాడు. అవీ విఫలం కావడంతో కృంగిపోయాడు. దీంతో పొలం బీడుగా వదిలేయాల్సివచ్చింది. ఇతరుల వద్ద దాదాపు రూ.3 లక్షలు, బ్యాంకులో రూ.70 వేల అప్పు మిగిలింది. అప్పులు తీర్చే మార్గం లేక ఉదయం పొలంవద్ద క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.



సంజీవశెట్టి (ఫైల్ ఫొటో)

విద్యుతX తీగలు తగిలి

లారీ డ్రైవర్ దుర్మరణం

వాల్మీకిపురం: క్యాబినX పై ఉన్న డ్రైవర్‌కు ప్రమాదవశాత్తు విద్యుతX తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన శుక్రవారం వాల్మీకిపురం మండలం మూరేవాండ్లపల్లె గ్రామ పంచాయతీ పి.బర్నేపల్లె వ్యవసాయ పొలాల వద్ద చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశX రాష్ట్రం అజంఘడ్ జిల్లా హద్వా ప్రాంతానికి చెందిన రాంపీర్‌సరోజ్ కుమారుడు దీపక్‌సరోజ్(22) పి.బర్నేపల్లె గ్రామ సమీపంలోని బొప్పాయి కాయలను ఢిల్లీకి తీసుకెళ్లేందుకు లారీ రెండో డ్రైవర్‌గా వచ్చాడు. రమాకాంతX యాదవ్ లారీని నడుపుతుండగా దీపక్‌సరోజ్ క్యాబినX పై కూర్చొని వచ్చినట్లు సమాచారం. ఓ రైతు తోటలోని కాయలను కోసి కూలీలు లోడు చేసి మరో తోట వద్దకు కాయల కోసం లారీ వెళ్తుండగా క్యాబినX పై ఉన్న దీపక్‌సరోజ్‌కు విద్యుతX తీగలు తగిలాయి. వెంటనే మంటలు రావడంతో లారీ నడుపుతున్న డ్రైవర్ రామాకాంతయాదవ్ లారీని ఆపీ చూశారు. దీపక్‌సరోజ్ మృతి చెంది ఉండడం చూసి షాక్‌కు గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి మృతికి కారణాలను ఆరా తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాద స్థలంలో వేలాడుతున్న విద్యుతX తీగలు



మృతి చెందిన దీపక్‌సరోజ్

కారు - బస్సు ఢీ : ఐదుగురికి గాయాలు

ఏర్పేడు: కారు-బస్సు ఢీకొన్న ఘటనలో ఐదుగురు గాయపడ్డారు. ఖమ్మం జిల్లా మడిపల్లె గ్రామానికి చెందిన పి.రమేష్ కుటుంబసభ్యులు కారులో తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనానికి గురువారం వచ్చారు. దర్శనానంతరం తిరుపతి శ్రీకాళహస్తికి శుక్రవారం బయలుదేరారు. మార్గమధ్యలో వీరి కారు ఏర్పేడు మండలంలోని మేర్లపాక పంచాయతీ కొత్తకండ్రిగ రోడ్డుకు సమీపంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. దీంతో కారు బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న రమేష్‌తో పాటు అతని తల్లి వెంకట్రామమ్మ(60), భార్య జ్యోతి (30), చెల్లెల్లు రజని(36), లక్ష్మి(34) తీవ్రంగా గాయపడ్డారు. రమేష్ కుమార్తె రషిత(2)కు ఎటువంటి గాయాలు కాలేదు. వీరిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
చిత్తూరు జోన్
శనివారం 5 ఆగస్టు 2017

వరసిద్ధుడి సేవలో జడ్పీ చైర్‌పర్సన్

ఐరాల(కాణిపాకం): జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి శుక్రవారం వరసిద్ధుడి దర్శనార్థం కాణిపాకం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో కేశవరావు ఆమెను ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను చేశారు. అనంతరం ఆలయ మూషిక మండపంలో వేదపండితులు జడ్పీ చైర్‌పర్సన్‌ను వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్లు చిట్టిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


గీర్వాణికి ప్రసాదం ఇస్తున్న ఏఈవో

ఎస్సీలకు వరం.. భూమి కొనుగోలు పథకం

గుడిపాల: భూమి కొనుగోలు పథకం ఎస్సీలకు వరమని తహసీల్దార్ బెన్నిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఎస్సీలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా అమలు చేస్తున్న భూమి కొనుగోలు పథకానికి అర్హులైన దళితులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ మేరకు భూములను కొనుగోలు చేసి ఇస్తామని పేర్కొన్నారు. ఎకరా సెటిల్‌మెంట్ భూమికి రూ.12 లక్షలు, మెట్ట భూములకు రూ.6 లక్షల వంతున రుణం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని దళితులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జగన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

యాదమరి: వైసీపీ అధినేత జగన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు వల్లేరు అమరనాథ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జగన్ ప్రతిపక్ష నాయకుడిలా కాకుండా ఓ ఫ్యాక్షన్ నేతగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఆయన రూ.లక్షల కోట్లు సంపాదించారనీ, ఆపై జైలుకెళ్లి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన జగన్ వచ్చే రోజుల్లో ప్రతిపక్ష నేతగా కూడా ఉండే అవకాశం లేదన్నారు. నంద్యాలలో వైసీపీ అధినేత చేసిన వ్యాఖ్యలను ఎన్నికల సంఘం సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు.

7న అర్ధగిరి ఆలయం మూసివేత

తవణంపల్లె: చంద్రగ్రహణం పురస్కరించుకుని ఈనెల 7వతేది అర్ధగిరి ఆలయాన్ని మూసి వేయనున్నట్లు ఆలయ ఈవో రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు వరకు ఆలయం మూత వేస్తామని చెప్పారు. అనంతరం 8వతేది ఉదయం తెల్లవారుజామున ఆలయశుద్ధి చేసి, 4 గంటల నుంచి భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పిస్తామని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా స్వామి అర్జిత సేవలు, ప్రాకారోత్సవం తదితర కార్యక్రమాలను రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.

రైతుల సౌకర్యార్థమే ఏటీఎంలు: అమాస

ఐరాల: రైతుల సౌకర్యార్థమే డీసీసీబీ ఆధ్వర్యంలో ఏటీఎంలను ప్రారంభించినట్లు ఆ బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాటూరుసంతగేటులో శుక్రవారం ఆయన ఏటీఎంను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమాస మాట్లాడుతూ.. రైతులు తమ అవసరాలకు సులభంగా నగదు తీసుకునేందుకు ఏటీఎంలు ఉపయోగ పడతాయని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో శంకర్‌బాబు, డీజీఎం మనోహర్‌గౌడ్, ఏజీఎంలు వెంకటాచలపతి, లిల్లీక్యాథరిన్, సింగిల్‌విండో అధ్యక్షులు శేషాద్రినాయుడు, కాంతారావు, ఇంద్రసేన నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న టాటా ఏస్: డ్రైవర్ మృతి



పాకాల: పాకాల మండలం గుంతగాదంకి వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ డ్రైవర్ మృతిచెందాడు. శ్రీకాళహస్తి నుంచి పలమనేరు వెళ్తున్న టాటా ఏస్ వాహనం గుంతగాదంకి వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చింతచెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ షణ్ముగం(27) వాహనంలో ఇరుక్కుపోయాడు. తీవ్రగాయాలైన డ్రైవర్‌ను స్థానికుల సాయంతో పోలీసులు అతికష్టంమీద బయటికి తీసి రుయాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందాడు.

జగన్‌కు మతిభ్రమించింది: టీడీపీ

చిత్తూరు అర్బన్: వైసీపీ అధినేత జగన్‌కు మతిభ్రమించి సీఎంపై విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర మహిళా సహకార శాఖ డైరెక్టర్ వైవీరాజేశ్వరి, టీడీపీ నేత లక్ష్మీపతి నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత అర్థరహిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రూ.లక్షల కోట్లు ప్రజాధనం దోచుకున్న జగన్‌కు అవినీతిపై మాట్లాడే అర్హత లేదన్నారు. నంద్యాల ఉపఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందన్న భయంతోనే ఆయన ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నట్లు చెప్పారు.

కిటకిటలాడిన ఆలయాలు


పాకాల కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు

పెనుమూరు: వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని అమ్మవార్ల ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మహిళలు ఇంటి ఆవరణలో పసుపుతో అమ్మవారి ప్రతిరూపం ఏర్పాటు చేసి కలశపూజ నిర్వహించారు. అనంతరం సామూహిక వ్రతం నిర్వహించి ముత్తైదువులకు పూలు, పండ్లు అందజేశారు. స్థానిక ముత్తుమారియమ్మ, పార్వతీదేవి, ముత్యాలమ్మ ఆలయాలకు మహిళలు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

పాకాలలో: మండలంలోని అమ్మవార్ల ఆలయాల్లో శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం జరుపుకున్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, రైల్వేకాలనీలోని కోదండరామాలయం, గాంధీనగర్‌లోని ఓంశక్తి, నేంద్రగుంట వెంకటేశ్వర తదితరు ఆలయాల్లో సామూహిక వ్రతాలు ఘనంగా నిర్వహించారు.

గుడిపాలలో: మండల పరిధిలోని గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేకంగా పసుపు, పువ్వుల అలంకరణ చేశారు. పసుమంద, 197 -రామాపురం, నంగమంగళం, చుక్కావారిపల్లె తదితర గ్రామాల ఆలయాల్లో రద్దీ నెలకొంది.

యాదమరిలో: మండలవ్యాప్తంగా శుక్రవారం మహిళలు భక్తిశ్రద్దలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. అన్ని గ్రామాల ఆలయాల్లో వేదపండితుల ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసముండి అమ్మవారికి పిండివంటలతో నైవేద్యం సమర్పించారు. తమ కుటుంబాలని చల్లగా కాపాడమ్మా అంటూ అమ్మవార్లను వేడుకున్నారు.


అర్ధగిరిలో వరలక్ష్మీ వ్రతం

తవణంపల్లెలో: మండల పరిధిలోని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసం ఉంటూ పిండి వంటలు తయారు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అర్ధగిరి వీరాంజనేయ స్వామి, అరగొండ కోదండరామాలయం, టి.పుత్తూరు కోదండరామాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేకాలంకారం జరిపి పూజలు నిర్వహించారు.

పూతలపట్టులో: మండలకేంద్రంలోని భీమేశ్వరాలయం, వరదరాజులస్వామి ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. అమ్మవారికి మహిళలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పాలకూరు, పి.కొత్తకోట, తేనేపల్లె, తిమ్మిరెడ్డిగారి పల్లె, వావిల్‌తోట, పోలవరం, పాటూరు తదితర గ్రామాల్లో అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.

సమస్యలకు నిలయం... రామభద్రాపురం

పట్టించుకోని అధికారులు

గుడిపాల: మండలంలోని రామభద్రాపురం పంచాయతీలో సమస్యలకు నిలయంగా మారింది. పంచాయతీలో రామభద్రాపురం, దళితవాడ, దామంవారిపల్లె, గాండ్లపల్లె, బుచ్చన్నకండిగ, ముట్టుకూరుపల్లె, చుక్కావారిపల్లె గ్రామాల పరిధిలో 1529 మంది జనాభా ఉన్నారు. ముఖ్యంగా బుచ్చన్నకండిగకు బస్సు సౌకర్యం లేక స్థానికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో గుడిపాల నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలోని గ్రామానికి వెళ్లేందుకు ప్రజలు పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. బుచ్చన్నకండిగ నుంచి తుమ్మిందపాళ్యం వరకు లింకు రోడ్డు వేయాలన్న గ్రామస్తుల వినతులను పట్టించుకునే వారు లేరు. రామభద్రాపురం నుంచి దాయంవారిపల్లె వయా చెరువు నుంచి చిత్తూరు రూరల్ మండలం పెద్దిశెట్టిపల్లె వరకు లింక్ రోడ్డు నిర్మాణం కలగా మారింది. గాండ్లపల్లెలో శ్మశానం లేక ఆప్తుల మృతదేహాలను తరలించేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సి ఉంది.



అధ్వానంగా బుచ్చన్నకండిగ రోడ్డు - చెరువు స్థలంలో ముట్టుకూరుపల్లె శ్మశానం

ఇక్కడ బతకలేం!

నిర్లక్ష్యం నీడన రోషినగర్

చిత్తూరు టౌన్: నగరంలోని దుర్గానగర్ కాలనీ వెనుక వైపున్న రోషినగర్ వాసులు సమస్యల నడుమ జీవనం సాగిస్తున్నారు. ఇక్కడి ప్రజలందరూ అధికశాతం కూలి పనులు చేసుకుని బతికేవారే. డ్రైనేజీలను సక్రమంగా నిర్వహించక పోవడంతో వీధుల్లో కంపు వాతావరణం నెలకొంది. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుని రోడ్లపై నీళ్లు నిలుస్తున్నాయి. దీంతో పనులు పూర్తి చేసుకుని ఇళ్లకు వెళ్లే కూలీలు ముక్కు మూసుకుని వెళ్తున్నారు. పలు వీధులలో మురికి కాలువలు నిర్మించాల్సి ఉంది. దోమలు అధికంగా ఉండడంతో జనం రోగాల బారిన పడుతున్నారు. ఖాళీస్థలాల్లో ముళ్ళకంపలు ఏపుగా పెరిగి విషపురుగుల సంచారం పెరిగింది. పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్తే చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ దీపాలున్నా బల్బులు లేక అంధకారంలో ప్రజలు నివాసముంటున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి రోషినగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరముంది.


పూడిక తీయక పోవడంతో అధ్వానంగా ఉన్న కాలువ

ఘనంగా సుబ్రహ్మణ్యుడి బ్రహ్మోత్సవాలు


ఉత్సవాల ఏర్పాట్లపై చర్చిస్తున్న బాబూరాజేంద్ర ప్రసాద్, ఆనందచౌదరి తదితరులు

పాకాల: మండలంలోని ఊట్లవారిపల్లె వద్ద ఉన్న ఆనందగిరి సుబ్రహ్మణ్యుడి ఆడి కృత్తిక బ్రహ్మోత్సవాలు త్వరలో నిర్వహిస్తున్నట్లు విషయం విదితమే. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులతో కలసి చర్చించారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించడంపై శనివారం మధ్యాహ్నం 3 గంటలకు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. రద్దీకి అనుగుణంగా బందోబస్తు నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.ఆనందచౌదరి పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	దర్శకుడు
దేవి	నిన్నుకోరి
గురునాథ	ఫిదా
ఎంఎస్ఆర్	మాయామాల్
విజయలక్ష్మి	గౌతమ్‌నంద
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	జబ్‌హర్రీ మెట్ సెజల్(త)
ఆనంద్	దండుపాళ్యం-2


శుక్రవారం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని వస్తున్న మేయర్ కటారి హేమలత దంపతులు

ఆలయాలకు వరలక్ష్మీ వ్రతం శోభ



ప్రత్యేక అలంకారంలో కన్యకాపరమేశ్వరి - సామూహిక వ్రతంలో పాల్గొన్న భక్తులు

చిత్తూరు కల్చరల్: నగరంలోని అమ్మవారి ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా ఆలయాల నిర్వాహకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. ఉదయం నుంచే భక్తుల రద్దీతో ఆలయాలు కిటకిటలాడాయి. గిరింపేట దుర్గమ్మ ఆలయంలో వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో తరలివచ్చి దుర్గమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఛైర్మన్ వి.కె.విశ్వనాథ్, కమిటీ సభ్యులు వరలక్ష్మి, డేగల రమేష్ భక్తులకు అన్నదానం చేశారు. బ్రాహ్మణ వీధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకం పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సామూహిక వ్రతం జరిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులు సుఖంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పొన్నియమ్మ ఆలయంలో అమ్మవారు పలురూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నిర్వాహకులు అమ్మవారిని పండ్లు, కూరగాయలు, ఆకులతో ప్రత్యేకంగా అలంకరించారు. దొడ్డిపల్లె సప్తకన్నికలమ్మ, కొంగారెడ్డిపల్లె కరుమారమ్మ, తేనెబండ ముత్యాలమ్మ, మురకంబట్టు నాగాలమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.


దుర్గమ్మ దర్శనం కోసం వచ్చిన భక్తులు

నాగాలమ్మా... దీవించమ్మా!



నాగాలమ్మకు హారతి ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే సీకేబాబు - సత్యమ్మకు పూజలు

చిత్తూరు కల్చరల్: ఆడినెల పురస్కరించుకుని నగర సంతపేట ఇందిరానగర్‌లో శుక్రవారం నాగాలమ్మ జాతర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు అమ్మవారి ప్రతిమను నడివీధిలో కొలువుదీర్చి సుందరంగా అలంకరించారు. మాజీ ఎమ్మెల్యే సీకేబాబు అమ్మవారికి తొలిపూజ జరిపి జాతరను ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి అంబళ్ళు పోసి మొక్కులు తీర్చుకున్నారు. మురకంబట్టు సత్యమ్మ ఆలయంలో ఆడినెల మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అర్చకులు పాలాభిషేకం నిర్వహించగా, అంబలి పోసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మైసూర్‌సృష్టి ఆర్ట్స్ కళాశాలరు గెరిగ నృత్యం ఆకట్టుకుంది. స్థానిక ఎస్టేట్‌లోని నాగాలమ్మ ఆలయంలో ఆడినెల మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పలురకాల పూలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగాలమ్మను శోభాయమానంగా అలంకరించి డప్పు వాయిద్యాలు, కళాకారుల సందడి నడుమ నగర వీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శివకుమార్, రాజేంద్ర, రమణ, సుందరి, చెంగల్రాయులు నాయుడు, కుమార్ పాల్గొన్నారు.


మైసూర్ కళాకారుల గెరిగ నృత్యం

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

చిత్తూరు రూరల్: తమ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందంటూ మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు వినూత్న నిరసన తెలిపారు. ఈ విషయమై శుక్రవారం నోటికి నల్లగుడ్డలు ధరించి నగర గాంధీ విగ్రహం వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.నాగరాజన్ మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగేలా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.279ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పట్ల ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వీసీ గోపీనాథ్, విజయ్‌కుమార్, వినాయకం, గణపతి, గజేంద్రబాబు, సుగుణ, సుకన్య, రమణి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ఖాళీ ట్రేడ్లకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు రూరల్: 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రాధాకృష్ణమూర్తి తెలిపారు. రూ.10 చెల్లించి దరఖాస్తులు పొందాలనీ, ఈనెల 17వతేది చిత్తూరు ప్రభుత్వ ఐటీఐలో అభ్యర్థులకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు.

9న ప్రపంచ ఆదివాసుల గిరిజన దినం


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గాయత్రీదేవి తదితరులు

చిత్తూరు క్రైం: ప్రపంచ ఆదివాసుల గిరిజన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గాయత్రీదేవి అన్నారు. నగర ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... అడవి, భూమి, వనరులు, సంస్కృతి పరంగా ఆదివాసీల సాంప్రదాయ హక్కులను పునరుద్ధరించాలని కోరారు. ఆదివాసీల హక్కులను పరిరక్షిస్తామని ఉపన్యాసాలు చేసే పాలకులు వాటి అమలులో విఫలమయ్యారని ఆరోపించారు. టీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కులప్ప నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లవుతున్నా గిరిజనులు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నారన్నారు. గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నాయని వాపోయారు. ఈనెల 9వతేదీన ఉదయం 10 గంటలకు చిత్తూరు అంబేద్కర్ భవన్‌లో జరిగే ప్రపంచ ఆదివాసుల గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జ్యోతి, టీఎస్ఎఫ్ నాయకులు బి.శ్రీను నాయక్, ఎం.మహేంద్ర, మహేంద్ర నాయక్, రెడ్డిబాషా తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరూ పట్టించుకోరు!

అధిక ధరలకు మద్యం విక్రయాలు

కేసుల పరిష్కారంలో రాజకీయ ఒత్తిళ్లు

చిత్తూరు క్రైం: ఎమ్మార్పీకే మద్యం విక్రయాలు జరపాలని ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలు. అయితే ఎందరెన్ని చెబుతున్నా మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదు. ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.10 అంతకంటే అధికంగా విక్రయిస్తూ, సమయపాలన పాటించడం లేదు. జూలై నుంచి కొత్త మద్యం పాలసీ విధానం అమల్లోకి రావడం ఇటు అధికారులు, అటు మద్యం వ్యాపారులకు కాసుల పంట పండిస్తోంది. మామూళ్లు తీసుకుంటే ఇబ్బందులు తప్పవంటూ ఎక్సైజ్ కమిషనర్ ప్రతి స్టేషన్‌లో బోర్డులను ఏర్పాటు చేయించినా పలువురిలో మార్పు రావడం లేదు. గతనెల 22న పాలసముద్రం మండలంలోని ఓ మద్యం దుకాణంపై అధికారులు దాడిచేశారు. ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తున్నారంటూ కేసు నమోదు చేశారు. రాజకీయ ఒత్తిళ్లు రావడంతో ఆ దుకాణంపై ఎలాంటి చర్యల్లేవు. దీంతో నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులు అసంతృప్తికి గురవుతున్నారు. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల అవతల మద్యం దుకాణాల ఏర్పాటులో పెద్దగా నిబంధనలు అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. బెల్టుషాపులపై ఇటీవల జరిగిన దాడుల్లో చిత్తూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 20 కేసులు, పోలీసులు 51 కేసులు నమోదు చేశారు. దీన్ని చూస్తే ఎక్సైజ్ అధికారుల చిత్తశుద్ధి ఏపాటితో అర్థమవుతోంది. బెల్టుషాపులు, నాటుసారా, గంజాయి విక్రయాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఎక్సైజ్ అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి మద్యందుకాణదారులు నిబంధనలు పాటించేలా చూడాలి.

షరామామూలే!

● సకాలంలో ఓపెన్ కాని కమిషనర్ లాగిన్
● నాలుగు గంటల ఆలస్యంగా బదిలీల కౌన్సెలింగ్ ● నాన్ లాంగ్వేజస్ స్కూల్ అసిస్టెంట్ల పాట్లు


కౌన్సెలింగ్‌కు హాజరైన స్కూల్ అసిస్టెంట్లు

చిత్తూరు సిటీ: టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ శుక్రవారం కూడా ఆలస్యం గా ప్రారంభమైంది. ఈ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరోజు కూడా ప్రకటించిన సమయానికి షెడ్యూల్ వెల్లడికాలేదు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నాన్‌లాంగ్వేజస్ స్కూల్ అసిస్టెంట్లకు బదిలీ కౌన్సెలింగ్ ఉంటుందని విద్యాశాఖ అధికారులు ప్రకటిం చారు. దీనికి సంబంధించి ఒంటిగంటకే ముందస్తు సమాచారం ఇస్తామనీ చెప్పారు. దీంతో జిల్లాలోని 96 మంది నాన్‌లాంగ్వేజస్ స్కూల్ అసిస్టెంట్లు డీఈవో కార్యాలయం చేరుకున్నారు. అయితే సాయంత్రం వరకు ఎటువంటి సమాచారం లేకపోవడంతో మధ్యాహ్నం నుంచి ఉపాధ్యాయులు పడిగాపులు పడ్డారు. అనంతరం విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి సాంకేతిక సమస్యల పరిష్కారానికి అమరావతిలోని కమిషనర్ కార్యాలయ సిబ్బందితో చర్చించారు. ఐనా కమిషనర్ లాగిన్ ఓపెన్ కాక ఎట్టకేలకు రాత్రి 7.30 గంటలకు ప్రారంభమైనా ఆపై అరగంటకే మొరాయించింది. మొత్తం మీద రాత్రి పదిగంటల వరకు కౌన్సెలింగ్ జరిగింది. నగరి మున్సిపాలిటీ పరిధిలోని ఏకాంబరకుప్పం టీచర్ వలర్మతి సమీప సత్రవాడ పాఠశాలను కోరుకోవడంతో అది ఆన్‌లైన్‌లో చూపలేదు. అదే కావాలని పట్టుబట్టడంతో అమరావతి నుంచి వచ్చిన టెక్నీషియన్‌తో సంప్రదించి పరిష్కరించారు.

మహిళా టీచర్లకు తిప్పలు

కౌన్సెలింగ్‌లో పాల్గొన్న మహిళా టీచర్లకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో విద్యాశాఖ అధికారులు విఫలమవుతున్నారు. మధ్యాహ్నం లిస్టును వెల్లడిస్తామని చెప్పడంతో ముందస్తుగా డీఈవో కార్యాలయం చేరుకుంటున్నారు. రాత్రి వరకు అక్కడే ఉన్న టీచర్లు మౌలిక వసతుల్లేక బాగా ఇబ్బంది పడ్డారు. కార్యాలయ సిబ్బందికే మరుగుదొడ్లు లేకపోవడంతో ఆరుబయటకు వెళ్తున్నారు.ఉన్న ఒకటోరెండో మరుగుదొడ్లకు తాళాలు వేయడంతో మహిళల పరిస్థితి వర్ణణాతీతంగా మారింది.

ఇద్దరు అధికారులు.. ఎవరికి వారు..

కౌన్సెలింగ్‌కు సంబంధించి ఖాళీలు, సీనియారిటీ జాబితాను ప్రకటించేందుకు అవసరమైన డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని మందస్తుగా ఆర్జేడీ ఆదేశించినా విద్యాశాఖ కార్యాలయ అధికారులు పట్టించుకోలేదు. ఆయన సిబ్బందిని ఆదేశించినా ఎవరూ ఖాతరు చేయలేదు. దీంతో 'మీ డీఈవో ఎక్కడున్నారో పిలవండయ్యా.. ఆయన డీఈవో ఛాంబర్‌లో ఏం చేస్తున్నారు? టీచర్ల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి అక్కడెందుకు కూర్చున్నారు? వెంటనే పిలవండి' అంటూ ఆర్జేడీ మండిపడ్డారు. అయితే ఒక్కరు కూడా ఇన్‌చార్జి డీఈవోను పిలిచేందుకు వెళ్లలేదు. దీంతో ఆర్జేడీ మాత్రమే రెండుమూడు గంటల పాటు కౌన్సెలింగ్ కేంద్రంలో ఉండిపోయారు. చివరకు ఆర్జేడీ కౌన్సెలింగ్ సెంటర్ నుంచి డీఈవో ఛాంబర్ వద్దకు బయలుదేరారు. మధ్యలో కన్పించిన ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్‌ను పిలుచుకుని కంప్యూటర్ సెక్షన్‌కు వెళ్ళారు. అక్కడ సాంకేతిక సమస్యలపై అమరావతిలోని కమిషనర్ కార్యాలయ నిపుణులను సంప్రదించి పరిష్కరించారు. తర్వాత ఆర్జేడీ కౌన్సెలింగ్ సెంటర్‌కు, ఇన్‌చార్జి డీఈవో తన ఛాంబర్‌కు వెళ్లారు. అయితే శామ్యూల్ ఎంతకూ కౌన్సెలింగ్ సెంటర్‌కు రాకపోవడంతో ఆర్జేడీ అసంతృప్తితో అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత ఇన్‌చార్జి డీఈవో కౌన్సెలింగ్ సెంటర్‌కు వచ్చి కూర్చున్నారు. తర్వాత ఆర్జేడీ కారులో రావడం గుర్తించి తన ఛాంబర్‌కు వెళ్లిపోయారు. అధికారులు వేర్వేరుగా కూర్చొనడం... మీడియా ప్రతినిధులు ఫొటోలు తీయడం ఉపాధ్యాయ సంఘ నేతలు గుర్తించారు. దీంతో ఆర్జేడీ ప క్కన కూర్చోవాలని కోరడంతో ఇన్‌చార్జి డీఈవో కాసేపు కూర్చొని, తర్వాత ఎదురుగా వెళ్లి కూర్చొన్నారు.ఆర్జేడీని ఇన్‌చార్జి డీఈవో మర్యాదపూర్వకంగా కలవక పోవడం త దితర అంశాలపై విమర్శలు వచ్చాయి. విద్యాశాఖకు చెందిన ఇద్దరు ఉన్నతాధి కారుల నడుమ విభేదాలు తీవ్రస్థాయికి చేరడం విమర్శలకు దారితీసింది. దీనిపై ఆర్జేడీని సంప్రదించగా ఇన్‌చార్జి డీఈవో తీరుపై విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.


ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డికి ఎదురుగా కూర్చున్న ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్

నేడు స్కూల్ అసిస్టెంట్ల కౌన్సెలింగ్

జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ల(బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్) బదిలీ కౌన్సెలింగ్ శనివారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ తెలిపారు. 699 మంది బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్లకు స్థానిక పీసీఆర్ హైస్కూల్, 556 మంది సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్లకు బాలాజీ కాలనీలోని మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రొవిజనల్ జాబితా ముందుగా ప్రకటించినందున నేరుగా కౌన్సెలింగ్ చేపడతామని వివరించారు. వీటికి సంబంధించి అభ్యంతరాలను శుక్రవారం పరిష్కరించినట్లు గుర్తుచేశారు. బదిలీలకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్దేశిత కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

వడ్డెర్ల ఆర్థికాభివృద్ధికి సహకరించండి

వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి



చిత్తూరు రూరల్: ఆర్థిక, సామాజికంగా వెనుకబడిన వడ్డెర్ల ఆర్థికాభివృద్ధికి అధికారులు సహకరించాలని రాష్ట్ర వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ళ మురళి కోరారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన శుక్రవారం నగర ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బీసీ కార్పొరేషన్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర ప్రాథమిక సహకార సొసైటీల ఏర్పాటుకు ఈనెలాఖరు వరకు అవకాశం ఉందన్నారు. జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన యూనిట్లతో పాటు అదనంగా మంజూరు చేయిస్తానని చెప్పారు. సొసైటీకి రూ.15 లక్షల వంతున ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుండగా, మరో రూ.15 లక్షలు బ్యాంకు రుణంగా ఇస్తుందన్నారు. వీటి ద్వారా ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లు తదితర యంత్రాల కొనుగోలుకు సాయం అందించే విషయమై సీఎం పరిశీలిస్తున్నట్లు చెప్పారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 29 సొసైటీల పరిధిలోని 430 మందికి సాయమందించాల్సి ఉందని బీసీ కార్పొరేషన్ ఏఈవో బాబురెడ్డి చెప్పారు.

నిరుద్యోగ యువతను ఆదుకోవడానికే జాబ్‌మేళాలు

మాజీ ఎమ్మెల్యే లలితకుమారి

పూతలపట్టు: నిరుద్యోగ యువతను ఆదుకోవడానికే సీఎం చంద్రబాబు జాబ్‌మేళాల నిర్వహణకు శ్రీకారం చుట్టారని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. మండలంలోని వేమూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ జిల్లాను పరిశ్రమలు, ఎడ్యుకేషనల్, హెల్త్ హబ్‌గా తయారు చేయాలని సీఎం లక్ష్యమ్నారు. ఏపీఎస్ఎస్‌డీ ద్వారా ఉద్యోగాలు పొందిన యువత అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఎంపీపీ వీణ మాట్లాడుతూ ఏడాదికోసారి మెగా క్యాంపులను నిర్వహించడం ద్వారా నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. ప్రాజెక్టు మేనేజర్ లోకనాథం మాట్లాడుతూ మేళాకు 1280 మంది హాజరు కాగా, ఇందులో 18 కంపెనీలకు 371 మంది ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో వేమూ కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ సురేంద్రబాబు, ప్రిన్సిపాల్ ఓబులేశు, టీడీపీ నేతలు దొరబాబు చౌదరి, ఏకాంబరం, నేతాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


జాబ్‌మేళాలో నియామక ఉత్తర్వులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే లలితకుమారి తదితరులు

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు కలెక్టరేట్: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం రాత్రి ఆయన కలెక్టరేట్ నుంచి గృహనిర్మాణ సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించే ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. నిర్దేశిత గడువులోగా ఎన్టీఆర్ గృహనిర్మాణాలు ప్రారం భం కావాలనీ, ఈ విషయమై లబ్ధిదారులను చైతన్యపరచాలని కోరారు. అర్బన్ హౌసింగ్ అంశంపై సమీక్షిస్తూ మున్సిపల్ పరిధిలో అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. రాజకీయ కోణంలో ఇల్లు మంజూరు చేయలేదన్న ఫిర్యాదులొస్తే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రూరల్ పరిధిలో ఇళ్ల నిర్మాణాలను వందశాతం గ్రౌండింగ్ చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో జేసీ శ్రీగిరీషా, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ధనంజయులు, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, ఈఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆర్టీసీ బస్సుల ఢీ : ఆరుగురికి గాయాలు

కురబలకోట: ముంబై-చెన్నై ప్రధాన జాతీయ రహదారిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొనడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... మదనపల్లె నుంచి బి.కొత్తకోటకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, బి.కొత్తకోట నుంచి మదనపల్లెకు వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. మదనపల్లె నుంచి వస్తున్న బస్సు మిట్స్ కళాశాల వద్ద ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడ ంతో రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోని ఆరుగురు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారు ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని వెళ్లిపోయారు. బి.కొత్తకోట మండలంలోని కోటావూరు, రెడ్డివారిపల్లె గ్రామాలకు ఆరుగురు గాయపడ్డారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం జరిగింది. ముదివేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కండీషన్లో లేని బస్సులను నడుపుతుండటం వల్లే ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ఢీకొని నిలచిపోయిన ఆర్టీసీ బస్సులు

సీపీవో వ్యవస్థపై డాక్యుమెంటరీ సిద్ధం చేయండి

ఎస్పీ రాజశేఖరబాబు ఆదేశం


సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి

చిత్తూరు టౌన్: కమ్యూనిటీ పోలీస్ ఆఫీసర్(సీపీవో) వ్యవస్థపై ప్రత్యేక డాక్యుమెంటరీ సిద్ధం చేయాలని ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆదేశించారు. ఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాలో సీపీవో వ్యవస్థ ఏర్పాటై ఏడాదిన్నర కాలం పూర్తి చేసుకుంది. అనంతరం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి తదితర జిల్లాల్లోనూ సీపీవోల సేవలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించే సీపీవో వ్యవస్థకు సంబంధించి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక డాక్యుమెంటరీ తయారు చేసి ఇవ్వాలంటూ ఇటీవల హోంశాఖ నుంచి ఆదేశాలందాయి. ఈ విషయమై శుక్రవారం సాయంత్రం నగర పోలీసు అతిథిగృహంలో జరిగిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... సీపీవోల ఎంపిక విధానం, శిక్షణ తరగతులు, సేవలు తదితర అంశాలపై ప్రత్యేక డాక్యుమెంటరీని ఆయా సీపీవోల ఇన్‌చార్జిలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డాక్యుమెంటరీ తయారీకి రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందనీ, మూడు రోజుల తర్వాత ఆ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నట్లు చెప్పారు. తిరుపతి ఎస్పీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ పోలీసులకు దీటుగా సీపీవోలు పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లాలో ప్రారంభించిన ఈ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం సంతోషంగా ఉందని కొనియాడారు. సీపీవోల సేవలను మరింత విస్తృతం చేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాధిక, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

ఐదు రోజుల్లో పెళ్లి... ప్రియుడితో ఉడాయించిన పెళ్లికుమార్తె!

●యువకుడి ఇంటిపై యువతి బంధువుల దాడి

● 14మందిపై కేసు నమోదు

పెద్దతిప్పసముద్రం: మరో ఐదు రోజుల్లో పెళ్లికూతురుగా పీటల మీద కూర్చోవల్సిన యువతి ప్రియుడితో కలిసి అదృశ్యమైంది.దీంతో ప్రియుడి ఇంటిపై యువతి బంధువులు దాడి చేసిన సంఘటన శుక్రవారం పీటీఎం మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు...మండలంలోని పులికల్లు పంచాయతీ గొడ్డెంపల్లెకు చెందిన లచ్చన్నగారి వినోద్‌కుమార్‌ఓ యువతి బి.కొత్తకోటలో చదువుకుంటున్న సమయంలో ప్రేమలో పడ్డారు. ఒకరు డిగ్రీ మరొకరు ఎంబీఏ పూర్తి చేశారు. వీరి కులాలు వేర్వేరు కావడంతో పెద్దలు వివాహానికి నిరాకరించారు. ఈ నేపథ్యంలో యువతికి మరో అబ్బాయితో ఈనెల 10వతేదిన పెళ్లి నిశ్చయమైంది. అందరూ పెళ్లి పత్రికలు బంధువులకు పంచుకున్నారు. ఇది ఇలా ఉండగా గురువారం రాత్రి యువతి తన ప్రియుడితో కలిసి అదృశ్యమైంది. దీంతో కోపోద్రిక్తులైన యువతి కుటుంబీకులు శుక్రవారం ఉదయం వినోద్‌కుమార్ ఇంటిపై దాడి చేశారు. ఇంటిలోని సామగ్రిని ధ్వంసం చేశారు. దీనిపై యువకుడి తల్లి సరస్వతి ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన శంకర, బత్తెప్పలతో పాటు మరో 12 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రుషికేశవ, ఎస్‌ఐ రవికుమార్‌లు తెలిపారు.

బీసీలపై దాడులను అరికట్టాలి

రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్


మీడియాతో మాట్లాడుతున్న ఉదయ్‌కిరణ్

చిత్తూరు రూరల్: బీసీలపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులను అరికట్టాలని బీసీ సంఘం అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ డిమాండ్ చేశారు. చిత్తూరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం జరిగిన బీసీ సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు మంజూరు చేసిన సబ్సిడీ రుణాలను లబ్ధిదారులకు ఇవ్వడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులతో నిమిత్తం లేకుండా కార్పొరేషన్ నేరుగా రుణాలను ఇవ్వాలన్నారు. ఎన్నికల హామీలను సీఎం చంద్రబాబు అమలు చేయాలని, లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యవర్గాలను ఎన్నుకున్నారు. వాల్మీకిసేన రాష్ట్ర అధ్యక్షుడిగా ఏరూరు రంగస్వామి, రజక సేన రాష్ట్ర అధ్యక్షుడిగా బీఎస్ ప్రకాష్, చిత్తూరు జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడిగా నారాయణమూర్తి, చిత్తూరు నగర మహిళా అధ్యక్షురాలిగా జి. ఉమా మహేశ్వరి, చిత్తూరు నగర అధ్యక్షుడిగా కె. శరవణన్‌లకు నియామక పత్రాలను అందించారు.బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడీ కామాచార్యులు, ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు వడ్డ తంగాల్ బాలాజీరెడ్డి, వడ్డెర సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

7న ముక్కంటికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: చంద్రగ్రహణం పురస్కరించుకుని ఈ నెల 7న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భ్రమరాంబ తెలిపారు. చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం రాత్రి 10.30 గంటలకు ఆలయం తెరవనున్నట్లు తెలిపారు. 10.52 గంటలకు స్పర్శకాలం, 11.50 గంటలకు మధ్యకాలం, 12.48 గంటలకు మోక్షకాలం పూజలు నిర్వహిస్తామన్నారు. స్వామిఅమ్మవార్లకు రాత్రి 11గంటలకు గ్రహణ కాలాభిషేకం కూడా నిర్వహించనున్నట్లు భ్రమరాంబ తెలిపారు.

ప్రభుత్వ పథకాలను వడ్డెర్లు సద్వినియోగం చేసుకోండి


వడ్డెర ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి


సమావేశంలో మాట్లాడుతున్న దేవళ్ల మురళి

చిత్తూరు రూరల్: ప్రభుత్వ పథకాలను వడ్డెర్లు సద్వినియోగం చేసుకొని ఆర్థిక, సామాజికంగా ఎదగాలని రాష్ట్ర వడ్డెర ఫెడరేషన్ అధ్యక్షుడు దేవళ్ల మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. వడ్డెర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటుతో వారి ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు గుర్తుచేశారు. రుణాల మంజూరుకు సంబంధించి ఈనెలాఖరులోగా కుల సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సంఘ జిల్లా అధ్యక్షుడు డేరంగుల నారాయణ, ప్రధాన కార్యదర్శి రవీంద్రరాజు మాట్లాడుతూ.. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చే బిల్లును అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపాలని కోరారు. బ్యాంకులతో నిమిత్తం లేకుండా ఫెడరేషన్ ద్వారానే వడ్డెర సొసైటీలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి సబ్సిడీ రుణాలివ్వాలనీ, వడ్డెర్లకు ఆశ్రమ పాఠశాలలను పునఃప్రారంభించాలన్నారు. అంతకుముందు సంఘ నేతలు రైల్వేస్టేషన్ నుంచి పెద్దఎత్తున ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో వడ్డెర సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సెంథిల్‌కుమార్, జిల్లా యువత అధ్యక్షుడు వైజీహరి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి బి.కుమారి, నాయకులు బోడబండ్ల చంద్రయ్య, రుద్రయ్య, ఇడిగొట్టి రమణ, దేవళ్ల శ్రీనివాసులు, మీనాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటవిడుపు

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే.. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్క్' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిన వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి





ప్రత్యేక కథనం | పుత్తూరు

అన్ని ప్రాంతాలలో స్థానికంగా జాతరలు, తిరుణాళ్లు జరుపుకోవడం సహజమే. అయితే మహాభారత ఇతివృత్తంతో సాగే పుత్తూరు తిరుణాళ్ళకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. అందుకే తెలుగు, తమిళ భక్తులు సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. 1719 పార్థివ నామ సంవత్సరం పంచమి నాడు ఇక్కడి ఆలయ గర్భగుడిలో విగ్రహ ప్రతిష్ట జరిగిందని తెలుస్తోంది. ఈ తిరుణాళ్ళను ద్రౌపదీ సమేత ధర్మరాజుల బ్రహ్మోత్సవాలుగా పిలుస్తున్నారు. కౌరవ, పాండవుల జననం మొదలు, ధర్మరాజుల పట్టాభిషేకం వరకు పలు భారత ఘట్టాలను నాటక రూపంలో ప్రదర్శిస్తారు. ఈ ఆలయ చరిత్ర, ప్రాశస్త్యాన్ని గుర్తించిన తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇక్కడ తిరుప్పావై వేడుకలు నిర్వహిస్తున్నారు. ధర్మ ప్రచార పరిషత్ , ధార్మిక ఉపన్యాసాలు, భజనలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టు 4న అంటే నేటి శనివారం అలుగు, అర్జున తపస్సు, 5న రథోత్సవం, 6న అగ్నిగుండ ప్రవేశం తిరుణాళ్ళలో అతిముఖ్యమైన ఘట్టాలు.



అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న భక్తులు (పాతచిత్రం)

మహాభారతంలోని వివిధఘట్టాలను కళ్ళముందు సాక్షాత్కరింపచేసే పుత్తూరు తిరుణాళ్ళకు మన రాష్ట్రంలోనే కాదు తమిళనాడులోను విశేష ప్రాచుర్యం ఉంది. కులాలకు అతీతంగా దశాబ్దాలుగా కొనసాగుతున్న పౌరాణిక, ఆధ్యాత్మిక, భక్తివేడుక పుత్తూరు తిరుణాళ్లు. హైందవ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిప్రపత్తులకు నిలువెత్తు నిదర్శనంగా ప్రతి ఏటా శ్రావణ మాసంలో రంగరంగ వైభవంగా ఈ వేడుక నిర్వహిస్తున్నారు.

మనసును హత్తుకునే ఆధ్యాత్మిక వేడుక

పుత్తూరు తిరుణాళ్లు

నేడు అలుగు, అర్జున తపస్సు



అర్జున తపస్మాన్ (పాతచిత్రం)

● ఆకట్టుకునే వినోద కార్యక్రమాలు

పుత్తూరు తిరుణాళ్లకు మరో ప్రత్యేకత ఉంది. దాదాపు వారం రోజుల పాటు జరిగే ఈ తిరుణాళ్ళలో చిన్నా, పెద్దలను ఆకట్టుకునేందుకు రంగుల రాట్నాలు, మోటర్ బైక్‌ల విన్యాసాలు, జంతుప్రదర్శనలు వంటి వినోద కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటాయి. ఆటబొమ్మల దుకాణాలు, నిత్యావసర సామగ్రిని అమ్మే దుకాణాలతో ఎగ్జిబిషన్ 20 రోజుల పాటు కొనసాగుతుంది.





అత్యంత వైభవంగా రథోత్సవం (పాతచిత్రం)

● తిరుణాళ్ల విశేషాలు

తిరుణాళ్ళ ప్రారంభోత్సవ సూచికగా జూలై 28న శుక్రవారం ధ్వజారోహణం జరిగింది. 29న పులి వాహనం, 30న యాళి, 31న శేష వాహనం, 1న పల్లకి సేవ, 2న గజ వాహన సేవలు కన్నుల పండువగా ముగిశాయి. 4న జరిగే నందిసేవకు కూడా విశేష ప్రాధాన్యత ఉంది. పార్వతీ పరమేశ్వరులు నంది వాహనం అధిరోహించి అర్జునుడికి పాశు పతాస్త్రాలను అందించే సన్నివేశం ప్రతి ఏటా కన్నుల పండువగా జరుగుతుంది. 5న ద్రౌపదీదేవి అమ్మవారి మహా రథోత్సవం ఆధ్యాత్మిక పండుగను తలపిస్తుంది. 6న అగ్నిగుండ ప్రవేశం, 7న జరిగే వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. సమీప ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు.

శ్రీవారి పాదాల చెంత

ఛత్రస్థాపనోత్సవం

ఆంధ్రజ్యోతి, తిరుమల: తిరుమల పర్వతశ్రేణుల్లో అత్యంత ఎత్తైన శిఖరంగా విరాజిల్లుతున్న నారాయణగిరిపై వెలసిన శ్రీవారి పాదాల చెంత ఛత్రస్థాపన మహోత్సవం శుక్రవారం వేడుకగా జరిగింది. శ్రీవారు భూలోకానికి వచ్చినప్పుడు తొలిసారిగా పాదం మోపిన పుణ్యస్థలిగా ఈ ప్రాంతం ప్రసిద్ధిగాంచింది. దీంతో నారాయణగిరి పాదాల చెంత ఈ ఛత్రస్థాపన మహోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా అర్చకులు శ్రీవారి పాదాలకు పూజలను నిర్వహించి అనంతరం నూతన ఛత్రాన్ని అక్కడ ప్రతిష్ఠంపచేసి భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్‌సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఈవో కోదండరామారావు, తదితరులు పాల్గొన్నారు.





నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత ఛత్రస్థాపనోత్సవంలో పాల్గొన్న టీటీడీ ఈవో, జేఈవో, ఇతర అధికారులు

కాణిపాకంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

ఐరాల(కాణిపాకం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి అనుబంధ వరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు మూలవిరాట్‌కు అభిషేకం జరిపి స్వామిని సుందరంగా అలంకించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి వైభవంగా పురవీధుల్లో గరుడ వాహనంపై ఊరేగారు. అనంతరం ఉత్సవమూర్తులకు అర్చకులు ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు. రాత్రి దేవేరులతో కలసి వరదరాజస్వామికి కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామిని దర్శించుకోవడానికి వందలాదిగా భక్తులు కాణిపాకం విచ్చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పూర్ణచంద్రరావు, ఏసీ వెంకటేష్, ఏఈవో కేశవరావు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, అర్చకుడు శ్రీనివాస భట్టాచార్యులు తదితరులు పాల్గొన్నారు.





ఉత్సవమూర్తులకు పూజలు - గరుడ వాహనంపై ఊరేగుతున్న వరదరాజస్వామి

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
   ఎ) EHWYST బి) WEYHTS
   సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
   ఎ) LHLEQK బి) LQLKHE
   సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
   ఎ) GZOGMV బి) GMVOZG
   సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
   ఎ) IPPQT బి) IPTQP
   సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
   ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
   ఎ) CHUSPNL బి) HNCPLHU
   సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10

ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
   ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
   ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
   ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
   ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు
11. 6, 7, 16, 51, ---------
   ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
   ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
   ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
   ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
   ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
   ఎ) abbcdd బి) adbcbd
   సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
   ఎ) cbaab బి) aabbc
   సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
   ఎ) bcdbcc బి) bbcccd
   సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
   అన్ని రాష్ట్రాలు దేశాలు
   సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
   2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
   3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
   4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
   ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
   సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



   ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



   ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25

భిన్నమైనదాన్ని తెలపండి

23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH


26 - 30

A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B

పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
   ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
   సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) A మామగారు C బి) D భర్త C
   సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) A కోడలు C బి) C భార్య B
   సి) B భర్త C డి) C మామగారు A
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
   సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) D కోడలు B బి) C అత్తగారు A
   సి) C తండ్రి D డి) D తండ్రి C
31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
   ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
   1. Honey 2. Heart 3. Home
   4. Health 5. Help
   ఎ) Help బి) Home
   సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
   ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
   ఎ) JaNuaRy బి)JANuary
   సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
   ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
   ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



   ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
   ఎ) నవంబరు బి) అక్టోబరు
   సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ
2) సి	8) సి	14) బి
3) బి	9) ఎ	15) సి
4) సి	10) బి	16) బి
5) ఎ	11) ఎ	17) ఎ
6) సి	12) బి	18) సి

19) ఎ	27) సి	35) బి
20) సి	28) ఎ	36) సి
21) బి	29) సి	37) బి
22) బి	30) ఎ	38) డి
23) డి	31) బి	39) సి
24) సి	32) బి	40) ఎ
25) బి	33) సి	41) బి
26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇనX స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇనX ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు : 57

విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసినX 1, జనరల్ మెడిసినX - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసినX 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసినX 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1

వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు

అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు

వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14

వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషనX ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.

సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)

క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai

కోర్సు ఫీజు: రూ.4,50,000

స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు

అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.

వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఆల్ ఇండియా ఆనX లైనX టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న

ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చనX్స అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.

పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై

దరఖాస్తు ఫీజు: రూ.1000

అభ్యర్థులు ఆనX లైనX లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23

దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021

వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ


1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హోల్లీ సి) హాకొబెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిటాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్ ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101.5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) ఆకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపోడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) ఆకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువుల్లో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డెవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబీఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబీఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టీఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబీఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన 'మెరిట్ స్కాలర్‌షిప్స్'నకు ప్రకటన విడుదల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బీఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పీహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in,
www.scholarship.rsks.in



జరిమానా విధిస్తున్న ఎస్ఐ రాజశేఖర్

జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్

పెద్దపంజాణి : వాహన చోదకులు రహదారి నియమాలు విధి పాటించాలని ఎస్ఐ రాజశేఖర్ సూచించారు. శుక్రవారం పలమ నేరు, పుంగనూరు జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రహదారి నియ మాలు పాటించని వాహన దారులకు జరిమానాలు విధించారు. డ్రైవింగ్ లైసెన్సు, సీటు బెల్టు, హెల్మెట్ తప్పక వాడాలన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపంజాణి : లైన్ల మరమ్మతు దృష్ట్యా మండలంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో ఏఈ ఉమాపతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉ ద యం 9 గంటలకు నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మండలంలో విద్యుత్ సరఫ రా ఉండదని తెలిపారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం



నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ గీత

పలమనేరు రూరల్ : మండలంలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని ఎంపీపీ గీత తెలిపారు. మండలంలోని పెంగరగుంట పంచాయతీ మొసళ్ళమడుగులో అంగన్ వాడీ భవన నిర్మాణానికి ఆమె శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. రూ.7 లక్షల వ్యయంతో అంగన్ వాడీ భవనం నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో పీ ఆర్‌ఏఈ, జడ్పీటీసీ శమంతకమణి వెంకట రత్నం, టీడీపీ అధ్యక్షుడు జగదీష్, సర్పంచు కుప్పయ్య, ఎంపీటీసీ సులోచన, టీడీపీ నాయకులు మల్లీశ్వర్ రెడ్డి, రామచంద్ర పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

బైరెడ్డిపల్లె : పరిశుభ్రతతో ఆరోగ్యం సాధ్యమవుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై నెల్లిపట్లలో ప్రజలకు వారు శుక్రవారం అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కాంచి చెల్లాచిన నీటిని తాగాలని, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరం వస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. మురుగు కాలువలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాగరాజు, రమాదేవి, గ్రామ కార్యదర్శి మురగేషన్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల ప్రదర్శన



పలమనేరు : పలమనేరు పట్టణంలోని శుక్రవారం ఎల్ఐసీ ఉద్యోగులు జీవన్ అక్షయ్ పెన్షన్ పాలసీ ఉప సంహరణ గడువు సమీపిస్తున్న సందర్భంగా పట్టణం లోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజన్, ఏవో శ్రీధర్, ఏబీఎం హేమాద్రి ఆధ్వర్యంలో ఉద్యోగులు, డెవలెప్‌మెంట్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం



బైరెడ్డిపల్లెలో ఆలయంలో పూజలు చేస్తున్న ఓంశక్తి భక్తులు

బంగారుపాళ్యం : మండలంలోని మొగిలివారిపల్లె గ్రామంలోని గుండం కైలాసగిరి శ్రీ పార్వతమ్మ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం వైభవంగా నిర్వ హించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. హోమం చేశారు. దాత శివయ్యస్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శక్తి ఆలయ కుంభాభిషేకం

కీరమంద గ్రామంలో మేల్‌మరవత్తూరు సిద్ధుల పీఠం ఆధ్వర్యంలో ఓంశక్తి ఆలయ మహా కుంభాభిషేకాన్ని ఓంశక్తి భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజాభిషేకాలు చేశారు. అన్నదానం చేశారు. మేల్‌మరవత్తూరు ఆదిపరాశక్తి, సిద్ధుల పీఠం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు శక్తి శంకర్‌బాబు, కమిటీ సభ్యులు శక్తి గంగాధరం, శక్తి గిరిజ, శక్తి ఆర్ముగం, ఎంపీటీసీ శ్రీనివాసులు, సర్పంచు లక్ష్మి బైరెడ్డిపల్లె, గ్రామపెద్ద బాబు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె : మండలంలోని ఇళ్లలో లక్ష్మీదేవిని విశేషంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో వ్రతం చేశారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం, శేషాద్రిస్వామి ఆలయం, కోదండరామాలయం, బాటగంగమ్మ ఆలయం, సల్లాపురెమ్మ ఆలయం, వీరభద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు పేరంటాళ్లకు వాయనాలు అందజేశారు.



బంగారుపాళ్యంలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న భక్తులు



బంగారుపాళ్యంలో వ్రతానికి హాజరైన భక్తులు

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : కలెక్టర్



బైరెడ్డిపల్లెలో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న- రహదారి విస్తరణ మార్కింగ్‌పరిశీలన

బైరెడ్డిపల్లె : మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆయన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పనుల్లో మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ అన్నారు. నీరు-ప్రగ తి, గృహ నిర్మాణం, సిమెంటు రోడ్ల నిర్మాణం, పంట సంజీవని, సబ్సిడీ రుణాలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, డ్రిప్ ఇరిగేషన్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై సమీక్షించారు. స్థానిక పెద్ద చెరువులో ఆక్రమణలు తొలగించి కందకాలు ఏర్పా టు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రుణాలు బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని, బైరెడ్డిపల్లెలోని ప్రధాన రహదారి విస్తరణకు సంబంధించి అలైన్ మెంట్ మార్పే విధంగా చూడాలని జడ్పీటీసీ రాధమ్మ కలెక్టర్‌ను కోరారు. అనంతరం కలెక్టర్ బైరెడ్డిపల్లె ప్రధాన రహదారి విస్తరణకు వేసిన మార్కింగ్‌లను పరిశీలించారు. విస్తరణలో దుకాణాలు, ఇళ్లు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని స్థానికులు కలెక్టర్‌ను కోరారు. బేలుపల్లెలో సిమెంటు రోడ్డు, నిర్మాణంలో ఉన్న అంగన్ వాడీ భవనాన్ని పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రంలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్‌ఆదేశించారు. ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనం పూర్తి గావడానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు విన్నవించారు. పిచ్చిగుండ్లపల్లెలో కూడా సీసీ రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా జరగడానికి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విమలమ్మ, జడ్పీటీసీ రాధమ్మ, వివిధ శాఖల అధికారులు, టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వేరుశనగకు ఊరట కలిగిస్తున్న వర్షం



మొలకెత్తిన వేరుశనగ పంట

పలమనేరు : పలమనేరు నియోజకవర్గంలోని పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లె మండలాల్లో గత మూడు రోజులుగా రాత్రివేళల్లో కురుస్తున్న కొద్దిపాటి వర్షం వాడిపోతున్న వేరుశనగకు ఊరట కలిగిస్తోంది. వర్షాభావంతో వాడిపోతున్నా తరుణంలో గత మూడు రోజులుగా కురుస్తున్న కొద్ది పాటి వర్షం వేరుశనగకు ప్రాణం పోసింది. ఈ మూడు మండలాల్లో మూడు రోజులుగా వర్షం కురవడంతో దాదాపు 800 హెక్టార్ల వేరుశనగ పంట పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. దీంతో రైతులు కొంత ఊరట చెందారు.

యువతి అదృశ్యం

బంగారుపాళ్యం :మండల కేంద్రంలోని దళితవాడకు చెందిన నందిని (26) అనే యువతి అదృశ్యమైనట్లు తల్లి మొగిలమ్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దళిత వాడకు చెందిన దేవరాజులు, మొగిలమ్మ దంపతుల పెద్ద కుమార్తె నందిని బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసింది. ఈనెల 2వ తేది బుధవారం సాయంత్రం బజారులోకి వెళ్లి వస్తానని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ మనోహర్ తెలిపారు.

7న డీవైఎఫ్ఐ ధర్నా



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

పలమనేరు: ఈనెల ఏడున ఆర్డీవో కార్యాలయాల వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ నాయకులు అరుణ్, సుబ్బు, లావణ్య, యశస్విని, రామ్మూర్తి కోరారు. ధర్నా పోస్టర్‌ను వారు శుక్రవారం ఇక్కడ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర శాఖల్లో ఖాళీగా ఉన్న 16.5 లక్షల పోస్టులు భర్తీ చేయాలని, టీటీడీలో ఖాళీగా ఉన్న 6700 ఉద్యోగాలు భర్తీ చేయాలనివంటి డిమాండ్ల సాధన కోసమే ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. సీటీయూ నాయకులు ఓబులరాజు, మునిరత్నం, గిరిధర్ గుప్త, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజేంద్ర రెడ్డి

గంగవరం : మండలంలోని మదర్ థెరిసా జూనియర్ కళాశాలలో ఇంటర్, ఐఐటీ, మెడికల్ అకాడమిని స్థాపించామని కళాశాల అకడమిక్ సలహాదారు డాక్టర్ రాజేంద్ర రెడ్డి తెలిపారు. కళాశాలలో ఫ్రెషర్స్‌డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, కళాశాల ఛైర్మన్ సునీల్ కుమార్, ప్రిన్సిపాళ్ల, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న ప్రేమ్ కుమార్, సురేష్ కుమార్

బంగారుపాళ్యం : మండలంలోని కాటప్పగారిపల్లె క్రాస్ సమీపంలో హైవేపై శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని నలగాంపల్లె పంచాయతీ పీడీవో కండ్రిగ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్, సురేష్ కుమార్ చిత్తూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా కాటప్పగారిపల్లె క్రాస్ సమీపంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వీరి మోటారు సైకిల్‌ను ఢీ కొనడంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు క్షతగాత్రులను బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సినిమా గైడ్

పద్మశ్రీ	: ఫిదా
మంజునాథ	: గౌతమ్‌నంద
రంగమహల్	: నక్షత్రం



బెండనకుప్పంలో లక్ష్మీదేవి

లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం..!

- భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం
- విశేష అర్చనలు, అభిషేకాలు
- దేవినామస్మరణతో మార్మోగిన ఆలయాలు



కుప్పంలో పూజలు..పాల్గొన్న చైర్మన్ రవిచంద్రబాబు, సీఎం పీఏ మనోహర్

కుప్పం: క్షీర సముద్ర రాజ తనయాం.. అంటూ మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో చేశారు. కుప్పంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగ మాంబ ఆలయంలో వరలక్ష్మీమాతను కొలువు దీర్చారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బిఎంకే రవిచంద్రబాబు ఆధ్వర్యంలో వరలక్ష్మీ వత్రం చేశారు. ఆలయం తరపున చైర్మన్ బీఎంకే రవిచంద్రబాబు జాకెట్లు, పసుపు, కుంకుమ తోరాలను పూజల్లో పాల్గొన్న మహిళలకు పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు ఎల్ఎల్.ఉదయకుమార్, నాటారు కృష్ణ, వివి.యశ్వంత్ కుమార్, సికె.కృష్ణ, ఎన్ బికె.సురేశ్, దేవరాజు, మంగమ్మ సింగారవేలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో..

కుప్పం రూరల్ /గుడుపల్లె : వరలక్ష్మీ వ్రతం అంగరంగ వైభవంగా కుప్పం ప్రాంతంలోని శుక్రవారం జరుపుకున్నారు. తెల్లవారుజామున అన్నీ ఆలయాల్లో అభిషేకాలు చేశారు. ప్రతి ఇంటింటా వరలక్ష్మీ వ్రతం చేశారు. మండలంలో గుడుపల్లె శ్రీవేంకటేశ్వరస్వామి, గుడివంకలోని శ్రీవళ్ళీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి, కనుమనలపల్లెలోని శ్రీనివాసస్వామి, రాళ్ళగంగమాంబ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి.

శాంతిపురంలో..

శాంతిపురం : మండలంలోని వరలక్ష్మీ వ్రతం భక్తులు జరుపుకున్నారు. లక్ష్మీదేవి ప్రతిమలను ఇళ్ళల్లో ప్రతిష్ఠించి మహిళలు వ్రతాలు చేశారు. అమ్మవారి పూజలకు పిండి వంటలు చేసి పండ్లు పలహారాలతో నైవేద్యం పెట్టారు. ప్రతి ఇంటా వరలక్ష్మీ వ్రతం పూజలు ఘనంగా జరిగాయి. వరలక్ష్మీ వ్రతం ఆలయాల్లో అంగరంగా వైభవంగా జరిగాయి. బెండనకుప్పం లక్ష్మీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి దర్శించుకొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. తెల్లారుజాము నుంచే మహిళలు ఇళ్ళ ముంగిళ్ళను పచ్చని తొరణాలు, రంగవల్లులతో అలంకరించారు.

పేలుళ్లలతో ఉల్లిక్కిపడ్డ వెంకటేపల్లి

ఇళ్ళ పైకప్పులు ధ్వంసం



పేలుళ్ళకు దెబ్బతిన్న ఇంట్టిపైకప్పు- ఇంట్లో పడిన రాతి ముక్కలు

వి.కోట : కృష్ణాపురం పంచాయతీ వెంకటేపల్లిలో హంద్రీ - నీవా కాల్వ పనుల్లో భాగంగా పేల్చిన పేలుళ్లకు గ్రామం ఉల్లిక్కిపడింది. శుక్ర వారం సాయంత్రం కాంట్రాక్టర్లు ముందస్తు ఏలాంటి హెచ్చరికలు లేకుండా కాల్వలో బండరాళ్లు వచ్చిన చోట భారీగా పేలుడు పదార్థాలు పెట్టి పేల్చారు. భారీ విస్ఫోటనానికి పరిసరాలు మొత్తం భారీ శబ్దంతో వణికిపోయారు. ఇళ్ళలో ఉన్న వారందరూ ఏదో భూకంపం వచ్చిందంటూ బయటకు పరుగులు తీశారు. ఈ పేలుడు దాటికి బండరాళ్ల ముక్కలుగా వెంకటేపల్లి వైపు దూసుకువచ్చాయి. పాపిరెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అప్పయ్యరెడ్డి అనే వారి ఇళ్ళ పైకప్పులపై పడ్డాయి. ఈ దాటికి వారి ఇళ్ళ పైకప్పుటు ధ్వంసమై లోనికి రాతిముక్కలు చొచ్చుకు వచ్చాయి. పరిసరాల్లోని పోలాల్లోనూ రాతి ముక్కలు పడటంతో పలువురు రైతులకు చెందిన పంటలూ దెబ్బతిన్నాయి. కాల్వ పనులు చేపడుతున్న గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతూ ప్రజా జీవనానికి ఇబ్బంది కల్గిస్తున్నారని వెంకటేపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికూనా స్పందించాలని కోరుతున్నారు.

బైక్ ఢీకొని యువకుడి మృతి



రవికుమార్ మృతదేహం

శాంతిపురం : కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలోని గుండిశెట్టిపల్లె సమీపంలోని ఎస్ఆర్‌పురం క్రాస్ వద్ద శుక్రవారం జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు... మండలం బిరుదనపల్లె గ్రామానికి చెందిన రవికుమార్ (20) వి.కోట వైపు బయలుదేరారు. మార్గమధ్యంలోని ఎస్ఆర్ పురం క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం రవి కుమార్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో రవికుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సహాయంతో 108 వాహనంలో కుప్పం పీఈఎస్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మేరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈ మేరకు రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సినిమాగైడ్

శ్రీమహాలక్ష్మి	:	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	:	ఫిదా
ఎస్ఆర్ఎం	:	నిన్నుకోరి
మురుగన్	:	మాయామాల్

రౌడీ రాజకీయం పనికిరాదు !

జగన్ దిష్టి బొమ్మ దహనం ● విపక్ష నేత తీరుపై మండిపాటు



వి.కోట, శాంతిపురంలో జగన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న టీడీపీ శ్రేణులు

శాంతిపురం : జగన్ చేస్తున్న రౌడీ రాజకీయం ఎప్పటికీ పనికిరాదని వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, జడ్పీటీసీ శకుంతలశ్రీనివాసులు అన్నారు. శుక్రవారం శాంతిపురంలో జగన్ దిష్టి బొమ్మను మండల టీడీపీ శ్రేణులు దహనం చేశారు. ఎన్టీఆర్ విగ్రహా కూడలిలో టీడీపీ శ్రేణులు జగన్ దిష్ఠిబొమ్మ దహానానికి ఏర్పాట్లు చేస్తుండగా రాళ్ళబూదుగూరు పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చివరికి పోలీసులు కొంత సమయం కేటాయించడంతో రాస్తారోకో చేసి, జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ తాత రాజారెడ్డి అడుగుజాడల్లో జగన్ మోహన్ రెడ్డి పయనిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడును నోటికి వచ్చినట్లు మాట్లాడటం ఆయన రౌడీయిజానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, రెస్కో డైరెక్టర్ విజయకుమార్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి, శ్రీనివాసులు, సర్పంచ్ భాస్కర్, గణేష్, వన్యకులక్షత్రియ అధ్యక్షుడు గోవందరాజులు, ఎంపీటీసీ నాగరాజు, సురేష్, మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, క్యాబేజీ మురళి, రమేష్, కృష్ణప్ప, జయపాల్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై ప్రతిపక్ష నేత జగన్ వ్యాఖ్యలు సమంజసం కాదని మండల టీడీపీ అధ్యక్షులు రంగనాథ్ అన్నారు. ఆయన తీరును నిరసిస్తూ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో టీడీపీ నేతలు జగన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కష్ట, నష్టాలో ఉన్న రాష్ట్రాన్ని సీఎం ఎంతో శ్రమతో అబివృద్ధి పథంలో నడిపిస్తుంటే దానిని చూసి ఓర్వలేని వారు ఆయనను కించపరిస్తే సమించేది లేదన్నారు. గత కాంగ్రెస్ పాలనలో లక్షల కోట్లు అవినీతికి పాల్పడిన నేతలు ఇతరులనూ అదే రీతితో పోల్చిడం సరికాదన్నారు. 16 నెలలు జైలుకెళ్ళి వచ్చిన జగన్ కాబోయో ముక్యమంత్రి తానెనంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అతను నోరు అదుపులో ఉంచుకుని నడుచుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. జగన్ దిష్టిబొమ్మను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు విశ్వనాథ్, కార్యదర్శి సోము, నాయకులు రామకృష్ణప్ప, సుభాన్, రాంబాబు, ధీరజ్, రామూర్తి, బాబు, నారాయణరాజు, రభ్బానీ, కేశవులు, రుహుల్లా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

జూడో పోటీలకు రామకుప్పం గురుకుల విద్యార్థులు



రామకుప్పం గురుకుల పాఠశాల విద్యార్థులు

రామకుప్పం : ఈ నెల 19 నుంచి 21 వరకు విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు స్థానిక ఏపీ సాంఘిక సంక్షేమాన్ని గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీన తిరుపతిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సాయికుమార్, ఉదయ్‌కిరణ్, విక్టర్, షణ్ముగం ప్రతిభ చూసి అర్హత సాధించారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను, పీడీ వెంకటరమణరెడ్డిని ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

రామకుప్పం - విజలాపురం విస్తరణ పనులు ప్రారంభం



రామకుప్పం : రామకుప్పం నుంచి విజలాపురం వరకు రహదారి వెడల్పు పనులకు జడ్పీటీసీ మునస్వామి, టీడీపీ మండలాధ్యక్షు ఆంజనేయరెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. రూ. 1.9 కోట్లతో వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఆర్అండ్‌బీ ఏఈ అమర్‌నాథ్, నేతలు పట్రనారాయణ, రామలింగారెడ్డి, మనోహర్, నందారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కుప్పంలో ట్రాఫిక్ మళ్లింపు

● ప్యాలస్ రోడ్డు విస్తరణ పనులు కారణం



కుప్పం: ప్యాలస్ రోడ్డు విస్తరణ పనులవల్ల ఉత్పన్నమవుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సీఐ రాజశేఖర్ నడుం బిగించారు. ఆయన శుక్రవారంనాడు ప్యాలస్‌రోడ్డు, రామచంద్రారోడ్డు, గంగమ్మ గుడి, హెచ్ పి రోడ్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నేతాజీరోడ్డు తహసిల్దారు కార్యాలయంమీదుగా రామచంద్రరోడ్డునుంచి నేరుగా ప్యాలస్ రోడ్డు కూడలిమీదుగా వెళ్తున్న మార్గాన్ని మూసివేశారు. దానికి ప్రత్యామ్నాయంగా రామంద్రరోడ్డునుంచి శ్రీప్రియ నర్శింగ్ హోమ్, కరూర్ వైశ్యా బ్యాంకులమీదుగా ప్యాలస్ రోడ్డులో కలిసే మార్గాన్ని ఎంపిక చేశారు.

ఎన్టీఆర్ గృహా పత్రాల పంపిణీ



గృహమంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు

శాంతిపురం : మండలంలోని రాళ్ళబూదుగూరు పంచాయతీలో ఎన్టీఆర్ గృహా పథకం ద్వారా 48 మందికి ఇళ్ళు మంజూరు పత్రాలు సర్పంచ్ చెంగారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పత్రాలు అందజేశారు. చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మునిరత్నం, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి, టీడీపీ నేతలు బసవరాజు, మురళి, వాజీద్, టైలర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూల్లో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్‌మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

8న గ్రామీణప్రాంతాల్లో ఉపాధి గ్రామసభలు

చిత్తూరు కలెక్టరేట్: ఉపాధి పథకం ప్రాధాన్యతపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని డ్వామా పీడీ కూర్మనాథ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన డ్వామా కార్యాలయం నుంచి ఏపీడీ, ఏపీవోలతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఈ ఏడాది ఉపాధి పథకం కింద జిల్లాలో లక్షమందికి వందరోజుల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 8న అన్ని పంచాయతీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. కూలీలకు రూ.197 మేర గిట్టుబాటు ధర కల్పిస్తున్న విషయాన్ని వివరించాలనీ, వచ్చే మూడునెలల్లో ఎక్కువ మంది పనులకు వచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. జాబ్‌కార్డులు కలిగిన కూలీల ఆధార్ వివరాలను ఈనెల 14లోగా బ్యాంకు ఖాతాలకు వందశాతం అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఈనెలాఖరులోగా పదివేల పంట సంజీవని కుంటల తవ్వకం, సెప్టెంబరు 30లోగా మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా కూలీల సంఖ్య తగ్గకుండా ఉపాధి సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు.



సెట్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డ్వామా పీడీ కూర్మనాథ్

పీహెచ్‌సీల్లో 21 మంది వైద్యుల నియామకం

చిత్తూరు టౌన్: జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పీహెచ్‌సీ) ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీకి ఇటీవల ప్రకటన వెలువడిన విషయం విదితమే. ఈ మేరకు అందిన దరఖాస్తుల్లో 34 మంది అభ్యర్థులకు వైద్యశాఖ ఉన్నతాధికారులు కాల్‌లెటర్లు పంపారు. వీరందరికీ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి, రుయాసుప్రత్రి మెడికల్ సూపరింటెండెంట్ సిద్ధానాయక్, ఇన్‌చార్జి డీసీహెచ్ఎస్ పాల్‌రవికుమార్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన 21 మంది వైద్యులకు త్వరలో పీహెచ్‌సీల కేటాయింపు జరగనుంది.

నేడు కానిస్టేబుల్ అభ్యర్థులు డీపీవోలో రిపోర్టు చేసుకోవాలి

చిత్తూరు టౌన్: ఏఆర్, సివిల్ కానిస్టేబుళ్లగా ఎంపికైన వారందరూ శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయం(డీపీవో)లో రిపోర్టు చేసుకోవాలని ఎస్పీ రాజశేఖర్‌బాబు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పురుష, మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులు తమ లగేజీతో డీపీవోలో రిపోర్టు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,610
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,730
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.41.10


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	330.10
గరిష్ఠం	408.10
సగటు	377.24

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	32.00
గరిష్ఠం	44.00
రెండో రకం	
కనిష్ఠం	18.00
గరిష్ఠం	30.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	372.00

ఎంపీహెచ్‌డబ్ల్యు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు టౌన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపీహెచ్‌డబ్ల్యు(మహిళలు) కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి తెలిపారు. ఇంటర్ విద్యార్హతతో మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ కోర్సు పూర్తి చేస్తే పీహెచ్‌సీల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన లేదా ప్రైవేటు ఆస్పత్రులలో పనిచేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. జిల్లాలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రి, శ్రీనివాస శిక్షణ సంస్థ, తిరుపతిలో ఎస్వీఆర్ఆర్, పుత్తూరులో సెయింట్‌మేరీస్, తిరుచానూరులో శ్రీనివాసా, చిత్తూరులో శ్రీలక్ష్మీనారాయణ సంస్థల్లో కోర్సు శిక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ 31వతేదీలోపు 17 ఏళ్లు పైబడిన, 30 ఏళ్లలోపున్న వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 21వతేదీ సాయంత్రం 5 గంటలలోపు డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని కోరారు. ఇతర వివరాలకు డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయం లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.చిత్తూరు.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌ను చూడాలని ఆమె సూచించారు.

బోయకొండ ఆలయ బోర్డు సభ్యురాలిగా రాజేశ్వరమ్మ



చౌడేపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు నూతన సభ్యురాలిగా గువ్వల రాజేశ్వరమ్మను నియమితులయ్యారు. శుక్రవారం ప్రభుత్వ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. బోయకొండ ఆలయ పాలకమండలిలో పదిమంది సభ్యులను నియమిస్తూ గత ఏడాది మే 23న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆలయ భూముల ఆక్రమణల్లో ప్రమేయమున్న ఛైర్మన్ గువ్వల రామకృష్ణారెడ్డి నియామకాన్ని రద్దు చేయాలని చౌడేపల్లెకు చెందిన జి.గంగరాజు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఈ ఏడాది ఏప్రిల్ 13న రామకృష్ణారెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఆయన స్థానంలో నూతన సభ్యుడిని నియమించి ఛైర్మన్‌ను ఎన్నుకోవాలని సూచించింది. దీంతో దేవాదాయశాఖ కమిషనర్ ట్రస్ట్‌బోర్డును మార్చుకోవాలని సూచిస్తూ ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 809 ప్రకారం చౌడేపల్లె మండలం తెల్లనీళ్లపల్లెకు చెందిన జి.రాజేశ్వరమ్మను ఆమె భర్త రామకృష్ణారెడ్డి స్థానంలో భర్తీ చేయాలని జీవో జారీ చేసింది. రాజేశ్వరమ్మకు మంత్రి ఎన్.అమరనాథరెడ్డి సమీప బంధువు కావడంతో ఎట్టకేలకూ నియామకం సుగమమైంది. కాగా ఏప్రిల్ నుంచి ఖాళీగా ఉన్న ఆలయ ఛైర్మన్ స్థానం రాజేశ్వరమ్మ కైవసం చేసుకుంటారని ప్రచారం ఊపందుకుంది.

8న ఎంసెట్ బైపీసీ విద్యార్థులకు కౌన్సెలింగ్

తిరుపతి(విద్య): బయో టెక్నాలజీ, ఫార్మా-డి, బి ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి ఎంసెట్ బైపీసీ విద్యార్థులకు తిరుపతిలోని ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 8 నుంచి రెండు రోజుల పాటు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు క్యాంపు కన్వీనర్, ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. బైపీసీ స్ట్రీమ్ కౌన్సెలింగ్‌కు తొలిరోజున మొదటి ర్యాంకు నుంచి 30 వేలు వరకు.. 9వ తేదిన 30,001 నుంచి చివరి ర్యాంకు వరకు ఎంసెట్ బైపీసీ ర్యాంకర్లు హాజరు కావాలన్నారు. బీసీ, ఓసీ అభ్యర్థులు నెట్ బ్యాంకింగ్ ద్వారా రూ.1200, ఎస్సీ, ఎస్టీలైతే రూ.600 చెల్లించి రసీదు తీసుకుని కౌన్సెలింగ్ కేంద్రంలో అందజేయాలన్నారు. ఏపీ ఎంసెట్ ర్యాంకు కార్డు, హాల్‌టికెట్, ఇంటర్ మార్కుల జాబితా, ఇతర సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు పీఆర్వో ఆనందరావును 80086 38821లో సంప్రదించాలని సూచించారు.

సబ్సిడీ రుణాలకు గతేడాది దరఖాస్తులే చాలు

చిత్తూరు రూరల్: గతేడాది సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని బీసీ కార్పొరేషన్ ఈడీ బాబురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో అందిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు గుర్తుచేశారు.

నేటి నుంచి జాతీయ స్థాయి నృత్యోత్సవాలు

తిరుపతి(టీటీడీ): జాతీయ స్థాయి జానపద, శాస్త్రీయ నృత్యోత్సవాలను శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శరత్‌చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీటీడీ సౌజన్యంతో మహతి కళాక్షేత్రంలో ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు రెండ్రోజులపాటు నిరంతరాయంగా సాంస్కృతికకార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రముఖ కళాకారులు ఈ నృత్యోత్సవాల్లో పాల్గొంటారన్నారు.

బాలల హక్కులకు భంగం కల్గించకండి

కార్మికశాఖ అధికారి విద్యాసాగరరావు

తిరుపతి (ఆటోనగర్): బాలల హక్కులకు తల్లిదండ్రులు భంగం కల్గించరాదని కార్మికశాఖ అధికారి విద్యాసాగర్‌రావు వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 14 ఏళ్లలోపు పిల్లలు పాఠశాలల్లో చదువుకో వాలన్నారు. కార్మికశాఖ నిబంధనలకు విరుద్ధంగా బాలలను పనులకు పంపితే వారి తల్లిదండ్రులకు కఠినశిక్షలు అమలుచేసే చట్టాలు ఉన్నాయన్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన పేలుడు దుర్ఘటనలో ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారన్నారు. వారి ప్రాణాలను తిరిగి తీసుకురాగలమా? అని ఆయన ప్రశ్నించారు. బాల్యంలోనే పిల్లల నుంచి ఆదాయం రావాలని ఆశించడం నేరమన్నారు. ఎక్కడైనా 14 ఏళ్లలోపు పిల్లలతో పనులు చేయిస్తుంటే 94925 55214 నెంబరుకు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎగ్జామ్స్

పకడ్బందీగా నిర్వహించాలన్న సబ్‌కలెక్టర్

తిరుపతి నగరం: జిల్లాలో శనివారం నుంచి స్టాఫ్ సెలక్షన్ కమిటీ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తిరుపతి సబ్ కలెక్టర్ నిషాంత్ కుమార్ ఆదేశించారు. తిరుపతిలో శుక్రవారం ఆయన పరీక్షా కేంద్రాల ప్రిన్సిపల్స్‌తో సమావేశమయ్యారు. ఈనెల 5, 6, 8, 12, 16, 24 తేదీల్లో జరగనున్న పరీక్షలకు 18,150 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీనికిగాను రేణిగుంట మండలం కృష్ణాపురంలోని శ్రీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్.. రామచంద్రాపురం మండలంలోని ఎమరాల్డ్ అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ మేనేజ్‌మెంట్ కళాశాల, ఆర్పీఎస్ నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కరకంబాడిలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

రద్దీ తగ్గినా శ్రీవారి సర్వదర్శనం ఆలస్యమా?

- రూ.50 సుదర్శనం టోకెన్ల రద్దుతో అసౌకర్యం
- తిరుచానూరు అమ్మవారి ఆలయంపై టీటీడీ నిర్లక్ష్యం
- డయల్ యువర్ టీటీడీ ఈవోలో భక్తుల ఆవేదన

ఆంధ్రజ్యోతి, తిరుమల: రద్దీ తక్కువగా ఉన్నప్పుడూ శ్రీవారి సర్వదర్శనం ఆలస్యమవుతోంది. రూ.50 సుదర్శన టోకెన్ల రద్దుతో అసౌకర్యంగా ఉంది. తిరుచానూరు అమ్మవారి ఆలయంపై టీటీడీ యంత్రాంగం నిర్లక్షం చూపుతోంది' అని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య భవన్‌లో జరిగిన డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు తమ సూచనలు, ఫిర్యాదులు, సలహాలను ఈవో అనిల్ కుమార్‌సింఘాల్‌కు తెలియజేశారు. తిరుమలలో తెలుగుతోపాటు ఇంగ్లీషు, హిందీ, తమిళం, కన్నడ భాషలతో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పుణెకు చెందిన మయూరి సూచించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగా వృద్ధులకు టోకెన్లు జారీచేయాలని వైజాగ్‌కు చెందిన ఉదయ్‌భాస్కర్ కోరారు. రద్దీ తక్కువగా ఉన్నపుడు కూడా సర్వదర్శనం ఆలస్యమవుతోందని తిరుపతికి చెందిన గిరీషం ఆరోపించారు. ఆన్‌లైన్ కోటాలో ఇద్దరికి పైబడి సేవా టికెట్లు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని అనంతపురానికి చెందిన జగన్మోహన్ విజ్ఞప్తి చేశారు. సబ్సిడీ ద్వారా మైక్‌సెట్‌లు పొందిన ఆలయాలకు మనగుడి కార్యక్రమంలో కంకణాలతో పాటు స్వామివారి సంకీర్తనల సీడీలను పంపిణీ చేయాలని విజయవాడకు చెందిన సిద్ధార్థ సూచించారు. తిరుమలలో కల్యాణ వేదికలో వివాహం చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని ప్రకాశం జిల్లాకు చెందిన వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు ఈవో సమాధానమిచ్చారు. సింగనూర్‌లో కల్యాణమండపం నిర్మించాలని కర్ణాటకకు చెందిన శ్యామ్‌కుమార్ కోరారు. టీటీడీ డైరీలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తాయని నెల్లూరుకు చెందిన ఏడుకొండలు అడిగారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ అభివృద్ధిపై టీటీడీ నిర్లక్ష్యంగా ఉంటోందని హైదరాబాదుకు చెందిన రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కాలినడక మార్గాల్లో పటిష్ఠ తనిఖీలు చేపట్టాలని హైదరాబాదుకు చెందిన వేణుమాధవాచ్చారి సూచించారు. వ్యక్తిగతంగా శ్రీవారిసేవకు అవకాశం కల్పించాలని నిజామాబాద్‌కు చెందిన రవి విజ్ఞప్తి చేశారు. శ్రీవారి పాదాల మండపం వద్ద శుభ్రంగా లేదని తిరుపతికి చెందిన బాలాజీ ఫిర్యాదు చేశారు. రూ.50 సుదర్శనం టోకెన్ల రద్దుతో అసౌకర్యంగా ఉందని మిర్యాలగూడకు చెందిన తులసీరామ్, రాజమండ్రికి దుర్గాదేవి అన్నారు. టీటీడీలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారని తిరుపతికి చెందిన రవితేజ అడిగారు. తలనీలాలు సమర్పించే స్థలంలో క్షురకులు నగదు డిమాండు చేస్తున్నారని కొత్తగూడెంకు చెందిన మురళీకృష్ణ, హైదరాబాదుకు చెందిన సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. టీటీడీ అందించే పంచలోహాల విగ్రహాల ముఖాకృతులు సరిగాలేవని హైదరాబాదుకు చెందిన వెంకటరెడ్డి, యాదయ్య ఈవో దృష్టికి తెచ్చారు. ఉత్తర భారతదేశంలోనూ శ్రీవారి వైభవోత్సవాలు నిర్వహించాలని హైదరాబాదుకు చెందిన శ్రీనివాస్ సూచించారు. బ్రహ్మోత్సవాల్లో రూ.300 టికెట్ల కేటాయింపు ఎందుకు రద్దు చేశారని కడపకు చెందిన చక్రపాణి ప్రశ్నించారు. నాదనీరాజనం వేదిక తరహాలో అఖండ నామ సంకీర్తనను అభివృద్ధి చేయాలని వరంగల్‌కు చెందిన బుచ్చిరెడ్డి సూచించారు.



భక్తులతో మాట్లాడుతున్న ఈవో ఏకే సింఘాల్

ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి

డీఆర్‌డీవో శాస్త్రవేత్త శశిబాలాసింగ్



వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న శశిబాలాసింగ్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలని భారత రక్షణ రంగ పరిశోధనా కేంద్రం (డీఆర్‌డీవో) శాస్త్రవేత్త డాక్టర్ శశిబాలాసింగ్ సూచించారు. న్యూ హారిజన్స్ ఇన్ ఎక్సర్‌సైజ్ అండ్ హెల్త్ అంశంపై ఎస్వీయూ జువాలజీ విభాగం చేపట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించి, ప్రసంగించారు. ఎన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినా.. సంపూర్ణ ఆరోగ్యవంతుడు కాకుంటే వ్యర్థమన్నారు. మన దేశంలో అధిక జనాభాతోపాటు అధిక జబ్బుల సమస్య కూడా ఉందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారుతున్న జీవనశైలి మనిషి అనారోగ్యానికి కారణమని అభిప్రాయపడ్డారు. దీనివల్ల తన సంపాదనలో ఎక్కువ శాతం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికే వెచ్చించాల్సి వస్తోందన్నారు. సరైన జీవన శైలిని అనుసరిస్తే చాలా వరకూ జబ్బులను అధిగమించవచ్చన్నారు. పౌష్టికాహారం, వ్యాయమంపై దృష్టి పెట్టాలన్నారు. నడక మనిషికి శారీరక, మానసికంగా సరళత్వాన్ని చేకూరుస్తుందన్నారు. ప్రకృతికి చేరువ కావడంతోపాటు పండ్లూ కాయగూరలను ఆహారంగా స్వీకరించడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ భాస్కర్, మాజీ వీసీ ప్రొఫెసర్ దామోదరం, ప్రిన్సిపాల్ అబ్బయ్య, జువాలజీ విభాగాధిపతి ఉషారాణి, వర్క్‌షాప్ కో-ఆర్డినేటర్ సత్యవేలురెడ్డి, పలువురు శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం, ఆదాయం

- ప్రకృతి వ్యవసాయ సలహాదారుడు విజయకుమార్
- నారావారిపల్లెలో పంటలపరిశీలన





ప్రకృతి వనరుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు - వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

చంద్రగిరి: ప్రకృతి వ్యవసాయంతో ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రైతులకు ఆదాయం కూడా వస్తుందని ప్రకృతి వ్యవసాయ సలహాదారుడు, రిటైర్డు ఐఏఎస్ విజయ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చంద్రగిరి మండలంలోని నారావారిపల్లెలో ప్రకృతి వ్యవసాయం ద్వారా చేస్తున్న పంటలను పరిశీలించారు. అనంతరం నారావారిపల్లెలోని ప్రకృతి వనరుల కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో అద్భుత ఫలితాలు వస్తున్నాయన్నారు. నారావారిపల్లెలో ప్రకృతి వ్యవసాయానికి రైతుల నుంచి స్పందన బాగుందన్నారు. ఇటీవల కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితుల్లోనూ ప్రకృతి వ్యవసాయం ఆధారంగా పండించిన పంటలు చాలా బాగున్నాయన్నారు. రాయలసీమ జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయం ఆధారంగా పంటలు పండించిన భూముల్లో వెంటనే మరోపంట వేసుకోవడానికి అనువుగా ఉందన్నారు. దీనిపై రైతులకు లఘు చిత్రం ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని గ్రామాల్లోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తిచూపించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కందులవారిపల్లెలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాశం చంద్రకుమార్ నాయుడు, ఏడీఏ జయచంద్ర, ఏవోలు శంకర్ లాల్‌నాయక్, కళ్యాణ్‌బాబు, ఏఈవో మురళీధర్, శంకర్, వెంకటనారాయణ, శ్రీదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోతులు బెడద తప్పించరూ..

నారావారిపల్లె, కందులవారిపల్లె, తదితర ప్రాంతాల్లో పంటలను కోతులు నాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వీటి బెడద తప్పించాలని కోరారు. ఈ విషయాన్ని అటవీ శాఖ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. అలాగే ప్రకృతి వ్యవసాయం చేయడానికి కావాల్సిన జీవామృతం కోసం గ్రామాల్లో పశువులు తక్కువుగా ఉన్నాయని రైతులు తెలిపారు. దీనికి టీటీడీ నుంచి పశువులు తీసుకుని, జీవామృతం తీసుకొనేలా ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పక్కాగా ఏర్పాట్లు

- టీటీడీ ఈవో అనిల్‌కుమార్‌సింఘాల్



మీడియాతో మాట్లాడుతున్న ఏకే సింఘాల్

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నట్లు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం ఆయన జేఈవో శ్రీనివాసరాజుతో కలిసి అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాల్లో వాహన సేవలతో పాటు శ్రీవారి మూలమూర్తిని భక్తులు సంతృప్తికరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అశేషంగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నప్రసాదాలు, బస, లడ్డూ ప్రసాదం అందేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. దివ్యదర్శన భక్తులు తమ టోకెన్లపై కేటాయించిన సమయానికి దర్శనానికి వస్తే నిరీక్షణ లేకుండా స్వామి దర్శనం చేసుకోవచ్చన్నారు. వసతికి సంబంధించి ప్రవేశపెట్టిన నూతన విధానంలో రోజూ 2,500 నుంచి 2,700 గదులను భక్తులకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో భద్రతా విధులు నిర్వహించడానికి 670మంది సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించామన్నారు.

7న చంద్రగ్రహణం

చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం సాయంత్రం 4.30గంటలకు ఆలయం మూసివేస్తామని ఈవో తెలిపారు. గ్రహణం వీడాక మంగళవారం వేకువజామున రెండు గంటలకు మళ్లీ తెరుస్తామన్నారు. అంతేకాకుండా అన్నదాన భవనంలో అన్నప్రసాద వితరణ ఉండదన్నారు. అలాగే ఆరోజున దివ్యదర్శనం టోకెన్లను ఆరు వేలకు కుదించామన్నారు. రూ.300 టికెట్లను రద్దు చేశామన్నారు. వృద్ధులు, వికలాంగులను ఉద యం మాత్రమే అనుమతిస్తామన్నారు. పగ లు జరిగే విశేషపూజ, కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ, ఊంజల్ సేవలను రద్దు చేశామన్నారు.

క్షురకులపై క్రమశిక్షణ చర్యలు


కల్యాణకట్టలో క్షురకులపై భక్తుల నుంచి ఫిర్యాదు ఎక్కువయ్యాయని ఈవో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారులతో విచారణకు ఆదేశించామన్నారు. వారం రోజు ల్లో నివేదిక రాగానే బాధిత క్షురకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

వృద్ధులు, దివ్యాంగులు, ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులకు అదనపు సౌకర్యం

గత నెలలో ప్రారంభించిన వృద్ధులు, దివ్యాంగులు, ఐదేళ్లలోపు తల్లిదండ్రులకు కల్పించిన అదనపు సౌకర్యాన్ని కొనసాగిస్తామన్నారు. ఈనెల 22, 29వ తేదీల్లో వృద్ధులు, దివ్యాంగులకు 4వేల చొప్పున టోకెన్లు జారీచేస్తామన్నారు.ఉదయం 10గంటలకు వెయ్యి, మధ్యాహ్నం రెండు గంటలకు 2వేలు, మూడు గంటలకు వెయ్యి మందికి అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే 23, 30వ తేదీల్లో ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులను ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు రెండు వేల మందిని శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామన్నారు. భక్తులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆన్‌లైన్‌లో 57,804 శ్రీవారి ఆర్జితసేవా టికెట్లు

నవంబరు నెలకు సంబంధించి 57,804 శ్రీవారి ఆర్జితసేవాటికెట్లను శుక్రవారం ఉదయం ఆన్ లైన్ ద్వారా విడుదల చేసినట్లు ఈవో తెలిపారు. వీటిలో 10,049 టికెట్లను ఆన్‌లైన్ డిప్‌ద్వారా కేటాయిస్తామన్నారు. వీటిలో సుప్రభాతం-7,269, తోమాల-120, అర్చన-120, అష్టదళపాదపద్మారాధన-240, నిజపాద దర్శనం-2,300 ఉన్నాయన్నారు. మిగిలినవి సాధారణంగానే బుక్ చేసుకోవచ్చన్నారు. వీటిలో కల్యాణోత్సవం 10,470, ఊంజల్‌సేవ-2,900, ఆర్జితబ్రహ్మోత్సవం-6,235, వసంతోత్సవం-12,470, సహస్రదీపాలంకరణసేవ-13,775, విశేష పూజ-1,500 ఉన్నాయన్నారు.



తిరుచానూరులో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



స్వర్ణరథంపై విహరిస్తున్న అమ్మవారు



వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న టీటీడీ అధికారులు, భక్తులు

- స్వర్ణరథంపై ఊరేగిన అలిమేలు మంగమ్మ
- బంగారు చీరలో దర్శనమిచ్చిన అమ్మవారు
- ఆలయానికి పోటెత్తిన భక్తులు

తిరుచానూరు: పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. అలిమేలు మంగమ్మ చెంత వ్రతం నోచుకుంటే సకల సిరి సంపదలు, దీర్ఘ సుమంగళి, ఆయురారోగ్యం ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. వేకువజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని వ్రతం జరిగే ఆస్థాన మండపానికి వేంచేపు చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, లక్ష్మీ సహస్ర నామార్చన, అష్టోత్తర శతనామావళి నివేదన తదితరాలను ఆలయ వేద పండితులు నిర్వహించారు. రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మొగిలిరేకులు వంటి పుష్పాలతో అమ్మవారిని అర్చకులు ఆరాదించారు. కంకణాన్ని అమ్మవారి కుడి హస్తానికి అలంకరించారు. వెంకటాచల మహత్యం, స్కంధ పురాణంలో సూత మహర్షి వివరించిన వరలక్ష్మీ వ్రతం మహత్యాన్ని అర్చకులు శ్రీనివాసాచార్యులు భక్తులకు తెలియజేశారు. తర్వాత ఐదు రకాల కుడుములు, కారంతో చేసిన ఇడ్లీ, తియ్యటి ఇడ్లీ, లడ్డు, వడ, అప్పం, పోలి వంటి 12 రకాల నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. మహా మంగళ హారతితో వ్రతం ముగిసింది. భక్తులకు పసుపు దారాలు, పసుపు, కుంకుమ, గాజులను పంపిణీ చేశారు. వ్రతం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. మూలవర్లు బంగారు చీరలో దర్శనమివ్వడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. కాగా, సంప్రదాయ ఫలాలు, పుష్పాలతో వ్రత మండపాన్ని టీటీడీ సిబ్బంది సర్వాంగ సుందరంగా అలంకరించారు. క్రిస్టల్స్‌తో కూడిన పిల్లర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్థాన మండపాన్ని అష్టలక్ష్మీ మూర్తులతో, రంగు రంగు పుష్పాలతో అలంకరించారు. సుమారు వెయ్యి మందికి పైగా వ్రతంలో పాల్గొన్నారు.

స్వర్ణ రథంపై ఊరేగిన మహాలక్ష్మి

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం ఆరు గంటలకు పద్మావతి అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో స్వర్ణ రథంపై ఆలయ మాడ వీధుల్లో విహరించారు. అమ్మవారిని వీక్షించడానికి వచ్చిన భక్తుతో తిరుమాడ వీధులు కిక్కిరిశాయి. రథాన్ని లాగడానికి మహిళలు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు, జేఈవో పోలా భాస్కర్ దంపతులు, సీవీఎస్‌వో రవికృష్ణ, తిరుపతి ఎమ్మెల్యే సుగుణ, జిల్లాలోని న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు,వివిధ శాఖల అధికారులతో పాటు ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి, పేష్కార్ రాధాకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా వరలక్ష్మీవ్రతం



లక్ష్మీదేవికి పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా వెలసిన శ్రీప్రసన్న వరదరాజస్వామి ఆలయం ప్రాంగణంలోని కల్యాణ మండపంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వరదరాజస్వామి ఆలయ కల్యాణ మండపంలో లక్ష్మీ దేవి ఉత్సవమూర్తిని ఏర్పాటు చేసి వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో అమ్మవారిని అలంకరింపచేశారు. అనంతరం ఆలయ పురోహితులు అమ్మవారిని వివిధ నామాలతో స్మరిస్తూ పూజలు చేశారు. వరలక్ష్మీవ్రతానికి వందలాది మంది ముత్తైదువులు హాజరై పూజలు చేసుకున్నారు. ఆలయ పురోహితులు వరలక్ష్మీవ్రత ప్రాధాన్యత గురించి భక్తులకు వివరించారు. ఈ వ్రతానికి హాజరైన మహిళా భక్తులకు ముక్కంటి ఆలయం తరపున పూజాసామగ్రి, వాయనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట గురవయ్యానాయుడు, ఈవో భ్రమరాంబ, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమీలమ్మ, కండ్రిగ ఉమ, పీఎం చంద్ర తదితరులు పాల్గొన్నారు.



వరలక్ష్మీదేవి వ్రతానికి హాజరైన భక్తులు

ఓంశక్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: కొత్తపేటలో వెలసిన ఓంశక్తి అమ్మవారికి అడగంజి పురస్కరించుకుని శుక్రవారం భక్తులు పొంగళ్లు పెట్టారు. ఓంశక్తి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. పురవీధుల్లో ఊరేగుతున్న ఓంశక్తిని పలువురు భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ శాసనసభ్యుడు ఎస్సీవీనాయుడు, అంజూరు శ్రీనివాసులు, వీసీ వెంకటయ్య, పాలమంగళం రవి, జయ్యశ్యామ్, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.


పొంగళ్లు తీసుకువెళుతున్న భక్తులు

జగన్ కు ప్రజలే బుద్ధి చెప్పాలి

ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యనాయుడు

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా పాపం లేదంటూ నంద్యాల ఎన్నికల సభలో వ్యాఖ్యానించిన ప్రతిపక్ష నేత జగన్ కు ప్రజలే బుద్ధి చెప్పాలని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యనాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబుకు దేశంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని... రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనను జగన్ తన స్థాయిని మరచి విమర్శించడం బాధాకరమన్నారు. ఎన్నికల సభలో ఫ్యాక్షనిస్టు మాటలు మాట్లాడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రినే అలా మాట్లాడితే... సామాన్య ప్రజలను జగన్ ఎలా మాట్లాడుతాడో అందరూ అవగాహన చేసుకోవచ్చన్నారు. చంద్రబాబుపై కఠిన వ్యాఖ్యలు చేసిన జగన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. అధికారం లేకుండానే జగన్ ఇలా మాట్లాడుతున్నారని.... అధికారంలోకి వస్తే ఇంకా ఎలా చేస్తారో అర్థమవుతోందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ ఆయనను అడ్డం పెట్టుకుని ఎంతోమంది ప్రాణాలు తీయించిన విషయం ప్రజలకు తెలుసన్నారు. ఆ తరహాలోనే జగన్ ప్రస్తుతం కూడా మాట్లాడటం మంచిది కాదన్నారు. ప్రతిపక్ష నేత తన హోదాను గుర్తు పెట్టుకుని మాట్లాడాలని గురవయ్యనాయుడు హితవు పలికారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్చండి

ఏర్పేడు: బడి బయట పిల్లలను బడిలో చేర్చాలని సర్వశిక్షాభియాన్ అధికారిణి గీత అన్నారు. మండలంలోని పల్లంపేట ఎస్టీకాలనీ, ముసలిపేడు, ఏర్పేడు, మోదుగులపాళెం, మర్రిమంత పాఠశాలలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ బడి బయట పిల్లలను బడిలో చేర్చే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకున్నవారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. బాలల హక్కుల చట్టంలో విద్యాహక్కు చట్టం ప్రధానమైందని ఆమె గుర్తు చేశారు. ఉపాధ్యాయుడు వారి పరిధిలోని బడి బయట పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం మండలంలో పనిచేస్తున్న సీఆర్పీలు శిక్షణ ఇచ్చి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. సీఆర్పీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ యువరాజులనాయుడు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.


ముసలిపేడులో పిల్లలతో గీత

ఏడు గంగలకు ప్రత్యేకాలంకారం

శ్రీకాళహస్తి: పట్టణంలోని ముత్యాలమ్మ గుడివీధిలో వెలసిన ఏడుగంగల అమ్మవారికి వరలక్ష్మీవ్రతం పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక అలంకరణ చేశారు. వందలాది మంది భక్తులు అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి పూజలు చేశారు.


ప్రత్యేకాలంకారంలో ఏడుగంగల అమ్మవారు

మానవసేవే - మాధవసేవ

తొట్టంబేడు: అన్నిసేవల్లో మానవ సేవ ఎంతో గొప్పదని పిళ్లారి ఫౌండేషన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం తొట్టంబేడు బాలికల జూనియర్ కళాశాలలో పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశ నుంచే సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే మానవులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లుంటుందని ఆయన అన్నారు. దాతలు సాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతస్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకుడు శ్రీహరి, కొత్తకండ్రిగ సర్పంచ్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మురుగును తొలగించండి

కేవీబీపురం: మండలంలోని మఠం గ్రామంలో మురుగునీటిని తొలగించాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. తమ గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు ఇళ్ల మధ్యనే చేరుతోందని వారు వాపోతున్నారు. దీంతో మురుగు నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలకు నిలయంగా మారి రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తిష్ట వేసిన మురుగును తొలగించాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించండి

శ్రీకాళహస్తి: మండలంలోని ఇనగలూరు వద్ద ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమికి విముక్తి కలిగించాలని సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇనగలూరు వద్ద కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కొంత మంది పెద్దలు తమ చెరలో పెట్టుకున్నారని చెప్పారు. ఈ భూమిని అమ్మకానికి పెడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పేదలకు సెంటు భూమి ఇవ్వడానికి సవాలక్ష నిబంధనలను అధికారులు పెడుతారన్నారు. అయితే పెద్దలు ఆక్రమించుకుంటే మాత్రం ఏమీ తెలియనట్లు వారు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ భూమికి విముక్తి కలిగించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

శ్రీకాళహస్తి తహసీల్దారుగా సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తహసీల్దారుగా సుబ్రహ్మణ్యంను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న రమేష్‌బాబును కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను శ్రీకాళహస్తి తహసీల్దారుగా నియమించారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

ఎస్సీలకు వరం.. భూమి కొనుగోలు పథకం

గుడిపాల: భూమి కొనుగోలు పథకం ఎస్సీలకు వరమని తహసీల్దార్ బెన్నిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఎస్సీలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా అమలు చేస్తున్న భూమి కొనుగోలు పథకానికి అర్హులైన దళితులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అంగన్ వాడీ కార్యకర్తను నియమించండి

కేవీబీపురం: అంగన్ వాడీ కార్యకర్తను నియమించాలని పాతపాళెం గ్రామస్థులు కోరుతున్నారు. మండలంలోని పాతపాళెం గ్రామంలో గత మూడేళ్లగా అంగన్ వాడీ లేని విషయం విదితమే. అయితే కార్యకర్తను నియమించడానికి అధికారులు అదిగో... ఇదిగో అంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇక్కడ ఉన్న ఆయానే అన్ని పనులు చూస్తోంది. అయితే ఆమెకు చదువు రాదు. కేవలం ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని మాత్రమే ఇస్తోంది. అంగన్ వాడీ విద్యార్థులకు చదువు చెప్పే వారే లేరు. తమ గ్రామంలో అంగన్ వాడీని నియమించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


వరండాల్లో కూర్చున్న అంగన్ వాడీ విద్యార్థులు

నేడు ఆస్తుల పంపిణీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండల పరిషత్ కార్యాలయంలో ఆస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం జరుగుతుందని ఎంపీడీవో నరసింహమూర్తి తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి లబ్ధిదారులు ఎమ్మెల్యే ఆదిత్య చేతులమీదుగా రుణపత్ర మంజూరు పత్రాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఏ పీడీ కూర్మానంద్, తిరుపతి సబ్‌కలెక్టరు నిశాంత్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా మండల సర్వసభ్య సమావేశం కూడా ఆస్తుల పంపిణీ అనంతరం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి కూడా ఎమ్మెల్యే హాజరవుతారని చెప్పారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల మండల స్థాయి అధికారులు, బీఎన్ కండ్రిగ, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

కారును ఢీకొన్న ట్రాక్టరు

● ముగ్గురికి తీవ్ర గాయాలు

తొట్టంబేడు: మండలంలోని పొయ్య సమీపంలో శుక్రవారం రాత్రి పూతలపటు - నాయుడుపేట జాతీయ రహదారిపై కారును ట్రాక్టరు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. తొట్టంబేడు పోలీసుల కథనం మేరకు నెల్లూరు నగరం శెట్టిగుంట రోడ్డు, జయప్రకాష్‌రోడ్డుకు చెందిన వేమూరి జయమ్మ(62), దీపక్(25), శేషమ్మ(70), మరో వ్యక్తి కారులో నెల్లూరు నుంచి తిరుపతికి వస్తున్నారు. ఈ క్రమంలో పొయ్య సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును ఇసుక ట్రాక్టరు ఢీకొంది. దీంతో జయమ్మ, దీపక్, శేషమ్మ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు స్పందించి వీరిని చికిత్స నిమిత్తం 108 సాయంతో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు తిరుపతికి తరలించారు. తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్ స్పైర్ ఉపకార వేతనాలకు ఎంజీఎం విద్యార్థులు ఎంపిక


శరణ్య, భార్గవి, అర్షియా, చాందిని, అనిత, వర్ష

శ్రీకాళహస్తి: ఎంజీఎం జూనియర్ కళాశాలలో గత యేడాది ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న ఆరుగురు విద్యార్థినులు కేంద్రప్రభుత్వం ఇచ్చే ఇన్ స్పైర్ ఉపకార వేతనాలు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్ శుక్రవారం చెప్పారు. తమ కళాశాలలో చదివిన అనిత, వర్ష, శరణ్య, చాందిని, భార్గవి, అర్షియా అనే విద్యార్థినులు గత విద్యాసంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఈ విద్యార్థినుల ప్రతిభ గుర్తించిన కేంద్ర ఉన్నత విద్యాశాఖ వారు ఇన్ స్పైర్ ఉపకార వేతనాలకు వీరిని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ఉపకార వేతనం కింద ఒక్కొక్క విద్యార్థినికి ఏడాదికి రూ.80వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఐదేళ్ల పాటు ఉపకార వేతనం వీరికి అందజేస్తామన్నారు. తమ విద్యార్థినులు కేంద్రప్రభుత్వం ఇచ్చే ఇన్ స్పైర్ ఉపకార వేతనానికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మయూర్ చెప్పారు. ఎంపికైన విద్యార్థినులను ఆయన అభినందించారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	ఫిదా
బలరాం	గౌతమ్‌నందా
శ్రీనివాస	దర్శకుడు
విజయలక్ష్మి	నక్షత్రం
ఆర్.ఆర్	మాయామాల్
రామచంద్ర	దువ్వాడ జగన్నాథం

రైతుల సౌకర్యార్థమే ఏటీఎంలు: అమాస

ఐరాల: రైతుల సౌకర్యార్థమే డీసీసీబీ ఆధ్వర్యంలో ఏటీఎంలను ప్రారంభించినట్లు ఆ బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పాటూరుసంతగేటులో శుక్రవారం ఆయన ఏటీఎంను ప్రారంభించారు. . రైతులు తమ అవసరాలకు సులభంగా నగదు తీసుకునేందుకు ఏటీఎంలు ఉపయోగపడతాయని చెప్పారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

ములకలచెరువు: ముంబై-చెన్నై జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ కోసం పోలీసులు చేపట్టిన చర్యలు కొనసాగుతున్నాయి. సీఐ రుషికేశవ, ఎస్ఐ ఈశ్వరయ్యలు, శుక్రవారం బురకాయలకోటలో ఆక్రమణలను, చెట్ల కొమ్మలను తొలగించి రోడ్డు వెడల్పు అయ్యేలా చేశారు. కొందరు దుకాణదారులు ముందు వేసుకున్న రేకులు, బండలను జేసీబీ సాయంతో తొలగించారు. జాతీయ రహదారి కనిపించకుండా విస్తరించిన చెట్ల కొమ్మలను తొలగించారు.



వైభవంగా వరలక్ష్మీ వ్రతం



వాల్మీకిపురం సత్యసాయి సేవా మందిరంలో ...

వాల్మీకిపురం: వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీసత్యసాయి సేవా మందిరంలోని ధనలక్ష్మీ అమ్మవారిని విశేషంగా అలంక రించి సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు నిర్వహించారు. అలాగే శ్రీలక్ష్మీకామేశ్వరస్వామి ఆలయంలోని గౌరీదేవిని ప్రత్యేకంగా అలంకరించి సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో...

గుర్రంకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతం వేడుకలు మహిళలు ఘనంగా చేశారు. ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గుర్రంకొండ, తరిగొండ గ్రామాల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తమ సౌభాగ్యం ఎల్లవేళలా బాగుండాలని అమ్మవారికి పూజలుచేశారు.



గుర్రంకొండలో అమ్మవారికి అలంకరణ

ములకలచెరువులో...

ములకలచెరువు మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లలో అమ్మవారిని పూజించారు. అలాగే పలు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. ఈకార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో...

పెద్దతిప్పసముద్రం మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇళ్లల్లో లక్ష్మీదేవి ప్రతిమలు కొలువు దీర్చి కాయలు, పళ్లు, ఆభరణాలు, నగదుల, పుష్పాలను సమకూర్చి ప్రత్యేక పూజలు చేశారు. తమ కుటుంబాలను అష్టఐశ్వర్యాలతో కాపాడాలని వేడుకున్నారు.

తంబళ్లపల్లెలో...

తంబళ్లపల్లె మండలంలోని పలు దేవాలయాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శేషసాయిబాబా ఆలయం, రామాలయం, శివాలయం, కోసువారిపల్లె శివాలయం, ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయాల్లో భక్తులు ఉపవాసాలతో ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కురబలకోటలో...

కురబలకోట: మండలంలో పలుచోట్ల వరలక్ష్మీ వ్రత వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగళ్లు, కురబలకోట, ముదివేడు తదితర చోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పలువురు స్వగృహాల్లోనే పూజలు నిర్వహించారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, పట్టణంలోని రెడ్డెప్పనాయుడు కాలనీల వద్ద వరలక్ష్మీ వ్రత వేడుకలను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



మిట్స్‌కాలేజీలో పూజలు చేస్తున్న కరస్పాండెంట్ విజయభాస్కర చౌదరి



ములకలచెరువులో...

మినీ బస్సు ఢీకొని వృద్ధుడి మృతి



మృతి చెందిన వృద్ధుడు

ములకలచెరువు: ముంబై-చెన్నై జాతీయ రహదారిలో ఓ వృద్ధుడిని మినీ బస్సు ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... ములకలచెరువు పంచాయతీ చికిటివారిపల్లెకు చెందిన పూజారి వేమన్న(70) గురువారం సాయంత్రం సొంత పనుల నిమిత్తం బురకాయలకోటకు వచ్చాడు. జడ్పీ హైస్కూల్ సమీపంలో రోడ్డు దాటుతున్న వృద్ధుడిని మదనపల్లె నుంచి కదిరివైపు వెళ్తున్న మినీ ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడడంతో 108లో చికిత్సల నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సల కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తర లించారు. అక్కడ చికిత్స పొందుతున్న వృద్ధుడు శుక్రవారం ఉదయం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

తహసీల్దార్ నరసింహులునాయుడు

సేవలు మరవలేనివి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బి.కొత్తకోట: స్థానిక తహసీల్దార్ నరసింహులునాయుడు సేవలు మరవలేనివని పలువురు పేర్కొన్నారు. బి.కొత్తకోట నుంచి రేణిగుంట తహసీల్దార్‌గా బదిలీ అయిన నరసింహులునాయుడును శుక్రవారం రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అనతికాలంలో తహసీల్దార్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. మండల ప్రజల సహకారం మరవలేనిదని తహసీల్దార్ నరసింహులునాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంచి రెడ్డెప్పరెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు నారాయణస్వామిరెడ్డి, వీఆర్వోలు, వీఆర్ఏలు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సప్తగిరి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ మాణిక్యంశెట్టి

పెద్దమండ్యం: స్వయం సహాయక సంఘాల మహిళలందరూ ఆర్థికాభివృద్ధి సాధించాలని సప్తగిరి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ మాణిక్యంశెట్టి పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం స్వయం సహాయక సంఘాల రుణ వితరణ సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో రుణపరిమితి రూ.5లక్షల నుంచి రూ.5.50లక్షల వరకు పెంచినట్లు చెప్పారు. వెలుగు సంఘాల పొదుపు నెలకు రూ.100 నుంచి రూ.200లకు పెంచుకోవాలన్నారు. సంఘాలలో రూ.2లక్షలు పొదుపు ఉంటే సంఘాల పరిస్థితి బట్టి రూ.7.50లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. రుణాలు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధితో పాటు ఆదాయం పెంచుకుని ఆస్తులు సంపాదించుకోవాలన్నారు. చెల్లింపుల్లో జాప్యం చేస్తున్న సంఘాల వివరాలను రెండునెలల్లో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం రూ.80లక్షల చెక్కులను వెలుగు సంఘాల మహిళలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎం మాణిక్యంశెట్టితో పాటు ఏపీఎం సాంబశివ, పెద్దమండ్యం, వెలిగల్లు గ్రామీణ బ్యాంకు మేనేజర్లు కృష్ణమోహన్, గంగరాజు, సీసీలు ప్రకాష్, తిప్పేస్వామి, నరసింహులు, బాబావల్లి, సంఘమిత్రలు, గ్రామ సమాఖ్య లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ మాణిక్యంశెట్టి

నేడు ఆస్తుల పంపిణీ

ములకలచెరువు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నెలవారీ ఆస్తుల పంపిణీ ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజగోపాల్ తెలిపారు. మండలంలో రూ.2,04,26,000 పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఎస్సీలకు నవోదయ పథకం కింద రూ.10లక్షలు రుణాలు, ఐదు మసీదులకు రూ.75వేలు, 120 వెలుగు సంఘాల గ్రూపులకు రూ.20.20లక్షలు బ్యాంకు లింకేజి రుణం, చంద్రన్న బీమా కింద ఐదు కుటుంబాలకు రూ.5.48లక్షలు, ఊరూరా పశుగ్రాస క్షేత్రాల కింద గడ్డి సాగుకు ప్రోత్సాహకం కింద 20మంది పాడి రైతులకు రూ.11లక్షలు, 27 వెలుగు సంఘాలకు రూ.1.16కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి కింద 24 సంఘాలకు రూ.25.85లక్షలు, ఉపాధి హామీ పథకం కింద 623 గ్రూపులకు రూ.1.91లక్షలతో ప్రథమ చికిత్స కిట్లు, పనులు చేసే ప్రాంతాల్లో నీడ కోసం 552 గ్రూపులకు రూ.3లక్షలతో పట్టలు, ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న 2536మంది విద్యార్థులకు రూ.10.14లక్షల ఖర్చుతో యూనీఫాంను పంపిణీ చేస్తామని చెప్పారు.

గురుకుల పాఠశాలలో వసతులు కల్పిస్తాం

వాల్మీకిపురం: పట్టణంలోని ఉర్దూ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో దాతల సహకారంతో అన్ని వసతులు కల్పించనున్నట్లు సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్ఐ వెంకటేష్‌లు తెలిపారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో సిబ్బంది, విద్యార్థులతో కలసి పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే జేసీబీ యంత్రంతో పాఠశాల ప్రాంగణాన్ని దగ్గరుండి చదును చేయించారు. త్వరలో పిల్లలకు అవసరమైన ఆటస్థలం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాల ఆవరణంలో మొక్కలను విరివిగా నాటి ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణం కల్పిస్తామన్నారు.



ఎక్స్‌కవేటర్‌తో చదును చేస్తున్న దృశ్యం

నీటి బిల్లులు చెల్లించాలని వినతి

తంబళ్లపల్లె: ఏడాది క్రితం రెయిన్‌గన్‌ల కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామని ఆ బిల్లులు చెల్లించాలని అధికారులను ట్యాంకర్ల యజమానులు డిమాండ్ చేశారు. శివకుమార్ రూ.6వేలు, శేఖర్‌రెడ్డి రూ.14వేలు, మల్లికార్జున రూ.8,500, నాగసుబ్బారెడ్డి రూ.3వేలు, వెంకటేష్ రూ.12వేలు, బాలకృష్ణారెడ్డి రూ.30వేలు బిల్లులు చెల్లించాలని అధికారులను కోరారు. ఏడాది గడుస్తున్నా ట్యాంకర్లకు బిల్లు చేయడానికి అధికారులు ఒకరిపై ఒకరు వేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

బి.కొత్తకోట: నియోజవకర్గ ఎమ్మెల్యే శంకర్ శనివారం మండలంలో పర్యటించనున్నట్లు స్థానిక ఎంపీడీవో ధనలక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో వివిధ పథకాల కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.

ఈటీపీ ప్లాంటు ప్రారంభం వాయిదా

నగరి: నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడలో ఈటీపీ ప్లాంటు ప్రారంభం వాయిదా పడింది. రూ.14 కోట్లతో నిర్మించిన ఈటీపీ ప్లాంటు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల5న ప్రారంభించే విధంగా వారం రోజుల క్రితం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నివారించారు. గత ఐదు రోజుల క్రితం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కూడా చర్చించారు. కలెక్టర్ పర్యటన వాయిదా పడడంతో ప్రారంభం ఆలస్యం కానుంది.



దారుణం

- ఉద్యోగాల పేరుతో మోసం
- స్నేహితుడినీ చంపేశాడు
- ఆలస్యంగా వెలుగులోకి..
- పోలీసుల అదుపులో నిందితులు?



నిందితుడు అరుణ్

తిరుపతి (నేరవిభాగం): ఉద్యోగాల పేరుతో మోసం చేయడమే కాకుండా, ఓ స్నేహితుడిని కూడా ఆ ఊబిలో దించాడు. చివరకు ఆ స్నేహితుడినే చంపేసిన దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. పుత్తూరు ఆర్డీఎం థియేటర్ సమీపంలో నివాసం ఉంటున్న సుబ్రహ్మణ్యం, భారతి దంపతుల కుమారుడు దిలీప్(26), పులిచెర్ల మండలం కమ్మపల్లెకు చెందిన లక్ష్మీపతినాయుడు కుమారుడు అరుణ్ స్నేహితులు. ఇద్దరూ తిరుపతిలో ఉంటూ.. జాబ్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయాలని అనుకున్నారు. నిరుద్యోగులను తీసుకొస్తే వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని దిలీప్‌ను అరుణ్ నమ్మించాడు. ఇందు కోసం ఒక్కో నిరుద్యోగి నుంచి రూ.2లక్షలకుపైగా వసూలు చేశాడు. రోజులు గడుస్తు న్నా.. ఎవరికీ అరుణ్ ఉద్యోగాలు ఇప్పించలేదు. ఈ విషయమై అరుణ్‌ను దిలీప్ నిలదీయడంతో ఇద్దరి మధ్యా మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో దిలీప్‌ను చంపేయాలని అరుణ్ నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం జీవకోనకు చెందిన తన స్నేహితులు భాను, నవీన్ సాయం కోరాడు. పథకం ప్రకారం మాట్లాడుకుందాం రమ్మంటూ దిలీప్‌ను పిలిచారు. దిలీప్ రాగానే అందరూ కలిసి అరుణ్ ఇటీవల కొన్న కారులో నెల్లూరు జిల్లాలోని పెంచలకోనవైపు బయల్దేరారు. మార్గమధ్యంలో దిలీప్ కాళ్లు, చేతులు కట్టి నోటికి ప్లాస్టర్ అంటించి డిక్కీలో పడేశారు. కొంతదూరం వెళ్లేసరికి ఊపిరాడక దిలీప్ మృతిచెందాడు. ఆ తర్వాత తిరుపతికి వచ్చి.. చెన్నై మార్గంవైపు వెళ్లారు. అరక్కోణం వద్ద ముళ్లపొదల్లో మృతదేహాన్ని పడేసి, తిరిగి తిరుపతికి వచ్చేశారు. దిలీప్ నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ రాకపోవడంతో తల్లిదండ్రులు తిరుపతిలో వాకబు చేశారు. అరుణ్‌ను కూడా అడిగారు. ఆచూకీ తెలియక పోవడంతో గతనెల 20న తిరుపతి ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరుణ్ వ్యవహారశైలిపై అనుమానం రావడంతో అతడిని విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అలాగే అరక్కోణంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని అక్కడి పోలీసులు దిలీప్ తల్లిదండ్రులకు చూపించి ధ్రువీకరించుకున్నారు. ప్రస్తుతం ముగ్గురు నిందితులు అదుపులో ఉన్నట్లు సమాచారం.

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించరూ!

విజయపురం: మండలంలోని ఇళ్ళత్తూరులోని అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించండీ అంటూ చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. భవన నిర్మాణం పూర్తై రెండు సంవత్సరాలు కావస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదంటున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతోందని తమ పిల్లలు చెట్లకింద, పాడుపడిన భవనాల్లో ఉండాల్సిందేనా అంటూ చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

ఆకట్టుకున్న ఉత్తర గోగ్రహణం





ఉత్తర గోగ్రహణం ఘట్టం సందర్భంగా నాగలాపురం పడమటి దళితవాడలో ఆవుల మళ్లింపు

నాగలాపురం: మండల కేంద్రం నాగలాపురంలోని ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి ఆలయ తిరునాళలో భాగంగా శుక్రవారం ఉత్తర గోగ్రహ ఘట్టం ఆకట్టుకుంది. సాయంత్రం పడమటి దళితవాడలో వేదనారాయణ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్తర గోగ్రహణ జరిగింది. ఆవుల మళ్లింపు కార్యక్రమానికి అర్జున విషధారిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ ఆవుల మళ్లింపు కార్యక్రమం ఆకట్టుకుంది. తదనంతరం ద్రౌపది సమేత ధర్మరాజులు స్వామిని సుందరంగా ముస్తాబు చేసి మంగళ, కేరళ వాయిద్యాలు, కోలాటాల నడుమ పట్టణంలో ఊరేగించారు. బలిజ సేవా సంఘం తరపున అన్నదానం జరిగింది.

పిచ్చాటూరు: మండల కేంద్రం పిచ్చాటూరులో ద్రౌపదీ సమేత ధర్మరాజులు ఆలయ వార్షిక ఉత్సవాల్లో శుక్రవారం మహిళా భక్తులు పాలకుండలతో మేళతాళాల నడుమ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. అనంతరం శాస్త్రోక్తంగా వేదపండితులు వివిధ రకాల అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు. అనంతరం అర్జున తపస్సు ఘట్టం అలరించింది. అర్జున వేషధారి తపస్సు మానును అధిరోహిస్తూ వెదజల్లిన పూలు, పండ్లు, నిమ్మకాయలు అందుకోవడం కోసం మహిళలు, యువకులు పోటీపడ్డారు. అనంతరం ఉత్తర గోగ్రహణం ఘట్టంలో భాగంగా ఆవుల మందను అర్జున వేషధారి తరిమారు. పగలు హరికథ, రాత్రి వీధినాటకం జరిగాయి. శుక్రవారం రాత్రి అమ్మవారిని పట్టణంలో ఊరేగించారు.



పిచ్చాటూరులో అమ్మవారికి పూజలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం







నగరి ఓంశక్తి ఆలయం వద్ద మహిళా భక్తులు - కేఆర్‌పాళెంలో వరలక్ష్మి వ్రతం - నాగలాపురం ఆలయంలో రవికె గుడ్డల పంపిణీ

నగరి: వరలక్ష్మివ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నగరి పట్టణంలోని దేశమ్మ దేవాలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, హోమం నిర్వహించారు. ఆలయ ఈవో మునికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శివాలయం, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో కూడా వరలక్ష్మివ్రతం ఘనంగా నిర్వహించారు. ఆడి నెల శుక్రవారాన్ని పురస్కరించుకుని నగరి పట్టణంలోని సుమారు 600 మంది మహిళలు గంజి కుండలతో ఊరేగింపుగా ఓంశక్తి ఆలయానికి చేరుకుని సమర్పించారు. అలాగే మండలంలోని నెత్తంకండ్రిగ మారుతిహిల్స్‌లో వేంబళగి అమ్మన్ ఆలయానికి కూడా మహిళలచే పాలకుండల ఊరేగింపుతో వచ్చి సమర్పించారు.

పిచ్చాటూరు: మండలంలోని పలు దేవాలయాలతో పాటు ప్రతి ఇంట వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కీళపూడి జలకంఠేశ్వర ఆలయం, రామగిరి వాలీశ్వర ఆలయాల్లో కూడా సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. వ్రతం అనంతరం మహిళలకు పూలు, పసుపు, కుంకుమ, రవికె గుడ్డలను పంపిణీ చేశారు. రెప్పాలపట్టు అటవీ మార్గంలో ఉన్న అంకాళపరమేశ్వరి విగ్రహానికి వాహనచోదకులు పూజలు చేశారు.

నింద్ర: నింద్ర మండలంలోని కేఆర్‌పాళెం గీతాశ్రమంలో పుండరీక వరదానందస్వామి పర్యవేక్షణలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం కుంకుమార్చన, అభిషేకం మధ్యాహ్నం వరలక్ష్మి వ్రతం, అన్నదానం, సాయంత్రం సహస్రనామార్చన, సత్యనారాయణ వ్రతం, రాత్రి అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు.

విజయపురం: మండలంలోని పన్నూరు పడవేటమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మివ్రతాన్ని పురస్కరించుకుని ఆలపాకం, జగన్నాథపురం, విజయపురం, కోసలనగరం, పాతార్కాడు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.

నాగలాపురం: మండల కేంద్రం నాగలాపురంలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేదనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో నిత్య పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు నాగరాజ భట్టాచార్యులు, దేవరాజ భట్టాచార్యులు ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సందర్భంగా టీటీడీ నుంచి అందిన 1500 రవికె గుడ్డలను మహిళా భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం వేదవల్లి తాయార్ల మండలపంలో అమ్మవారిని సుందరంగా ముస్తాబు చేసి ఆస్థానం నిర్వహించారు. ఆస్థానం అనంతరం అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను డిప్యూటీ ఈవో మునిలక్ష్మి, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ శర్మ, ఇన్‌స్పెక్టర్ నందకుమార్, షరాబ్ ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



గంజి కుండలతో మహిళల ఊరేగింపు

జగన్ వ్యవహారం రాష్ట్రానికే అవమానం

టీడీపీ నాయకులు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నగరి: పదవీ వ్యామోహంతో అర్హత లేని ప్రతిపక్ష నాయకుడు, వైసీపీ అధినేత జగన్ ఓ వీధి రౌడీలా వ్యవహరించడం రాష్ట్రానికే అవమానకరమని నగరిలో టీడీపీ నాయకులు అన్నారు. శుక్రవారం నగరి పట్టణంలోని కస్తూరి మహల్ కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాకారాజ, ఎంపీపీ మీర మాట్లాడుతూ పదేళ్ళ పాటు సీఎంగా, ప్రతిపక్ష నాయకుడిగా, విభజన అనంతరం సీఎంగా రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబుపై నంద్యాల బహిరంగ సభలో జగన్ మాట్లాడిన తీరు ఆయన అహంభావానికి నిదర్శనమన్నారు. కనీసం తండ్రి వైఎస్ మృతదేహం కూడా దొరక్కపోయినా సీఎం పదవి కోసం జగన్ ఏ విధంగా ఆరాటపడ్డాడో అందరికీ తెలిసిందేనన్నారు. జగన్‌కు జైలు జీవితం తప్పదన్నారు. 2019 ఎన్నికల్లోనే కాదు నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీకి ఓటమి తప్పదన్నారు. మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు బి.డి.భాస్కర్, కార్యదర్శి గుణశేఖర్, రమేష్, బాబురెడ్డి, బాలాజీ, వాసు, అల్లిముత్తు, ఖాదర్, కుప్పస్వామి, మాణిక్య వాసన్, శ్రీనివాసులు, శేఖర్, చంద్ర, రమేష్, శ్రీనివాసన్, చిట్టి, ఆర్ముగం, చెంగయ్య పాల్గొన్నారు. వైసీపీ అధినేత జగన్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలంటూ శుక్రవారం పుత్తూరు డీఎస్పీ నాగభూషణరావుకు టీడీపీ నాయకులు ఆనం శ్రీహరి, దూర్వాసులు నాయుడు, ఆర్.చలపతి ఫిర్యాదు చేశారు.

నింద్ర: ప్రతిపక్ష నేత, వైసీపీ నాయకుడు జగన్ రాష్ట్ర సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వాసు హితవు పలికారు. గురువారం నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో సీఎంను కాల్చి చంపాలని పిలుపునివ్వడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమని అలాంటి వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఏదీ ఏమైనా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ పార్టీ అఖండ మెజారిటీతో గెలవనుందని, దాన్ని చూసి ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ వసంతమ్మ, జడ్పీటీసీ మాలతి, సహకార సంఘ అధ్యక్షుడు వెంకటేశులునాయుడు, నాయకులు రవినాయుడు, ధనంజయలునాయుడు, రవికుమార్, జగన్, లోకేష్, వడివేలురెడ్డి, తోజేష్ పాల్గొన్నారు.



డీఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

జగన్‌వి అహంకార పూరిత మాటలు

మదనపల్లె రూరల్: వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అహంకార పూరిత మాటలు మానుకోవాలని పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర కార్యదర్శి పోతబోలు సర్పంచ్ పఠాన్ ఖాదర్‌ఖాన్ పేర్కొన్నారు.

స్థానిక మండల పార్టీ టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల సభలో మాట్లాడిన జగన్ ..ఫాక్షనిస్టులు లాగా మాట్లాడటం తగదన్నారు. హత్యారాజకీయాలను ప్రోత్సహించింది..ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ మైనారిటీ అధ్యక్షుడు దాదు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం




రాజరాజేశ్వరిదేవికి ప్రత్యేక అలంకారం.. దర్శించుకుంటున్న మహిళలు

మదనపల్లె రూరల్: శ్రావణశుక్రవారం సందర్భంగా మదనపల్లె-సీటీఎం రోడ్డులోని శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఉదయానే పెద్దసంఖ్యలో మహిళలు రాహుకాలం పూజల్లో పాల్గొని అమ్మవారికి నిమ్మకాయల్లో దీపాలు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తామరపూవులో అమ్మవారు కూర్చొన్నట్లు అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం మహిళలు ముగ్గురు చొప్పున ముత్తైదువులను ఇళ్లకు పిలిచి పసుపు, కుంకుమ పెట్టి వాయినాలు ఇచ్చారు. పట్టణంలోని రెడ్డెప్పనాయుడుకాలనీ వద్ద మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. సారప్రదాయబద్ధంగా పండితులు వరలక్ష్మీవ్రతం విశిష్టతను వివరించారు. అలాగే కోటవీధిలోని సాయిబాబా ఆలయంలో వరలక్ష్మీవ్రతం నిర్వహించారు.

తమ్ముడిపై అన్నల దాడి



గాయపడిన లక్ష్మిరెడ్డి

మదనపల్లె అర్బన్: పొలం వద్ద జరిగిన భూవివాదంలో ఓ తమ్ముడిపై అన్నలు కర్రలతో దాడిచేసి గాయపరిచారు. మదనపల్లె మండలం పెంచుపాడు గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డి(40) తండ్రి ఉమ్మడి ఆస్తిలో తన భాగానికి వచ్చిన ఐదెకరాల పొలంలో ఓ బోరు వేసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అయితే ఆ పొలంలో తమకూ భాగం ఉందంటూ పెద్దన్న వెంకట నారాయణరెడ్డి, రెండోఅన్న ప్రభాకర్‌రెడ్డిలు కొద్దిరోజులుగా లక్ష్మిరెడ్డితో గొడవపడుతున్నారు. ఇదిలావుండగా గురువారం రాత్రి వీరిద్దరూ పొలం వద్ద స్టార్టర్‌పెట్టెలోని ఫ్యూజుక్యారీలను ధ్వంసం చేసి, మోటారు కేబుల్ వైరును కత్తిరించి బోరు రంధ్రంలోకి దిగేస్తుండటంతో లక్ష్మిరెడ్డి అడ్డుకున్నారు. దీంతో వీరిమధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆవేశానికి గురైన అన్నలు కర్రలతో తమ్ముడిపై దాడిచేసి గాయపరిచారు. కుటుంబీకులు ఇతన్ని చికిత్స నిమిత్తం 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 98మంది ఎంపిక



క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైన విద్యార్థులు

కురబలకోట: మండలంలోని అంగళ్లు సమీపంలోని గోల్డెన్ వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 98మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైన కరెస్పాండెంట్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు. కళాశాలలో బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన బ్లూఓషియన్ ద వెస్పా, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, ఫ్లిప్‌కార్ట్‌లకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఇంజనీరింగ్, ఎంబీఏ, డిప్లొమా ఫైనలియర్‌కు చెందిన విద్యార్థులకు రాతపరీక్ష, హెచ్ ఆర్, గ్రూప్‌డిస్కషన్ తదితర రౌండ్లను నిర్వహించి ప్రతిభ కనబరిచిన 98మంది విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారికి కంపెనీ ప్రతినిధులు నియామక ధ్రువపత్రాలు అందజేశారు.

సినిమా గైడ్
మదనపల్లె

ఏఎస్‌ఆర్	గౌతమ్‌నంద
ఎంఎస్‌ఆర్	నాకు నేనే
సిద్ధార్థ	శమంతకమణి
మినీసిద్ధార్థ	డాక్టర్ చక్రవర్తి
శ్రీకృష్ణ	నిన్ను కోరి
సాయిచిత్ర	గౌతమ్‌నంద
రవి	డీజే దువ్వాడ జగన్నాథమ్
సునిల్	ఫిదా

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

అదనపు గదుల నిర్మాణానికి నిధులు

రూ.50 లక్షలు మంజూరు చేస్తూ అందిన ఉత్తర్వులు



ములకలచెరువులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

ములకలచెరువు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మండలం కేంద్రంలో 1994లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభమైంది. జూనియర్ కళాశాల ప్రారంభం నుంచి విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంది. అప్పట్లో కేవలం నాలుగు తరగతి గదులు మాత్రమే నిర్మించారు. క్రమంగా కళాశాలలో పరీక్షా ఫలితాలు బాగా వస్తుండడంతో విద్యార్థుల సంఖ్య రెట్టింపయింది. ప్రస్తుతం కళాశాలలో 350మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే తరగతి గదులు చాక చెట్ల కింద, వరండాలో, ఆఫీసు రూములో విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సి వస్తోంది. అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు కోసం అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేస్తున్నా ఫలితంగా లేకుండా పోయింది. ఈక్రమంలో ఎమ్మెల్యే శంకర్ ఇటీవల కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. తరగతి గదులు చాలక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధుల మంజూరు కోసం స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇంటర్మీడియేట్ విద్యా మండలి అధికారులను కలసి వినతి పత్రాలు అందజేశారు. దీంతో కళాశాలలో అదనంగా ఐదు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు స్థానిక జూనియర్ కళాశాలకు అందాయి. స్థానిక కళాశాలలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ రెడ్డిశివశేఖర్‌రెడ్డి అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.50లక్షలుమంజూరయ్యాయని నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

జగన్‌వి దిగజారుడు వ్యాఖ్యలు

మాజీఎమ్మెల్యే దొమ్మలపాటి, మాజీఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, నరేష్‌కుమార్‌రెడ్డి

మదనపల్లె: సీఎం చంద్రబాబునాయుడును రోడ్డుపై కాల్చినా తప్పు లేదని ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం సబబుకాదని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు. వైసీపీలో జగన్ ను తీరును చూసి ఇమడ లేకే ఆ పార్టీ ఎమ్మెల్యేలు టీడీపీలో చేరారని, ఈ సందర్భంగా దొమ్మలపాటి గుర్తు చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకున్నంత మాత్రానా..జగన్ తన హోదాను మరిచి అలా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. స్థానిక రోడ్లు, భవనాలశాఖ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆయన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతోమందిని అప్పుడు కాంగ్రెస్‌పార్టీలో చేర్చుకున్నారని, దానికి వైఎస్‌ను ప్రజలు ఎన్ని సార్లు కాల్చాఉండాలని, ఆయనకు పుట్టిన పాపానికి జగన్ ను ఎన్నిసార్లు కాల్చాలని రమేష్ ప్రశ్నించారు. ఫరూఖ్‌కు ఎమ్మెల్సీ సీటు కేటాయించి మైనార్టీలకు సీఎం న్యాయం చేస్తే..జగన్ ఎప్పుడో ముస్లింలకు న్యాయం చేస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అలాగే నగరి ఎమ్మెల్యే ఆర్.కె.రోజా కనీసం ఒక మహిళా ఎమ్మెల్యేనని కూడా మరిచి మాట్లాడుతున్నారని, ఆమె ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలే బుద్ధిచెబుతారని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు ఒక నియంతలా వ్యవహరించడం చూస్తే..జగన్ వైఖరి, పార్టీ విధానం రానున్న రోజుల్లో ఎలా ఉండబోతోందనడానికి ఇదే నిదర్శనమని స్పష్టం చేశారు. ఆయన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని నరేష్‌కుమార్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. 2014లోనూ మదనపల్లె స్థానాన్ని ముస్లింమైనార్టీలకు ఇస్తామని చెప్పారని, తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ ను కూడా మైనార్టీలకు కేటాయిస్తామని చెప్పి మోసం చేశారని, ఇలా మైనార్టీలను ఎన్ని సార్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. అవినీతికి వ్యతి రేకంగా, ఫ్యాక్షనిజాన్ని రూపుమాపడానికి సీఎం కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు పోతుల విజయ్‌కుమార్ మాట్లాడుతూ వారి తాతగారి హయాం నుంచి వచ్చిన విషసంస్కృతినే జగన్ అనుసరిస్తున్నారని, అప్పటికీ, ఇప్పటికీ కాలం మారిపోయిందని, దాన్ని ప్రస్తుతం ప్రజలు ఆదరించరని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకుడు టి.కె.ఎన్ .పాల్గొన్నారు.

బూత్ కమిటీల

ఎన్నిక ప్రక్రియ

పెద్దమండ్యం: మండల టీడీపీ బూత్ కమిటీల ఎన్నిక ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. మండల టీడీపీ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు సిద్ధవరం ప్రసాద్ అధ్యక్షతన జరిగాయి. మండలంలోని 15పంచాయతీల్లో 34బూత్ లకు గానూ 34మంది కన్వీనర్‌లను ఎన్నుకున్నట్లు చెప్పారు. రెండు రోజుల్లో ప్రక్రియ ముగించి ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు బిక్కా మధూకర్, నాయకులు సుబ్బిరామిరెడ్డి, కాలేషా, గుడి నాగరాజ, ఎరుకులప్ప, రామచంద్ర, హాసీన్ సాహెబ్, డీవీ రమణ, మాతయ్య, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపఖజానా కార్యాలయం తనిఖీ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉప ఖజానా డీడీ గంగాద్రి

తంబళ్లపల్లె: మండల కేంద్రంలోని ఉప ఖజానా కార్యాలయాన్ని జిల్లా ఉప ఖజానా అదనపు డైరెక్టర్ గ ంగాద్రి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయాన్ని తనిఖీ చేశామని ఆయన చెప్పారు. సీఐఎన్ బీ ఖాతాలో రూ.4లక్షల వరకు లెక్కల పరంగా బ్యాలెన్స్ ఉందని దానిని వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. జన్ ధన్ ఖాతా ఉన్నవారు రూ.40వేలు కంటే ఎక్కువ సొమ్మును ఖాతాలో వేయడానికి పాన్ కార్డు అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. గతంలో పలుమార్లు ఫిర్యాదులు వచ్చాయని అయితే ప్రస్తుతం సిబ్బంది పనితీరు బాగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీవో శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పూర్తయిన సిమెంటు రోడ్డు పనులు

కార్వేటినగరం: కార్వేటినగరం మండల కేంద్రంలోని కోటపు గారి వీధిలో రూ.2లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. అలాగే త్యాగరాజుపిళ్లె వీధిలో రూ.1.5లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టామని పీఆర్ ఏఈ సుగుణాకర్ తెలిపారు. రెండు రోడ్లను ఆయన పరిశీలించారు. క్యూరింగ్ సరిగా చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

నంది వాహనంపై పార్వతీపరమేశ్వరుల విహారం





నందివాహనంపై పార్వతీపరమేశ్వరుల పురవిహారం - తపస్సు మానును అధిరోహిస్తున్న అర్జున వేషధారి

పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల వార్షిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పార్వతీ పరమేశ్వరులు నందివాహనంపై అత్యంత వైభవంగా ఊరేగుతూ అర్జునుడికి పాశుపతాస్త్రాన్ని అందజేసే ఘట్టం అలరించింది. ఈ సందర్భంగా పట్టణంలోని కామాక్షి సమేత సదాశివేశ్వర ఆలయంలో టీడీపీ నేత ఎస్‌బీఆర్ పురానికి చెందిన సుదర్శనవర్మ ఆధ్వర్యంలో అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలంకరణతో నందివాహనంపై పార్వతీ పరమేశ్వరులను అధిష్టింపజేసి మేళతాళాలు, కేరళ వాయిద్యాలు, బాణసంచ పేలుళ్ల మధ్య ఊరేగుతూ ద్రౌపది దేవి ఆలయానికి చేరుకుని అర్జునుడికి పాశుపతాస్త్రాన్ని అందించారు. కార్యక్రమంలో సదాశివేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ యుగంధర్, ద్రౌపదిదేవి ఆలయ ట్రస్టు చైర్మన్ కిష్టప్ప మొదలి, సభ్యులు శివలింగారెడ్డి, మోహన్, వాగ్దేవి, పట్టణ పుర ప్రముఖులు నరసింహులుశెట్టి, చిక్కిరాయల్, ఏకుమలై తదితరులు పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో వివిధ వేషధారణలు, కళాకారుల నృత్యం ఆకట్టుకున్నాయి.

అలరించిన అర్జున తపస్సు

ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు ఘట్టం అలరించింది. పార్వతీ పరమేశ్వరుల నుంచి పాశుపతాస్త్రాన్ని అందుకున్న అర్జున వేషధారు వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా తపస్సు మానును అధిరోహించారు. ఈ సందర్భంగా నిమ్మకాయలు, పుష్పాలను భక్తులపై విసిరాడు. అనంతరం ద్రౌపది అమ్మవారిని వరలక్ష్మి అవతారంలో అలంకరించి రైల్వేస్టేషన్ ఆవరణకు ఊరేగింపుగా తీసుకొచ్చి విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం రైల్వేశాఖ ఆధ్వర్యంలో టీటీడీ ఆస్థాన గాయకుడు బాలకృష్ణప్రసాద్ అన్నమాచార్య సంకీర్తనల కచ్చేరి అలరించింది. కార్యక్రమంలో రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే బలిజ సంఘం ఆధ్వర్యంలో అలుగు ఉత్సవం వైభవంగా జరిగింది.



వివిధ వేషధారణల్లో స్థానికులు

నెలవారీ ఆస్తుల పంపకాన్ని విజయవంతం చేయండి

కార్వేటినగరం: ఈనెల 5న శనివారం ఉదయం 10 గంటలకు కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే నెలవారీ ఆస్తుల పంపకాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలశాఖ అధికారులు విధిగా హాజరై తమ శాఖలపరంగా ప్రభుత్వం నిధులను పంపిణీ చేసిన విధానాన్ని తెలపాలన్నారు. ఈ సమావేశానికి ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, అధికారులు పాల్గొనాలన్నారు.

డంపింగ్‌యార్డు కార్మికులకు అవగాహన



బీడీ వర్కర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కార్వేటినగరం: చెత్త ఎలా సేకరించాలో ఎంపీడీవో రాజారావు, డీఆర్‌పీ రవికుమార్ కార్వేటినగరం డంపింగ్‌యార్డు కార్మికులకు అవగాహన కల్పించారు. శుక్రవారం కార్వేటినగరంలోని బీడీ వర్కర్స్ కాలనీలో రోజువారి చెత్తను తీసుకుని డంపింగ్‌యార్డు వద్ద తీసుకుని వెళుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇళ్ల యజమానులు పొడి, తడి చెత్తలను వేరుగా ప్లాస్టిక్ డబ్బాల్లో వేసి ఉంచితే ప్రతి రోజూ ఉదయం పూట కార్మికులు సేకరించి తీసుకెళ్తారన్నారు కార్యక్రమంలో ఈవో నాగరత్నమ్మ, సర్పంచ్ అమరావతి, కార్మికులు పాల్గొన్నారు.

ధ్యానంతో జ్ఞానం

పుత్తూరు: విద్యతో పాటు ధ్యానం చేస్తే జ్ఞానాన్ని పొందవచ్చని పిరమిడ్ ధ్యాన యోగా మాస్టర్ నాగరాజు తెలిపారు. శుక్రవారం పుత్తూరు సిద్ధార్థ కళాశాలలో జరిగిన ధ్యాన యోగా శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ధ్యానం చేయడం వలన మనసు ప్రశాంతంగా ఉండి జ్ఞాపక శక్తి పెరుగుతుందని తెలిపారు. తద్వారా విద్యతో ఉన్నత స్థానాల్లో అధిరోహించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ కళాశాల బీఈడీ కళాశాల అధిపతి సిద్ధిరాజు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడికి బీజేపీ నాయకుల సన్మానం

పుత్తూరు: భారత ఉప రాష్ట్రపతి అభ్యర్థి, సీనియర్ బీజేపీ నేత వెంకయ్యనాయుడిని ఢిల్లీలోని ఆయన నివాసంలో టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు గంగయ్య కలసి అభినందించి ఘనంగా సన్మానించారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	నవమన్మథ
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	గౌతమ్‌నంద

భూ సమస్యల పరిష్కారానికి 'రైతుల సేవలో రెవెన్యూ'



మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటలక్ష్మి

శ్రీరంగరాజపురం: భూ సమస్యల పరిష్కారానికి రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ వెంకటలక్ష్మి చెప్పారు. శుక్రవారం నెలవాయి గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాకుండా ఉండేవారు ఉన్న భూముల వివరాలను వెబ్‌ల్యాండింగ్‌లో సరిచూసుకోవాలని చెప్పారు. గ్రామసభల్లో భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ గోపి, జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, వీఆర్వో ప్రభాకర్, టీడీపీ నాయకులు శివరాజు, ఎన్.ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

వెదురుకుప్పం: ఐటీఐలో ప్రవేశానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వెదురుకుప్పం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ కె.కృష్ణ శుక్రవారం తెలిపారు. డ్రెస్‌మేకింగ్, కంప్యూటర్స్, డీజిల్ మెకానిక్ ట్రేడ్‌లలో చేరదలచిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 15 వ తేదీలోపు వెదురుకుప్పం ఐటీఐలో దరఖాస్తు ఇవ్వాలని చెప్పారు. వివరాలకు ఐటీఐలో సంప్రదించాలన్నారు.

వెదురుకుప్పంలో వాన

వెదురుకుప్పం: వర్షాకాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో శుక్రవారం వెదురుకుప్పంలో వాన పడింది. ఈ వాన వల్ల ఎండుముఖం పట్టిన వేరుశనగకు కొంత ఉపశమనం లభించినట్లయింది. అదే విధంగా జనానికి వేడినుంచి ఉపశమనం కలిగింది.

శాస్త్రోక్తంగా వరలక్ష్మి వ్రతం





ఎస్ఆర్‌పురం, వెదురుకుప్పంలలో జరిగిన వరలక్ష్మి వ్రతం



వడమాలపేటలో వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు

వడమాలపేట: శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాన్ని మండలంలో మహిళలు వైభవంగా జరుపుకున్నారు. పసుపుతో లక్ష్మీదేవి విగ్రహంగా తయారు చేసి సింహాసనంపై పూలతో అలంకరింప చేశారు. అరటి పిలకలు, మామిడి ఆకులతో పందిరిని అలంకరించారు. గణపతి పూజ అనంతరం లక్ష్మీదేవి వ్రత వృత్తాంతాన్ని చదువుతూ తోరాలను కట్టుకున్నారు.

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్‌పురం మండలం ఆరిమాకులపల్లెలో ఉన్న ఆరిమానుగంగమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉదయం గణపతిపూజ, కుంకుమార్చన, మహా మంగళహారతి జరిగాయి.

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలంలోని ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని చవటగుంట ద్రౌపది ఆలయంలో వ్రతం జరిపించారు. డీఆర్ఎన్ కండిగ సమీపంలోని కొండపై ఉన్న కొండమల్లేశ్వరస్వామి ఆలయం, టీకేఎంపురంలోని సాయిబాబా మందిరంలో వ్రతాన్ని నిర్వహించారు

రేపు కేవీపల్లెలో టీ-20 క్రికెట్ టోర్నీ

కేవీపల్లె: స్థానిక జడ్పీ హైస్కూల్లో ఈనెల 6వతేదీ ఆదివారం సీనియర్ విభాగం టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చన్నుట్లు రాష్ట్రసూపర్ క్రికెట్ రాష్ట్రప్రధాన కార్యదర్శి శివప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అద్వైత్ తెలిపారు. ఇక్కడ ప్రతిభ కనపరచిన అభ్యర్థులు ఈనెల 10నుంచి 14వతేదీవరకూ హైదరాబాద్‌లో నిర్వహించే టీ-20 క్రికెట్ టోర్న మెంట్‌లో పాల్గొనాల్సి వుంటుందని చెప్పారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసు కోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9701515415- 9618489985 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న సీఐ మహేశ్వర్, ఎన్ఆర్ఐ అబ్దుల్అలీ

భాకరాపేట: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్ అన్నారు. భాకరాపేట ఎస్సీ హాస్టల్‌ను ఎస్ఐ శ్రీనివాసులు దత్తత తీసుకున్నారు. శుక్రవారం విద్యార్థులకు సీఐ మహేశ్వర్, ఎన్ఆర్ఐ అబ్దుల్అలీ, క్రీడా సామగ్రి, ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు అలవర్చుకోవాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో రాణించాలని అన్నారు. హాస్టల్‌ను దత్తత తీసుకున్న ఎస్ఐను అభినందించారు. కార్యక్రమంలో వసతిగృహ అధికారి వెంకటరమణ, పోలీసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎఫ్ నాయకులు

పీలేరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నవసమాజ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగేంద్ర అన్నారు. శుక్రవారం పీలేరులో కమిటీ ఆధ్వ ర్యంలో 'పర్యావరణ పరిరక్షణకు సైకిల్ తొక్కుద్దాం - కాలు ష్యం నివారిద్దాం - ఆరోగ్యవంతులు అవుదాం' అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటారు సైకిళ్లు, కార్లు, ఆటోలు ఎక్కువై పర్యావరణాన్ని కలుషితం చేస్తు న్నాయని, వీటి బారి నుంచి పర్యావరణాన్ని రక్షించేందు కు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సురేష్, ప్రభుతేజ, వెంకటరమణనాయక్, జహీర్, శివయ్య, ధనుంజయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోండి



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్ సిద్దనాగులు

పీలేరు: ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను నిరు ద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ సిద్దనాగులు అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో డీఆర్‌డీఏ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. చెన్నైకు చెందిన స్మార్ట్ మొబైల్ కంపెనీ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన ఈ మేళాలో 16మంది యువతులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఏపీఎంలు తిరుమల మధుసూదన్, సుదర్శన్‌రాజు, అరుణ, మొబైల్ కంపెనీ హెచ్ఆర్ నాగేంద్ర, జాబ్స్ రీసోర్స్‌పర్సన్ భూప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ స్థాయి ఆస్తుల పంపిణీ

కలకడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పలు ప్రభుత్వ శాఖల తరపున లబ్ధిదారులకు నియోజక వర్గస్థాయి ఆస్తుల పంపిణీ జరుగుతుందని ఎంపీడీవో ధనలక్ష్మి తెలిపారు. లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.







పీలేరులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మీవ్రత పూజలు చేస్తున్న మహిళలు - కలకడ ఎర్రకోటపల్లెలో నాగరాళ్లకు, కలికిరి గుండ్లూరులో పుట్టకు పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా వరలక్ష్మీవ్రతం

పీలేరు/కేవీపల్లె/భాకరాపేట/కల్లూరు/రొంపిచెర్ల/కలకడ/కలికిరి: పీలేరు నియోజకవర్గంలో వరలక్ష్మీ వ్రతా న్ని శుక్రవారం భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. పీలేరు పట్టణంలో పలు ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కోటపల్లెలోని వేంక టేశ్వరస్వామి, ముడుపులవేములలోని వేంకటేశ్వరస్వా మి, పట్టణంలోని రౌద్రాల అంకాలమ్మ, కాశీవిశ్వేశ్వర స్వామి, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాలు, ఎల్లెల వారిపల్లె అష్టలక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో అమ్మ వార్లను రమణీయంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే దంపతులు రుక్మి ణమ్మ, జీవీ శ్రీనాథరెడ్డి, విశ్రాంత ఏఎస్పీ సూర్య నారాయణరెడ్డి, ఎంపీపీ హరిత, అర్చకులు సతీష్‌స్వామి, శ్రీనివాసదీక్షితులు, కృష్ణప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొ న్నారు. ● కేవీపల్లె మండలంలో వరలక్ష్మీవ్రతం సంద ర్భంగా వివిధ గ్రామాల్లో మహిళలు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. పుట్టలకు పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. గర్నిమిట్టలోని కొల్లాపురమ్మ ఆలయంలో మహిళలు పూజలు నిర్వ హించారు. ● చిన్నగొట్టిగల్లు మండలంలోని కన్యకాపరమేశ్వరి ఆల యం, దేవరకొండ వెంకటేశ్వరస్వామి ఆలయం, రంగన్న గారిడ్డలోని కొల్లాపురమ్మ ఆలయంలో వరలక్ష్మీవ్రతం వేడుకలు వైభవంగా నిర్వహించారు. ● కలికిరి మండ లం గుండ్లూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో వరల క్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కలికిరితో పాటు గ్రామాల్లో నాగులరాళ్లు, రావి, వేపచెట్లకు ప్రత్యేక పూజలు చేసి పుట్టల్లో పాలు పోశారు. ● కలకడ మండ లంలోని గ్రామాల్లో నాగులరాళ్లకు పూజలు నిర్వహిం చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు సమర్పించారు. ● రొంపిచెర్లలో వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకుని ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక అలంకరణతో అలంకరించారు. మహిళలు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.● పులిచెర్ల మండలం దేవళంపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు కుమారస్వామి ఆధ్వర్యంలో వరలక్ష్మీవ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణస్వామినాయుడు, కమిటీ సభ్యులు యర్రయ్య, భువనేశ్వర్, జయరాం, మీనాక్షి, భక్తాదులు పాల్గొన్నారు.

జగన్ నోరు అదుపులో పెట్టుకోవాలి: ఇక్బాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఇక్బాల్ తదితరులు

పీలేరు: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం పీలేరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత హుందా తనాన్ని మరిచి నీతిబాహ్యమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జగన్మోహనరెడ్డి వ్యాఖ్యలు ఆయనలోనే ఫ్యాక్షనిజాన్ని, నేరపూరిత తత్వాన్ని బట్టబయలు చేస్తు న్నాయని అన్నారు. ప్రతిపక్ష నేత జగన్ తీరు తెన్నులు చూస్తుంటే సామాన్యులు కూడా రోడ్డుపైకి రావాలన్నా భయపడే పరిస్థితి నెలకొందని, ఇలాంటి వారిని ఆదరిస్తే రాష్ట్రంలో ఆరాచకాలు, దౌర్జన్యాలు పెరిగిపోయి రాష్ట్రం రావణకాష్టంగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మైనారిటీల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుండగా జగన్ రాజకీయ లబ్ధి కోసం కులాల, మతాలు, ప్రాంతాల పేరిట చిచ్చులు పెట్టే నీతి బాహ్యమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్ ఎన్నిక కుయుక్తులు, కుతంత్రాలు పన్నినా నంద్యాలలో టీడీపీ విజయాన్ని నిలువరించలేరని, ఇప్పటికే అక్కడ టీడీపీ విజయం ఖాయమైపోయిందన్నారు. ఉనికి కోసం వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని అన్నారు. సమా వేశంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త కోటపల్లె బాబురెడ్డి, మండల అధ్యక్షుడు కేశవర్ధన్, నాయకులు లడ్డూజాఫర్, అతికాషఫీ, నంద్యాలమణి, సుబ్రహ్మణ్యం, స్పోర్ట్స్ మల్లి, అమరనాథరెడ్డి, శివ, జాండ్ల సర్పంచు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వన మూలికల పెంపకంతో ఆరోగ్య సమాజ నిర్మాణం



గురుకుల విద్యార్థులతో లక్ష్మీ తదితరులు

పీలేరు: వన మూలికల పెంపకంతో ఆరోగ్య సమాజ నిర్మాణం సాధ్యమని పతంజలి మహిళా యోగా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర గిరిజన గురుకుల విద్యాల యంతో పాటు పలు హాస్టళ్లు, విద్యాలయాల్లో ఆయుర్వేద ఆచార్యులు బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని వనమూలికలు నాటారు. ఉసిరి, కలమంద, తులసి, తిప్పతీగ, వేప, అశ్వగంధ, రాగి తదితర మూలికలను ఆయా ప్రాంతాల్లో నాటి వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ వన మూలికలను పెంచడం వల్ల ఇళ్లలోనే ఆయుర్వేద వైద్యాన్ని పొందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. పతంజలి యోగా సమితి ప్రజల్లో ఆయుర్వేదంపై అవగాహన పెంచి చైతన్యవంతుల్ని చేస్తోందన్నారు. కార్యక్రమంలో పతంజలి మీడియా ప్రతినిధి రాయల సుధాకర్, యోగా ఉపాధ్యాయులు అమృత, భాగ్యవతి, భారతి, లతశ్రీ, వెంకటరామిరెడ్డి, హాస్టళ్ల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

కేవీపల్లె: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మండ లంలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు తప్ప వని ఎస్ఐ సుమన్ అన్నారు. శుక్రవారం ఆయన బె ల్టుషాపులు, ఇసుక అక్రమరవాణాపై స్థానికులకు అవగా హన కల్పించారు. గతంలో ఉన్న బెల్టుషాపులన్నీ తొలగిం చడం జరిగిందని ఇకమీదట వైన్‌షాపులనుంచి మద్యం తెచ్చి విక్రయించినట్లైతే మద్యంషాపుల నిర్వాహకులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇష్టానుసారంగా ఇసుకను కొందరు వ్యాపారులు అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసిందని నిబంధనలకు విరుద్ధ ంగా ఎలాంటి అనుమతులూ లేకుండా తరలించేవారిపై కేసులు నమోదుచేయడంతోపాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

రెండు ఆటోలతో పాటు రేషన్ బియ్యం స్వాధీనం: ఇద్దరి అరెస్టు

కలకడ: రెండు ఆటోల సహా రేషన్ బియ్యం స్వాధీ నం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ చాంద్‌బాషా తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... శుక్రవారం ఉదయం మండలంలోని బాటవారిపల్లె వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. పీలేరుకు చెందిన సురేష్, గోపాలకృష్ణ రెండు ఆటోల్లో 1875కిలోల రేషన్ బియ్యం, 39 బస్తాల్లో కడప జిల్లా సంబేపల్లెకు తరలి స్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం, ఆటోలను తహసీల్దార్‌కు అప్పగిం చినట్లు తెలిపారు. సురేష్, గోపాలకృష్ణను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎంపై ప్రతిపక్ష నేత వ్యాఖ్యలు దారుణం

కలకడ: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతి పక్ష నేత చేసిన వ్యాఖ్యలు దారుణమని టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్‌సాబ్ అన్నారు. శుక్ర వారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నిక ప్రచార సభలో జగన్ ముఖ్యమంత్రిపై నోటికి వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. సమావేశంలో మండల మైనా రిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్‌సాబ్, నాయకులు హసన్ వలీ, సలీమ్, హుస్సేన్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోండి

రొంపిచెర్ల: రెవెన్యూ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటకృష్ణుడు అన్నారు. శుక్రవారం మండలం లోని చెంచమరెడ్డిగారిపల్లెలో గ్రామసభ నిర్వహించారు. రైతుల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్ర మంలో ఆర్ఐ కిశోర్, వీఆర్వో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేడు పులిచెర్లకు పెద్దిరెడ్డి రాక

కల్లూరు: పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం పులిచెర్లకు విచ్చేస్తున్నట్లు ఎంపీపీ మురళీధర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగే నియోజకవర్గ స్థాయి ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

సినిమా గైడ్

షుకూర్	ఫిదా
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	దర్శకుడు
అజంతా	గౌతమ్‌నంద

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
శ్రీకాళహస్తి జోన్

అభయ గణపతి ఆలయం ప్రారంభం

శ్రీకాళహస్తి: శాంతినగర్‌లో నూతనంగా నిర్మించిన అభయ గణపతి ఆలయాన్ని శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని మాజీ శాసనసభ్యుడు ఎస్సీవీనాయుడు ప్రారంభించారు. అభయ గణపతికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని నిర్మించిన స్థానికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీఈ వెంకటయ్య, వెంకటసుబ్బయ్య, నరేంద్రకుమార్, నల్లయ్య, పవX , లీలాప్రసాద్, చెంచుకృష్ణ, తులసీరాం, సలీం, కుమారస్వామి, వసంత, పార్వతి, జానకి తదితరులు పాల్గొన్నారు.



పాతవీరాపురంలో వరుణయాగం


వరుణయాగం చేస్తున్న దృశ్యం

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురంలో వర్షాలు పడాలని గ్రామస్థుల ఆధ్వర్యంలో శుక్రవారం చెరువులో వరుణయాగం చేశారు. ఈ యేడాది వర్షాలు పడకపోవడంతో ఉన్న నీరు కూడా అడుగంటిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వరుణయాగానికి నాందిగా చెరువులో గుంట తవ్వి గుంటలో పసుపుతో వినాయకునికి ప్రత్యేకంగా తొలి పూజ చేశారు. అనంతరం మహిళలు తెచ్చిన పసుపు నీళ్లతో వరుణదేవునికి పూజలు చేసి ఈ యేడాది వర్షాలు పడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని గ్రామస్థులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచX ధనలక్ష్మి, మాజీ జడ్పీటీసీ మునిరంగారెడ్డి, టీడీపీ నాయకులు దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి


రైతులతో మాట్లాడుతున్న ఆత్మ పీడీ

తొట్టంబేడు: రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆత్మ పీడీ దొరసానమ్మ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం కేవీబీపురం, బీఎX కండ్రిగ, తొట్టంబేడు వ్యవసాయాధికారులు,ఏఈవోలు, ఎంపీఈవోలు, ఏపీఓలు, ఏపీఎంలు, ఇరిగేషX ఏఈలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు డ్రిప్‌లు, స్ప్రింకర్ల వినియోగంపై దృష్టి సారించాలన్నారు. అలాగే చెరకు పంట పండించే రైతులకు ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో డ్రిప్ సిస్టంను అందిస్తోందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా డ్రిప్ సిస్టంను అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి పద్ధతులను అవలంభించాలన్నారు. అంతే కాకుండా నేలప పడే ప్రతి వర్షపు నీటి బొట్టును రైతులు, ప్రజలు ఒడిసిపట్టాలని చెప్పారు. నీటిని పొదుపు చేయడం వల్ల భవిష్యత్తులో నీటి కొరతను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం శైలజ, రైతులు పాల్గొన్నారు.

రేపు జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం

శ్రీకాళహస్తి: భారతీయ జనతాపార్టీ జిల్లా మహిళామోర్చా సమావేశం ఈ నెల 6వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని స్వామి రిలాక్స్ ప్యారడైజ్‌లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శైలజ తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తిలో జరగనున్న మహిళా మోర్చా సమావేశానికి రాష్ట్ర మహిళామోర్చా అధ్యక్షురాలు మాలతిరాణి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు సీతాదేవి, శాంతారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

వైభవంగా అర్జున తపస్సు



విశేషాలంకారంలో ద్రౌపదీదేవి- తపస్మాX ఎక్కుతున్న అర్జున వేషధారి

ఏర్పేడు: పాపానాయుడుపేటలో ఉన్న ద్రౌపదీదేవి సమేత ధర్మరాజస్వామి ఆలయంలో జరుగుతున్న తిరునాళ్లలో భాగంగా శుక్రవారం ఆలయంలో శాస్త్రోక్తంగా అర్జున తపస్సును వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్జున వేషధారి తపస్సుమాను ఎక్కి భక్తులను అలరించారు. అర్జున వేషధారి తపస్సుమాను ఎక్కి భక్తులపైకి నిమ్మకాయలను విసిరాడు. ఈ నిమ్మకాయను తింటే కోరిన కోర్కెలు తీరుతాయనే భక్తుల నమ్మకం. మొదట స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామవీధుల్లో స్వామి అమ్మవార్లను ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం పూజలు



వరదయ్యపాళెం: వరలక్ష్మీవ్రతం పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన వరదయ్యపాళెం శ్రీకళ్యాణవెంకటేశ్వరాలయంలో శుక్రవారం నిర్వాహకులు శ్రీలక్ష్మీహోమాన్ని నిర్వహించారు. అనంతరం అర్చకులు మోహనాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో భాగంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

చేనేత సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

వరదయ్యపాళెం: అప్పుల ఊబిలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్న నేతన్నను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలను చేపట్టాల్సి వుందని చేనేత కార్మిక సంఘం నియోజకవర్గ నాయకులు బుర్రా క్రిష్ణమూర్తి అన్నారు. ఆగస్టు 7వ తారీఖున చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో బుచ్చినాయుడు కండ్రిగ, సత్యవేడు, వరదయ్యపాళెం మండలాలకు చెందిన చేనేత కార్మికులతో వరదయ్యపాళెం కల్కిభగవాన్ కోచింగ్ సెంటర్ ఆవరణలో జరగనున్న సమావేశంను విజయవంతం చేయాలని క్రిష్ణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సమావేశంలో నేతన్నలు ఎదుర్కోంటున్న సమస్యలు, జియస్టీతో అతలాకుతలమైన చేనేత, పరిష్కారాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

నీలకంఠేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


విశేషాలంకారంలో నీలకంఠేశ్వరస్వామి

శ్రీకాళహస్తిరూరల్: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులో వెలిసిన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట అన్నపూర్ణసమేత నీలకంఠేశ్వరస్వామికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొ క్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జల హరనాధరెడ్డి, నీలకంఠారెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధురాలికి తీవ్రగాయాలు

శ్రీకాళహస్తి అర్బX : ద్విచక్ర వాహనం ఢీకొనడంతో సుభద్రమ్మ అనే వృద్ధురాలు తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని నెహ్రూ రోడ్డులో జరిగింది. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధికి చెందిన సుభద్రమ్మ వరదరాజస్వామి గుడికి వచ్చింది. దర్శనానంతరం నడుచుకుంటూ తిరిగి ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో నెహ్రూ రోడ్డు మీద వెళుతుండగా పెండ్లిమండపం నుంచి సూపర్‌బజార్ కూడలివైపు వెళుతున్న ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. దీంతో సుభద్రమ్మ గాయపడింది. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఘనసన్మానం


ఉదయ్‌కిరణ్‌ను సన్మానిస్తున్న బీసీసంఘం నాయకులు

ఏర్పేడు: చిత్తూరులో జరిగిన జిల్లా బీసీ సంఘం సమీక్షా సమావేశానికి శుక్రవారం విచ్చేసిన ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్‌కు బీసీ సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు బాలాజీప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మండల బీసీ సంఘం అధ్యక్షుడు కందపురెడ్డి, ప్రధాన కార్యదర్శి మునికృష్ణారెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ముక్కంటి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెంచుయాదవ్, పుల్లయ్య, వెంకటమునిరెడ్డి పాల్గొన్నారు.

శరవేగంగా ఘనవ్యర్థాల సంపద పనులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో శరవేగంగా ఘనవ్యర్థాల సంపద భవనాల పనులు జరుగుతున్నాయి. మండలంలో 24 పంచాయతీల్లో ఈ పనులు మొదలయ్యాయి. ఈ నెలాఖరు పనులు పూర్తి కావాల్సి ఉన్నందున పనులను వేగవంతం చేయాలని ఈవోపీఆర్డీ విజయకుమారి పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులను కోరారు. బీఎX కండ్రిగ, నీర్పాకోట, ఆర్.అనంతపురం పంచాయతీల్లో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వీఎస్‌పురం, గాజులపెళ్లూరు గ్రామాలలో పనులు మొదలు కావాల్సి ఉంది. అక్టోబరు 2 నాటికి ఘనవ్యర్థాల సంపద కేంద్రాలను ప్రారంభించాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ఉచితంగా మొక్కల పంపిణీ



బుచ్చినాయుడుకండ్రిగ: వెలుగు కార్యాలయానికి అమ్మా భగవాX సేవా ట్రస్టు వారు ఉచితంగా శుక్రవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మను దాసాజీ, వెంకటశ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో పర్యావరణం పరిరక్షించడానికి వెలుగు ఏపీఎం ఫళనీకుమార్ లోకేష్‌దాసాజీని కోరడంతో ఆయన ఆదేశాలతో ట్రస్టు నర్సరీ నుంచి పదివేల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం పళనీకుమార్ మాట్లాడుతూ ఈ మొక్కలను మండలంలోని గ్రామాల రోడ్లకు ఇరువైపులా నాటడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు భువనేశ్వర్, ఖాదర్‌బాషా, వX హ్యూమానిటీ యువత ప్రతాప్, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

7న అర్ధగిరి ఆలయం మూసివేత

తవణంపల్లె: చంద్రగ్రహణం పురస్కరించుకుని ఈనెల 7వతేది అర్ధగిరి ఆలయాన్ని మూసి వేయనున్నట్లు ఆలయ ఈవో రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు వరకు ఆలయం మూత వేస్తామని చెప్పారు. అనంతరం 8వతేది ఉదయం తెల్లవారుజామున ఆలయశుద్ధి చేసి, 4 గంటల నుంచి భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పిస్తామని చెప్పారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి


తహసీల్దారును సన్మానిస్తున్న నాయకులు

తొట్టంబేడు: మండలంలో గత మూడు సంవత్సరాలుగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మండల టీడీపీ అధ్యక్షుడు గాలి మురళీనాయుడు కోరారు. మండల తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన యుగంధర్‌ను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ మండలం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తోందని అందుకు రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. పరిశ్రమకలు అనుకూలమైన వాతావరణం తొట్టంబేడు మండలంలో ఉన్నందున పారిశ్రామికవేత్తలు తూర్పు మండాలలపై మక్కువ చూపుతున్నారన్నారు. ఈ అవకాశాలను మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమలు స్థాపించడం వలన స్థానికంగా ఉన్న ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు లభిస్తాయన్నారు. మండల ప్రజలు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ నాయకుడు రత్నయ్య, చింతా రాజేంద్ర, గంధం చంద్రశేఖర్, రమేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

క్రూర వ్యాఖ్యలు తగవు

శ్రీకాళహస్తి అర్బX : రాజకీయ ఉనికి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగX క్రూర వ్యాఖ్యలు చేయడం తగదని టీఎX ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఉమేష్ పేర్కొన్నారు. చంద్రబాబుపై విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని ఉమేష్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో జగX దిగజారుడుతనం బహిర్గతమైందన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం


మారెమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

పుంగనూరు/రామసముద్రం/సోమల: శ్రావణమాసం తొలి శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతాన్ని జరుపుకున్నారు. పుంగనూరు కల్యాణ వెంకటరమణ స్వామి, మారెమ్మ, వాసవీ కన్యకాపరమేశ్వరి, బోగనం జుండేశ్వరస్వామి, చాముండేశ్వరి, కాశీవిశ్వేశ్వరస్వామి తదితర ఆలయాల్లో మహిళలు ఉపవాసదీక్షలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణ వెంకటరమణస్వామి ఆలయంలో అర్చకులు అష్టలక్ష్మీ దేవిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి పూజలు చేశారు. ప్రతియేటా శ్రావణ పౌర్ణమికి ముందుగా వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం ఆనవాయితీ. మండలంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పూజల అనంతరం ముత్తైదువులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ● రామసముద్రం మండలంలోని పలు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. బీసీకాలనీ వద్ద వెలసిన దుర్గాలమ్మ, స్థానిక లక్ష్మీజనార్దనస్వామి, తిరుమలరెడ్డిపల్లె మారెమ్మ, నడింపల్లె, పురాండ్లపల్లెల్లో బోయకొండమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.● సోమల మండలం కందూరు కన్యకాపకమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి సహస్ర నామార్చన, ఉత్సవర్లకు అభిషేకం, మహిళలు ఇళ్లల్లో అమ్మవారిని ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

ఆత్మ గౌరవానికీ.. అహంకారానికి పోటీ


సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తిప్పారెడ్డి

రామసముద్రం: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ ఆత్మ గౌరవానికి టీడీపీ అహంకారానికి మధ్య పోటీ జరుగుతోందని మదనపల్లె ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామసముద్రం మండలంలోని అరికెల పంచాయతీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. చిన్నప్పల్లెలో రూ.2లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలపై వినతులను అందజేయగా అక్కడే ఉన్న అధికారులను ఆదేశిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తుమకలపల్లెకు రోడ్డు లేదని స్థానికులు వివరించగా గ్రామానికెళ్లి రోడ్డును పరిశీలించి తన సొంత నిధులతో రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ జరీనాబేగం, సింగల్ విండో ఛైర్మన్ కేశవరెడ్డి, కో - ఆప్షన్ సభ్యుడు మహబూబ్‌బాష, ఎంపీడీవో వెంకటసిద్దయ్య, ఏఈ మిథున్ చక్రవర్తి, కార్యదర్శి రామప్పనాయుడు, వైసీపీ నాయకులు భాస్కర్‌గౌడు, కృష్ణారెడ్డి, రత్నారెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులు, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే ఆటో చోరీ

చౌడేపల్లె: పట్టపగలే ఆటోను చోరీ చేసిన సంఘటన శుక్రవారం చౌడేపల్లెలో జరిగింది. మండలంలోని పరికిదొన పంచాయతీ సామిరెడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు గణపతి(రాజు) ఏపీ03 టీఈ 6256 నెంబరు ఆటోలో చౌడేపల్లె - పరికిదొన మార్గంలో ప్రయాణికులను తరలిస్తుంటాడు. బస్టాండ్ సమీపంలోని ఆటోస్టాండ్‌లో 9గంటలకు పార్కింగ్ చేసి సొంత పనుల నిమిత్తం పుంగనూరుకెళ్లి 12గంటలకు తిరిగి చౌడేపల్లెలో ఆటోస్టాండ్‌కు వచ్చాడు. ఆటో కనబడకపోవడంతో సహచర డ్రైవర్లతో విచారించగా తెలియదని చెప్పడంతో చోరీకి గురైందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పచ్చదనం పెంపు పట్ల ప్రత్యేక దృష్టి


రైతులతో మాట్లాడుతున్న పీడీ రవిప్రకాశ్‌రెడ్డి

సదుం/చౌడేపల్లె/సోమల: పచ్చదనం పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఆర్డీఏ పీడీ రవిప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కంభంవారిపల్లె రోడ్డు మార్గంలో జరుగుతున్న అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పంచాయతీ పరిధిలో కిలో మీటరు మేర రోడ్డుకిరువైపుల స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా జామ, చింత, అల్లనేరుడు, వేప తదితర పండ్ల మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. కిలో మీటరు విస్తీర్ణంలో నాటిన మొక్కల సంరక్షణకు మూడేళ్లకు రూ.1.16 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని మొక్కపై పట్టా హక్కు సంబంధిత మహిళలకు కల్పిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఆదాయాన్ని డ్వాక్రా మహిళలకే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దీంతోపాటు వెలుగు నిధుల ద్వారా ఒక్కో రైతు గరిష్టంగా మూడెకరాల విస్తీర్ణంలో మామిడి మొక్కల పెంపకం కోసం మూడేళ్లకు గానూ రూ.3.56 లక్షలను ప్రభుత్వమే చెల్లిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం సురేశ్‌రెడ్డి, సీసీ వెంకటనారాయణ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.● చౌడేపల్లె మండలంలోని శెట్టిపేట, మేకలచిన్నేపల్లె పంచాయతీల్లోని డీఆర్డీఏ పీడీ రవిప్రకాశ్‌రెడ్డి హార్టికల్చర్, అవెన్యూప్లాంటేషన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం నరోత్తంరెడ్డి, సర్పంచ్ శంకర, సీసీలు నూర్‌మహ్మద్, రమేశ్, సంఘమిత్ర నాగమణి తదితరులు పాల్గొన్నారు. ● సోమల మండలం సూరయ్యగారిపల్లెలో రైతులు మామిడి మొక్కలు నాటుకునేందుకు తవ్విన గుంతలను పీడీ రవిప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. ఈనెలలోపు మామిడి మొక్కలను నాటుకునేందుకు రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏపీఎం రమేశ్, సర్పంచ్ మునిచంద్ర, సీసీ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో వరుస చోరీలు

భయాందోళనలో ప్రజలు


ఎన్టీఆర్ సర్కిల్‌లో దుకాణంలో షట్టర్ ధ్వంసం చేసిన దుండగులు

పుంగనూరు రూరల్: పట్టణంలో వరుస చోరీలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఓ దుకాణానికి షట్టర్ ధ్వంసం చేసి దుండగులు చోరీకి పాల్పడంతో పోలీసుల నిఘాపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. 10 రోజుల క్రితం గుర్తు తెలియని దుండగులు స్థానిక తూర్పు మొగసాల చాముండేశ్వరి ఆలయం, దండుపాళ్యం రోడ్డులోని శనేశ్వరస్వామి, ఓంశక్తి, ఈశ్వరాలయాల్లో హుండీలు పగులగొట్టి నగదు దోచుకెళ్లారు. వారం క్రితం పట్టపగలే రోడ్డుపై నడిచివెళుతున్న ఓ మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కెళ్లారు. ఇటీవల ఓ న్యాయవాది ఇంటి తలుపులు బద్దలు కొట్టి బంగారు, వెండి, నగదు దోచుకెళ్లారు. ద్విచక్రవాహనాల చోరీలైతే లెక్కలేనన్ని జరుగుతున్నాయి. చోరీల నియంత్రణకు గత ఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌చే పుంగనూరులో 56 సీసీ కెమెరాల ఏర్పాటు ప్రారంభించారు. అయితే మూన్నాళ్ల ముచ్చటగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శలు ఉన్నాయి. ఇటీవల చోరీలు, నేరాలు అధికమవుతున్నా పోలీసులు సరైన చర్యలు చేపట్టకపోవడంతో దొంగలు విజృంభిస్తున్నారు. పాడైన సీసీ కెమెరాలకు మరమ్మతులు చేపట్టి నిఘా పెంచాల్సిన అవసరం ఉంది.

తల్లిదండ్రులు మందలించారని విద్యార్థిని ఆత్మహత్య

పుంగనూరు రూరల్: చదువుకోమని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపం చెందిన ఓ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం పుంగనూరు మండలంలో జరిగింది. మంగళం పంచాయతీ కంగానెల్లూరుకు చెందిన హరిబాబు కుమార్తె సాయిప్రసన్న(16) పుంగనూరు బసవరాజ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. గురువారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వెళ్లిన తరువాత అటుఇటు తిరుగుతుండగా చదువుకోవాలని తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపం చెందిన సాయిప్రసన్న ఇంటిలోనే ఉరి వేసుకుంది. గుర్తించిన తలిదండ్రులు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి మృతిపై ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోయకొండగంగమ్మకు ఘనంగా రాహుకాల పూజలు

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని సుప్రభాతంతో నిద్రలేపి ఆలయాన్ని శుద్ధి చేసి వేపాకు తోరణాలు కట్టి పసుపు, కుంకుమతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉభయ రాష్ట్రాల నుంచే కాకుండా తమిళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

అగ్రిమెంటున్నా కోల్డ్ రూం అప్పగించలేదని ఫిర్యాదు

పుంగనూరు: అగ్రిమెంటు చేసుకుని డిపాజిట్ చెల్లించినా పుంగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు యార్డ్‌లో తనకు మినీ కోల్డ్ రూంను అప్పగించలేదని బాధితుడు ఏఎంసీ రాష్ట్ర కమిషనర్‌తో బాటు పలువురు అధికారులకు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వం యార్డులో కూరగాయలు, పండ్లు, చింత పండు తదితర వస్తువులు నిల్వ ఉంచడానికి 110కి 110 అడుగుల విస్తీర్ణంలో మినీ కోల్డ్ రూం నిర్మించింది. పుంగనూరుకు చెందిన ఎస్.వెంకటరమణ కుమారుడు ఎస్వీ మధుసూదన్‌కు కేటాయిస్తూ సెక్రటరీ హనుమంతురెడ్డి ఈ ఏడాది మార్చి ఒకటో తేదీ అగ్రిమెంట్ చేశారు. రూ.2 లక్షలు డిపాజిట్ తీసుకుని నెలకు రూ.2వేల చొప్పున అద్దె నిర్ణయించారన్నారు. కానీ అగ్రిమెంట్‌లో తాను ఇచ్చిన రూ.2 లక్షల డిపాజిట్, నెల అద్దె వివరాలేవీ పేర్కొనలేదని, తనకు కోల్డ్ రూం ఇంత వరకు అప్పగించలేదన్నారు. కాగా తనకు న్యాయం చేయాలని గుంటూరు కమిషనర్, కడప ఏఎంసీ డైరెక్టర్, కడప జేడీ, చిత్తూరు ఏడీలకు ఫిర్యాదులు పంపారు. ఈవిషయంపై ఏఎంసీ సెక్రటరీ హనుమంతురెడ్డి మాటాడుతూ మధుసూదన్ డిపాజిట్ చెల్లించలేదని, అగ్రిమెంట్ చేసుకోవడంతో తాము రూం అతనికి స్వాధీనం చేశామన్నారు. కోల్డ్‌రూం అవసరం లేకపోతే రద్దు చేయాలని లిఖితపూర్వకంగా అందజేస్తే రద్దు చేసి వేలం నిర్వహిస్తామన్నారు.

108లో పండంటి మగశిశువు జననం

చౌడేపల్లె: శ్రావణ మాస తొలి శుక్రవారం 108 వాహనంలో పండంటి మగశిశువుకు ఓ మహిళ జన్మనిచ్చింది. చౌడేపల్లె మండలం కాగతి పంచాయతీ మర్రిమాకులపల్లెకు చెందిన మనోహర్ భార్య లావణ్య(26)కు ఉదయం 10.30 గంటలకు పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. కుటుంబ సభ్యులు 108 వాహనంలో లావణ్యను చౌడేపల్లెకు తీసుకెళుతుండగా మార్గమధ్యలో కొండామర్రి సమీపంలో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈఎమ్‌టీ గణేశ్ వాహనాన్ని నిలిపివేసి ప్రసవానికి చర్యలు తీసుకోగా 11 గంటలకు మగబిడ్డకు జన్మనిచ్చింది. సుఖ ప్రసవం కావడంతో కుటుంబ సభ్యులు 108 వాహన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



సినిమా గైడ్

వెంకటేశ్వర	ఫిదా
తాజ్‌మహల్	గౌతమ్‌నంద
గోకుల్	దర్శకుడు
ఎంఎస్‌ఆర్	నక్షత్రం